శుక్రవారం 30 అక్టోబరు 2026

https://www.telugudesam.org

చైతన్యరథం

సమాజమే దేవాలయం; ప్రజలే దేవుళ్లు



నాలుగు రాష్ట్రాల సీఎంలతో

ఆర్నబ్ తుఫాన్‌పై

అమిత్‌షా సమీక్ష

- వివరాలు 3 లో..

తుఫాన్ బాధితులకు అండగా ఉంటాం

అర్నబ్ తుఫాన్ కారణంగా ప్రాథమిక అంచనా ప్రకారం రూ. 4,600 కోట్ల నష్టం వాటిల్లిందని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో గురువారం ఆయన పర్యటించారు. ముందుగా ఏరియల్ వ్యూ ద్వారా ఆయా ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో నీట మునిగిన పంట పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. పునరావాస శిబిరాలను సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రానికి శుక్రవారం కేంద్ర బృందాలు రానున్నాయని వెల్లడించారు. రైతులకు నష్టం జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని భరోసా ఇచ్చారు. వీలైనంత త్వరగా నష్టాన్ని అంచనా వేసి పరిహారం మొత్తాన్ని రైతుల ఖాతాల్లో జమ చేస్తామని ప్రకటించారు. యంత్రాంగం అప్రమత్తంతో ప్రాణనష్టం తగ్గిందని తెలిపారు.

2

- వీలైనంత త్వరగా పరిహారం అందజేస్తాం
- నేడు రాష్ట్రానికి కేంద్ర బృందాలు రానున్నాయి
- క్షేత్రస్థాయి పరిశీలనతో వాస్తవ నష్టం అంచనా
- ప్రాథమికంగా రూ.4,600 కోట్ల నష్టం వాటిల్లింది
- ఆ నివేదికను ఇప్పటికే కేంద్రానికి కూడా పంపాం
- యంత్రాంగం అప్రమత్తంతో ప్రాణనష్టం తగ్గింది
- ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన సీఎం చంద్రబాబు
- కృష్ణా, పశ్చిమగోదావరి, కోనసీమ జిల్లాల్లో ఏరియల్ సర్వే
- అనంతరం మీడియా సమావేశంలో వివరాలు వెల్లడి

సముద్రంలో చిక్కుకున్న

వాణిజ్య నౌక

20 మందిని రెస్క్యూ చేసిన కోస్ట్‌గార్డ్

మొగల్తూరు(చైతన్యరథం): తుఫాన్ కారణంగా ఇంజిన్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో సింగపూర్‌కు చెందిన ఓ వాణిజ్య నౌక అంతర్వేది సమీపంలోనిసముద్రంలో చిక్కుకుంది. విశాఖపట్నంలో సరుకును అన్‌లోడ్ చేసుకుని వెళుతుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. సమాచారం అందు కున్న ఇండియన్ కోస్ట్ గార్డ్ నౌకలో చిక్కుకున్న సిబ్బందిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చేందుకు రెస్క్యూ ఆపరేషన్ చేపట్టింది. హెలికాప్టర్ల ద్వారా రక్షణ చర్యలు చేపట్టడంతో పాటు సముద్రంలో ఉన్న కోస్ట్ గార్డ్ సిబ్బంది కూడా రంగంలోకి దిగారు. పశ్చిమగోదావరి జిల్లా అంతర్వేది – మొగల్తూరు తీరానికి దగ్గర కోస్ట్ గార్డ్ అధికారులు సహాయక చర్యలు కొన సాగించి 20మంది సిబ్బందిని బయ టకు తీసుకొచ్చి ఇండియన్ కోస్ట్ గార్డ్ నౌక సుజయ్‌లోకి తరలించారు.
24 గంటల పాటు జరిగిన ఆపరేషన్ విజయవంతమైంది.

కేంద్ర బృందానికి తుఫాన్ నష్ట నివేదికలు

- బాధితులకు అండగా సహాయక చర్యలు
- ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వ గ్యారంటీ పొడిగింపు
- కృష్ణా జిల్లాలో ఎత్తిపోతలకు రూ.698 కోట్లు
- కుప్పం బ్రాంచ్ కెనాల్ పనులకు గ్రీన్‌సిగ్నల్
- ఏపీ క్లీన్ ఎనర్జీ పాలసీ-2024లో మార్పులు
- కర్నూలు జిల్లాలో పవన విద్యుత్ ప్రాజెక్ట్
- ఏపీ క్యాబినెట్ కీలక నిర్ణయాలు
- 48 కీలక ప్రతిపాదనలకు ఆమోదముద్ర

6

సీఎం చంద్రబాబు అధ్యక్షతన గురువారం వర్చువల్ విధానంలో క్యాబినెట్ సమావేశం జరిగింది. 45కు పైగా అజెండా అంశాలపై సుదీర్ఘంగా చర్చించి 48 కీలక ప్రతిపాదనలకు మంత్రి వర్గం ఆమోదముద్ర వేసింది. తుఫాన్‌కు సంబంధించి పరిహారం చెల్లింపుపై వెంటనే జీవోలు జారీ చేయాలని సీఎం ఆదేశించారు. శుక్రవారం రాష్ట్రానికి వచ్చే కేంద్ర బృందానికి పూర్తిస్థాయి నష్టం అంచనా నివేదికలు అందించేందుకు సిద్ధం చేయాలని సూచించారు. రైతన్నలకు అండగా ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వ గ్యారంటీని పొడిగిస్తూ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కృష్ణాజిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మకమైన ఎత్తి పోతల పథకాల నిర్మాణపనుల కోసం రూ. 698.90 కోట్ల నిధులను మంజూరు చేసింది. కుప్పం బ్రాంచ్ కెనాల్ పనుల ప్రతిపాదనలకు ఆమోదముద్ర వేసింది. 'ఏపీ క్లీన్ ఎనర్జీ పాలసీ-2024'లో కాలానికి అనుగుణంగా చేయాల్సిన కీలక మార్పులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

తుఫాన్ సహాయక చర్యలు వేగవంతం

- నేటిలోగా విద్యుత్ సరఫరా పునరుద్ధరించాలి
- అవసరమైతే ఇతర ప్రాంతాల సిబ్బందిని రప్పించాలి
- త్వరగా పంట నష్టంపై అంచనాలు సిద్ధం చేయాలి
- నీట మునిగిన పంటలు కాపాడగలిగేలా చూడాలి
- సాధారణస్థితి నెలకొనేంతవరకు అండగా ఉండాలి
- జిల్లా కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు

3

మున్సిపల్ ఎన్నికలకు

పటిష్ఠ బందోబస్తు

- 36,351 మంది పోలీసు సిబ్బందితో భద్రత
- డ్రోన్లు, సీసీటీవీలు, వీడియోతో నిరంతర నిఘా
- ప్రశాంతంగా పోలింగ్ నిర్వహణకు చర్యలు

అమరావతి(చైతన్యరథం): కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీలకు నవంబరు 1న జరిగే పోలింగ్‌కు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్టు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 36,351 మంది పోలీసు సిబ్బందితో 4,372 పోలింగ్ స్టేషన్ల పరిధిలో పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేశామని వివ రించారు. డ్రోన్లు,సీసీటీవీలు, వీడియో చిత్రీకర ణతో నిరంతర నిఘా ఉంటుందని చెప్పారు. అతి సున్నితమైన 671 పోలింగ్ కేంద్రాలకు 3,355 మంది, సున్నితమైన 1,233 కేంద్రా లకు 4,943 మంది భద్రతా సిబ్బందిని కేటా యించినట్టు తెలిపారు. ప్రశాంతంగా, స్వేచ్ఛా యుతంగా ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు.

కూటమి నిర్ణయించిన అభ్యర్థులే ఫైనల్

- పొత్తు ధర్మం పాటించాల్సిందే..
- రెబల్స్ ఉంటే సస్పెండ్ చేయండి
- గెలుపు బాధ్యత ఇన్‌ఛార్జ్ మంత్రులదే
- స్థానిక ఎన్నికలపై సీఎం చంద్రబాబు

4

నేడు రాష్ట్రానికి కేంద్ర బృందాలు

- క్షేత్రస్థాయి పరిశీలనతో వాస్తవ నష్టం అంచనా
- ప్రాథమికంగా రూ.4,600 కోట్ల నష్టం వాటిల్లింది
- ఆ నివేదికను ఇప్పటికే కేంద్రానికి కూడా పంపాం
- యంత్రాంగం అప్రమత్తంతో ప్రాణనష్టం తగ్గింది
- ఆర్టీజీఎస్ ద్వారా సమీక్షలు నిర్వహిస్తూ అధికారులతో సమన్వయం చేసుకున్నాం
- ప్రజలు ఇబ్బంది పడకుండా శ్రమించారు
- బాధితులకు వీలైనంత త్వరగా పరిహారం
- ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన సీఎం చంద్రబాబు
- కృష్ణా, పశ్చిమగోదావరి, కోనసీమ జిల్లాల్లో ఏరియల్ సర్వే
- అనంతరం మీడియా సమావేశంలో వివరాల వెల్లడి

ముమ్మడివరం(చైతన్యరథం): అర్నబ్ తుఫాన్ కారణంగా ప్రాథమిక అంచనా ప్రకారం రూ.4,600 కోట్ల నష్టం వాటిల్లిందని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. పూర్తిస్థాయి అంచనాల అనంతరం ఈ నష్టం మరింత పెరిగే అవకాశముందన్నారు. తుఫాన్ వల్ల రాష్ట్రానికి జరిగిన నష్టంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో మాట్లాడి ప్రభుత్వం చేపట్టిన సహాయక చర్యలను వివరించామని తెలిపారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిం చి వాస్తవ పరిస్థితులను పరిశీలించేందుకు కేంద్ర బృందాలను శుక్రవారం రాష్ట్రానికి పంపనున్నట్లు కేంద్ర హోంమంత్రి చెప్పారని వివరించారు. తుఫాన్ వల్ల ప్రాథమికంగా జరిగిన నష్టానికి సం బంధించిన నివేదికను ఇప్పటికే కేంద్రానికి పంపినట్లు చెప్పారు. అర్నబ్ తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో గురువారం ఆయన పర్యటిం చారు. కోనసీమ జిల్లాలోని వేట్లపాలెంలో నీట మునిగిన పంట పొలాలను పరిశీలించి బాధిత రైతులతో ముఖాముఖి మాట్లాడారు.
గచ్చకాయలపొర గ్రామంలో పునరావాస శిబిరాన్ని సందర్శించి వసతులు, ఏర్పాట్లను పరిశీలించారు. తుఫాన్ బాధితులతో మాట్లాడి అనంతరం మీడియా సమావేశం నిర్వహించారు. వేట్ల పాలెంలో నీట మునిగిన పొలాలను సందర్శించిన స్థానిక రైతులతో మాట్లాడారు. పంటకోతకు మరో 15 రోజులు మాత్రమే సమయం ఉండగా తుఫాన్ రావడంతో తీవ్రంగా నష్టపోయామని, దిగుబడి తగ్గిపోతుందని రైతులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. పంటల బీమా చేయించారా లేదా అని అధికారులను సీఎం అడిగి తెలుసుకున్నారు. బీమా సౌకర్యం కల్పించినట్లు అధికారులు వివరించారు. దిగుబడి తగ్గితే బీమా ద్వారా పరిహారం అందుతుందని, రైతులకు నష్టం జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. వ్యవసాయ, ఉద్యాన పంటలకు జరిగిన నష్టాన్ని అంచనా వేసి వీలైనంత త్వరగా పరిహారం మొత్తా న్ని రైతుల ఖాతాల్లో జమ చేస్తామని ప్రకటించారు. తుఫాన్ ప్రభా వంతో దెబ్బతిన్న కొబ్బరి చెట్లను సీఎం పరిశీలించారు. తుఫాన్ కారణంగా కొబ్బరి చెట్లకు ఉన్న మువ్వ మొత్తం రాలిపోవడంతో తీవ్ర నష్టం వాటిల్లుతుందని కొబ్బరి రైతులు వివరించారు. కొబ్బరి చెట్టుకు రూ.1,500, ఆయిల్‌పామ్ చెట్టుకు రూ.1,500 చొప్పున పరిహారం అందిస్తామని సీఎం తెలిపారు.

బాధితులకు భరోసా... సమస్యల పరిష్కారానికి ఆదేశాలు

వేట్లపాలెంలో రైతులతో మాట్లాడిన అనంతరం ముఖ్యమంత్రి గచ్చకాయలపొర గ్రామంలో తుఫాన్ బాధితుల కోసం ఏర్పాటు చేసిన పునరావాస శిబిరాన్ని పరిశీలించారు. బాధితులను పరామ ర్శించి వారికి అందుతున్న సహాయక చర్యలను అడిగి తెలుసుకు న్నారు. స్థానిక అధికారులు ముందస్తుగా అప్రమత్తం చేసి తమను సహాయక శిబిరాలకు తరలించారని బాధితులు తెలిపారు. తుఫాన్ కారణంగా తాము నివసిస్తున్న పాకలు కూలిపోయాయని పలువు రు మహిళలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. పడిపోయిన పాకలను పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న పేదలకు నిబంధనల ప్రకారం పట్టాలు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. బోట్లకు రిజిస్ట్రేషన్లు లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మత్స్యకారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు రాగా, రిజిస్ట్రేషన్లకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు సూచించారు. ప్రకృతి విపత్తుల సమయంలో ప్రభుత్వ యంత్రాం గం సమర్థంగా పనిచేసిందని ప్రశంసించిన సీఎం చంద్రబాబు.. అక్కడక్కడా ఉన్న సమస్యలను కూడా వీలైనంత త్వరగా పరిష్కరి స్తామని హామీ ఇచ్చారు. పునరావాస కేంద్రాల నుంచి ఇళ్లకు తిరిగి వెళ్లే బాధితులకు 25కిలోల బియ్యం, నిత్యావసర సరుకుల ప్యాకెట్‌తోపాటు ఖర్చుల కోసం నగదు అందిస్తామని చెప్పారు.

30 వేల మందితో సమన్వయం

తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బందులు కలగ కుండా ప్రభుత్వం రేయింబవళ్లు పనిచేసిందని తెలిపారు. సుమారు 30 వేల మంది అధికారులను సమాయత్తం చేసి ముందస్తు జాగ్ర త్తలు తీసుకున్నామని, ప్రాణ, ఆస్తి నష్టాన్ని సాధ్యమైనంత మేర తగ్గించడమే లక్ష్యంగా పనిచేశామని చెప్పారు. గతంలో సంభవించి న తుఫాన్ల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ముందస్తు చర్యలు చేపట్టడం వల్ల నష్టాన్ని గణనీయంగా తగ్గించగలిగామన్నారు. అయినప్పటికీ దురదృష్టవశాత్తు ఏడుగురు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తుఫాన్ ప్రభావంతో కోనసీ మ, పశ్చిమగోదావరి జిల్లాలు ఎక్కువగా దెబ్బతిన్నాయని పేర్కొ న్నారు. శ్రీకాకుళం నుంచి కృష్ణా జిల్లా వరకు పరిస్థితులను పర్య వేక్షించామని, రియల్ టైమ్ గవర్నెన్స్ సెంటర్ (ఆర్టీజీఎస్) ద్వారా ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర అధికారులతో సమన్వయం చేసుకున్నామని వివరించారు. తుఫాన్ కారణంగా కూలిపోయిన చెట్లను తొలగించి రహదారులపై రాకపో కలకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. టెక్నాలజీని వినియోగించి చెరువులకు గండ్లు పడకుండా ముంద స్తు చర్యలు చేపట్టామని చెప్పారు. తుఫాన్ ప్రభావంతో కోనసీమ జిల్లాలోనే సుమారు 8 వేల విద్యుత్ స్తంభాలు కూలిపోయాయని ముఖ్యమంత్రి వెల్లడించారు. విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేం దుకు తెలంగాణ ప్రభుత్వంతో మాట్లాడి వెయ్యిమంది విద్యుత్ సిబ్బందిని పంపించాలని కోరినట్లు తెలిపారు. అవసరమైతే కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి కూడా సిబ్బందిని రప్పిస్తామని చెప్పారు. పడిపోయిన విద్యుత్ స్తంభాలను పునరుద్ధరించి వీలైనంత త్వరగా సరఫరాను పునఃప్రారంభిస్తామని స్పష్టం చేశారు. టెలికమ్యూనికేషన్ వ్యవస్థను కూడా పునరుద్ధరిస్తున్నట్లు వివరించారు. తుఫాన్లు రావని, ప్రభుత్వం అతిగా జాగ్రత్తలు తీసుకుంటోందని కొందరు విమర్శలు చేస్తున్నారని ముఖ్యమంత్రి ప్రస్తావించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చేపడుతున్న సహాయక చర్యలపైనా రాజకీయంగా మాట్లాడేవారిని పట్టించు కోవాల్సిన అవసరం లేదని అధికారులకు స్పష్టం చేసినట్లు తెలిపారు. ప్రజల రక్షణ, సంక్షేమమే ప్రభుత్వానికి ముఖ్యమని పేర్కొన్నారు.

దీర్ఘకాల సమస్యలకూ పరిష్కారం

తుఫాన్ బాధితులను పరామర్శించేందుకు క్షేత్రస్థాయికి వెళ్లినప్పుడు దీర్ఘకాలంగా ఉన్న సమస్యలు కూడా తన దృష్టికి వచ్చాయని చెప్పారు. పూడిక పేరుకుపోవడంతో నీరు సముద్రం లోకి వెళ్లక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, చేపల వేటకు వెళ్లేందుకు మత్స్యకారులు అనేక సమస్యలు ఎదుర్కొం టున్నా రని వివరించారు. ఈ సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని సీఎం హామీ ఇచ్చారు. ప్రకృతి విప త్తుల సమయంలోనే కాకుండా సాధారణ రోజుల్లోనూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పాలన అందించడమే తన లక్ష్యమన్నారు. అర్నబ్ తుఫాన్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై అదనపు భారాన్ని మోపిందని పేర్కొన్నారు. ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ బాధితులకు సహాయం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అన్ని విధాలా సహకరిస్తోందని తెలిపారు. కేంద్రం ప్రవేశపెట్టిన జల్‌జీవన్ మిషన్‌ను గత ప్రభుత్వం సద్వినియోగం చేసుకోలేదని విమర్శిం చారు. రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా సురక్షిత తాగు నీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

విద్యుత్ శాఖ సిబ్బందికి సీఎం అభినందన

కాట్రేనికోన మండలంలోని వివిధ ప్రాంతాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంలో తుఫాన్ కారణంగా దెబ్బతిన్న విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులను దగ్గరుండి పరిశీలించారు. చెయ్యేరులో మార్గమధ్యలో కాన్వాయ్ దిగి విద్యుత్ పునరుద్ధరణ పనులు పరిశీలించారు. వీలైనంత వేగంగా మరమ్మతులు చేసి గ్రామాలకు విద్యుత్ సరఫరా చేయాలని సూచించారు. విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు నిరంతరంగా శ్రమిస్తోన్న కార్మికులు, విద్యుత్ శాఖ సిబ్బందిని సీఎం అభినం దించారు. ఈ పర్యటనలో మంత్రి అచ్చెన్నాయుడు, స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

తుఫాన్ బాధితులకు నష్టపరిహారం వేగవంతం

- సహాయక చర్యలు వేగవంతం చేయాలి
- నేటిలోగా విద్యుత్ సరఫరా పునరుద్ధరించాలి
- త్వరగా పంట నష్టంపై అంచనాలు సిద్ధం చేయాలి
- నీట మునిగిన పంటలు కాపాడగలిగేలా చూడాలి
- సాధారణస్థితి నెలకొనేంత వరకు అండగా ఉండాలి
- జిల్లా కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు

అమరావతి(చైతన్యరథం): అర్నబ్ తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో కొనసాగుతున్న సహాయక చర్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం వివిధ శాఖల అధికారులు, జిల్లా కలెక్టర్లతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. క్షేత్రస్థాయి పరిస్థితులు, పునరుద్ధరణ పనులపై సూచనలు చేశారు. క్షేత్రస్థాయిలో సాధారణ పరిస్థితి నెల కొనేంత వరకు విశ్రమించొద్దని అధికార యంత్రాంగానికి సూచించారు. తుఫాన్ నష్టంపై ప్రాథమిక నివేదికను గురువారమే కేంద్రానికి అందిస్తామని సీఎంకు అధికారులు వివరించారు. పంట నష్టం మినహా బాధితులందరికీ నష్టపరిహారాన్ని అందించే పనిని వేగవంతం చేయాలని సీఎం ఆదేశించారు. ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజలకు అండగా ఉండాలి. అర్నబ్ తుఫాన్ సమయంలో అధికార యంత్రాంగం అద్భుతంగా పనిచేసింది. రాష్ట్రంలో ప్రస్తుతం విభిన్నమైన వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. రాయలసీమ ప్రాంతంలో ఎల్‌నినో ప్రభావంతో ఇబ్బందులు ఉన్నాయి. మిగిలిన ప్రాంతాల్లో అర్నబ్ తుఫాన్ వల్ల సమస్యలు ఉత్పన్నం అయ్యాయి. ఈ రెండింటి విషయంలో అధికార యంత్రాంగం సమర్థవంతంగా వ్యవహరించి ప్రజలను ఆదుకోవాలని సూచించారు.

పంట నష్టాలకు వివిధ స్కీంలను వర్తింపచేయాలి

రాయలసీమలో పంటలు వేసుకునే పరిస్థితి లేదు. ఉత్తరాంధ్ర, కోస్తా, గోదావరి జిల్లాల్లో వేసుకున్న పంటలను, కొబ్బరి చెట్లను నష్టపోయిన దుస్థితి. పక్కా ప్రణాళికతో ఈ ప్రకృతి విపత్తుల బారీ నుంచి ప్రజలను బయటపడేయాలి. అర్నబ్ తుఫాన్ వల్ల ప్రాణ, ఆస్తి నష్టం వీలైనంత మేర తగ్గించేలా చూశాం. చెరువులు, కాల్వలకు గండ్లు పడకుండా జాగ్రత్తలు తీసుకున్నాం. పడిపోయిన చెట్లను ఇప్పటికే చాలావరకు తొలగించాం. ఇంకా ఎక్కడైనా పడిపోయిన చెట్లు రోడ్లపై ఉంటే వాటిని వెంటనే తొలగించాలి.

తుఫాన్ కారణంగా పోగైన చెత్తను కూడా తీసేయాలి. గురువారం లోగా అన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలి. నష్ట పరిహారానికి సంబంధించిన అంశాలపై జీవో జారీ చేశాం. పంట నష్టం మినహా బాధితులకు నష్టపరిహారం అందించాలి. త్వరగా తుఫాన్ నష్టంపై అంచనాలు సిద్ధం చేయాలి. నీట మునిగిన పంటలను ఏ మేరకు కాపాడగలమో చూడాలి. కొబ్బరి చెట్లు సహా వివిధ ఉద్యాన పంటలకు చెందిన చెట్లు, మొక్కలను తిరిగి ప్లాంట్ చేయగలిగే పరిస్థితులు ఉన్నాయా అనే అంశాన్నీ పరిశీలించాలి. తుఫాన్ బాధిత వ్యవసాయ, ఉద్యాన రైతులకు వాటిల్లిన నష్టాన్ని భర్తీ చేయడానికి వివిధ స్కీంలను వర్తింపచేయాలి. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో సాధారణ స్థితి నెలకొనేంతవరకు ప్రభుత్వ యంత్రాంగం అండగా నిలవాలి. త్వరితగతిన పంట నష్టం అంచనాలను సిద్ధం చేసేందుకు టెక్నాలజీని వినియోగించాలని ఆదేశించారు.

నాలుగు రాష్ట్రాల సీఎంలతో
ఆర్నబ్ తుఫాన్‌పై అమిత్‌షా సమీక్ష

త్వరలోనే బాధిత రాష్ట్రాలకు కేంద్ర బృందాలు
కేంద్రం నుంచి సహకారం అందిస్తామని వెల్లడి



ఢిల్లీ(చైతన్యరథం): తుఫాన్ ప్రభావిత రాష్ట్రాల ముఖ్యమంత్రు లతో గురువారం కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్, పుదుచ్చేరి, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సీఎంలతో 'సైక్లోన్ ఆర్నబ్' పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. కేంద్రం నుంచి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగాయన్నారు. యుద్ధప్రాతి పదికన సహాయ, పునరావాస చర్యలు కొనసాగుతున్నాయని అమిత్‌షా తెలిపారు. నష్ట తీవ్రతను అంచనా వేసేందుకు త్వర లోనే తుఫాన్ ప్రభావిత రాష్ట్రాలకు కేంద్ర బృందాలు రానున్నట్లు చెప్పారు. ప్రకృతి విపత్తు వేళ బాధితులకు కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని వెల్లడించారు. ఇప్పటికే ఏపీలో ఆర్నబ్ తుఫాన్ ఎఫెక్ట్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు సీఎం చంద్రబాబు లేఖ రాయడంతో పాటు ఫోన్‌లో మాట్లాడిన విషయం తెలిసిందే. తుఫాన్ కారణంగా రాష్ట్రంలో పంటలు, ఇళ్లు, రహదారులు, విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నట్లు తెలిపారు. తుఫాన్ ప్రభావంతో ఆస్తి, ప్రాణ నష్టం కలగకుండా తీసుకున్న ముందస్తు చర్యలను వివరించారు. త్వరితగతిన తుఫాన్ నష్టంపై అంచనాకు కేంద్ర బృందాలను పంపాలని కోరారు.

నేడు అన్నదాత సుఖీభవ నిధుల విడుదల

46.85 లక్షల రైతు కుటుంబాలకు లబ్ధి - రూ.3,125 కోట్ల జమచేయనున్న ప్రభుత్వం

అమరావతి(చైతన్యరథం): అన్నదాత సుఖీభవ - పీఎం కిసా న్ రెండో విడత నిధులు శుక్రవారం విడుదలకానున్నాయి. ఈ మేరకు ఏపీ క్యాబినెట్‌లో నిధుల విడుదలకు నిర్ణయం తీసుకు న్నారు. రబీ రైతుల కోసం అనుకున్న సమయానికంటే ముందు గా పీఎం కిసాన్ నిధులు విడుదల చేయాలని కేంద్రం నిర్ణ యించింది. పీఎం కిసాన్ నిధులు విడుదల చేస్తున్న సందర్భం గా శు క్రవారమే అన్నదాత సుఖీభవ నిధులను విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

2026-27 ఆర్థిక సంవత్సరంలో రెండో విడత కింద అక్టోబరు 30న అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం నిధులను ఏపీ ప్రభుత్వం విడు దల చేయనుంది. ఈ విడతలో రాష్ట్రవ్యాప్తంగా 46,85,838 రైతు కుటుంబాలకు రూ.3,125 కోట్ల ఆర్థిక సాయం అంద నుంది. అన్నదాత సుఖీభవ 2026-27 సంవత్సరానికి 2వ విడతలో ప్రతి రైతు కుటుంబానికి రూ.7,000 సాయం అందిం చనున్నారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ.5,000, కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ ద్వారా వాటాగా రూ.2,000 ఇవ్వనున్నారు. ఈ విడత విడుదల మొత్తంలో రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.2,342.92 కోట్లు, పీఎం కిసాన్ కింద కేంద్ర ప్రభుత్వ వాటాగా రూ.782.55 కోట్లు రైతుల కుటుంబాలకు అందజేయనున్నారు. అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ ద్వారా అర్హులైన రైతు కుటుంబాలకు ఏటా రూ.20,000 ఆర్థిక సాయాన్ని కూటమి ప్రభుత్వం అందిస్తోంది. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం వాటాగా రూ.14,000, కేంద్ర ప్రభుత్వం రూ.6,000 వాటాగా చెల్లిస్తోంది.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మొదటి విడతను 20 జూన్ 2026న విడుదల చేశారు. ఈ ఏడాది మొదటి విడతలో 46,85,838 రైతు కుటుంబాలకు రూ.3,125.47 కోట్ల సాయాన్ని అందించారు. గతేడాది ఆగస్ట్ 2న ప్రారంభించిన ఈ పథకం ద్వారా 2025-26 ఆర్థిక సంవత్సరంలో కేంద్రం, రాష్ట్ర వాటా కలిపి రూ. 8,985.41 కోట్లను రైతులకు అందజేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్నదాత సుఖీభవ పథకం కింద రేపటి విడత తో కలిపి ఇప్పటివరకు మొత్తం రూ.15,236.35 కోట్లు రైతు కుటుంబాలకు అందజేయగా.. ఇందులో రాష్ట్ర వాటా రూ. 11,246.02 కోట్లు, కేంద్రం వాటాగా రూ.3,990.33 కోట్లు అందజేశారు.

కూటమి నిర్ణయించిన అభ్యర్థులే ఫైనల్

పొత్తు ధర్మం పాటించాల్సిందే..

- రెబల్స్ ఉంటే సస్పెండ్ చేయండి
- గెలుపు బాధ్యత ఇన్‌ఛార్జ్ మంత్రులదే
- స్థానిక ఎన్నికలపై సీఎం చంద్రబాబు



అమరావతి(చైతన్యరథం): స్థానిక ఎన్నికల్లో కూటమి పార్టీలు నిర్ణయించిన అభ్యర్థులే ఫైనల్.. పొత్తు ధర్మాన్ని పాటించాల్సిందేనని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. అభ్యర్థిని కాదు.. ఎన్డీఏను చూసి ఓటు వేయాలని కోరారు. సీఎం అధ్యక్షతన గురువారం క్యాబినెట్ సమావేశం అనంతరం స్థానిక ఎన్నికలపై మంత్రులతో చర్చించారు. సమావేశంలో రెబెల్స్‌పై సుదీర్ఘంగా చర్చ జరిగింది. డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, తాను కలిసి సీట్ల సర్దుబాటు చేశాం.. ఎన్డీఏ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ రెండున్న రేళ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమంపై ప్రజలలో మంచి సానుకూ లత ఉందని సీఎం తెలిపారు. ఇదే సమయంలో పవన్‌కళ్యాణ్ స్పంది స్తూ.. ముగ్గురం కూర్చుని మంచి మెసేజ్ ఇచ్చామని తెలిపారు. ప్రజలు, పార్టీ క్యాడర్ నుంచి కూడా మంచి స్పందన వచ్చిందని తెలిపారు. జనసేన, బీజేపీ నుంచి ఉన్న చిన్నచిన్న సమస్యలను కూడా పరిస్కరిస్తున్నామని చెప్పుకొచ్చారు. పార్టీ తరపున ఎక్కడైనా రెబల్స్ ఉంటే వెంటనే వాళ్లను సస్పెండ్ చేయా లని ఈ సందర్భంగా సీఎం ఆదేశించారు. రెబల్స్ ఉంటే వాళ్లు పార్టీ నుంచి సస్పెండ్ అయినట్టే భావించాలని స్పష్టం చేశారు. మంత్రులు తమ నియోజకవర్గాలతోపాటు ఇన్‌ఛార్జ్‌లుగా ఉన్న జిల్లాలపై కూడా దృష్టి పెట్టాలని ఆదేశించారు. అభ్యర్థుల గెలుపు బాధ్యత మీదే' అని మంత్రులకు స్పష్టం చేశారు. పట్టణ స్థానిక సంస్థలు, జడ్పీటీసీ, ఎంపీటీసీల ఎన్నికలు పూర్తయిన తరువాత పంచాయతీ ఎన్నికలు ఉంటాయన్నారు. ఆ వెంటనే సొసైటీ ఎన్నికలు కూడా ఉంటాయని తెలిపారు. ఇప్పటినుంచే ఏర్పాట్లు చేసుకోవాలని చెప్పారు. ఆ తర్వాత మొత్తం పాలనపై దృష్టి పెడ దామని పేర్కొన్నారు. ఈ ఎన్నికలలో ఎక్కడైనా వివాదాలు ఉంటే వెంటనే పరిష్కరించుకోవాలని కోరారు. ఆ తర్వాత ఎవరినీ ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.

తుఫాన్ సహాయక సిబ్బందికి లోకేష్ సెల్యూట్

వర్షంలోనూ శ్రమించారని ప్రశంసలు

అమరావతి(చైతన్యరథం): అర్నాబ్ తుఫాన్ సృష్టించిన బీభత్సం నుంచి రాష్ట్రాన్ని గంటల వ్యవధిలోనే సాధారణ స్థితికి తీసుకు రావడానికి సహాయక సిబ్బంది అలుపెరగక శ్రమిస్తున్నారు. పట్టణాలు, నగరాలు, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా యంత్రాంగం రాత్రింబవళ్లు యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో తుఫాన్ ధాటికి ధ్వంసమైన మౌలిక వసతులను వేగంగా పునరుద్ధరిస్తున్న క్షేత్రస్థాయి సిబ్బందికి మంత్రి నారా లోకేష్ అభినందనలు తెలి పారు. ఈ మేరకు మంత్రి నారా లోకేష్ తన ఎక్స్ ఖాతాలో పంచు కున్న ఒక వీడియో ఆకట్టుకుంటోంది. అర్ధరాత్రి ఒంటిగంట దాటిన సమయంలో కూడా వర్షంలో తడుస్తూ కూలిపోయిన భారీ వృక్షాలను, విద్యుత్ స్తంభాలను తొలగిస్తున్న పారిశుధ్య, విద్యుత్ సిబ్బంది దృశ్యాలు ఆ వీడియోలో కనిపించాయి. తుఫాన్ ధాటికి రాకపోకలకు ఆటంకం కలగకుండా కేవలం కొన్ని గంటల వ్యవధిలోనే రోడ్లను పునరుద్ధరించడంపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై లోకేష్ స్పందిస్తూ అర్నబ్ తుఫాను బీభత్సం సృష్టించి వెళ్లింది. పల్లెలు, పట్టణాలు, నగరాలు తుఫాను తీరం దాటే సమయంలో అస్తవ్యస్తమయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది ప్రభుత్వ సిబ్బంది, టీడీపీ నేతలు, కార్యకర్తలు సహాయ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సాధారణ పరిస్థితి తీసుకొ చ్చేందుకు నిద్రాహారాలు మాని పనిచేశారు. ప్రకృతి విపత్తు వేళ అంతా కలిసి జన జీవనానికి ఎటువంటి ఆటంకం లేకుండా చేయడం.. సమష్టి తత్వానికి, సేవాస్ఫూర్తికి నిదర్శనంగా నిలు స్తోందని తెలిపారు. మన నగరాలు, పట్టణాలు, గ్రామాలను అర్నాబ్ తుఫాన్ ప్రభావం నుంచి వేగంగా కోలుకునేలా చేయడం కోసం రాత్రింబవళ్లు అలుపెరగకుండా శ్రమిస్తున్న వేలాది మంది ప్రభుత్వ సిబ్బందికి ధన్యవాదాలు అంటూ #Together Again st Cyclone Arnab హ్యాష్‌ట్యాగ్‌తో ప్రశంసించారు.

అభివృద్ధి- సంక్షేమం - సామాజిక న్యాయం - సుపరిపాలనకి
చిరునామాగా చంద్రన్న సారథ్యంలో కూటమి ప్రభుత్వం

శాంతి భద్రతల పరిరక్షణతో ప్రజల ధన, మాన, ప్రాణాలకు రక్షణ.

రాజకీయ జోక్యం లేకుండా పోలీస్ వ్యవస్థలో కీలక మార్పులు.

రాత్రిపూట నేరాలు నియంత్రించేలా పోలీస్ పెట్రోలింగ్.

గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం, ఐదుగురు మంత్రులతో కమిటీ.

డ్రగ్స్ నియంత్రణకు 'ఈగల్' ఏర్పాటు.

పోలీసు శాఖలో డ్రోన్ టెక్నాలజీ, 300 మహిళా సహాయ డెస్క్‌లు.

ప్రతి జిల్లాలో సైబర్ పోలీస్ స్టేషన్ల ఏర్పాటు.

చట్టవ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు "క్లౌడ్ పెట్రోలింగ్".

శరవేగంగా రోడ్లు - పోర్టులు - ఎయిర్ పోర్టులు - రైల్వే లైన్లు - గృహ నిర్మాణాలు

- గత ప్రభుత్వ హయాంలో దెబ్బతిన్న 23,450 కి.మీ. రహదారులకు మరమ్మతులు.
- రెండున్నరేళ్లలోనే 31,600 కి.మీ. బీటీ, సీసీ రహదారుల నిర్మాణం.

- వేగంగా రామాయాపట్నం, మూలపేట, మచిలీపట్నం, కాకినాడ పోర్టుల నిర్మాణం.



- రూ.81 వేల కోట్ల విలువైన జాతీయ రహదారుల నిర్మాణానికి కేంద్రం పచ్చజెండా.
- రూ.10 వేల కోట్లతో రాష్ట్ర రహదారుల నిర్మాణాలు.
- చంద్రబాబు కృషితో విశాఖ రైల్వే జోన్ సాధన.
- 2026 జూన్ 1 నుండి విశాఖ కేంద్రంగా దక్షిణ తీర రైల్వే జోన్ కార్యకలాపాలు.
- చంద్రబాబు విజ్ఞప్తి మేరకు కేంద్ర రైల్వే బడ్జెట్‌లో రూ.19 వేల కోట్ల నిధులు కేటాయింపు.
- ఏపీలో 100 శాతం విద్యుత్ రైల్వే లైన్ల పునరుద్ధరణ.
- కేంద్ర రైల్వే బడ్జెట్‌లో రూ.19 వేల కోట్లు ఏపీకి కేటాయింపు.
- ప్రజా రాజధాని అమరావతికి కొత్త రైల్వే లైన్.

పేదవాడి సొంతింటి కలను నిజం చేసేలా 5.5 లక్షల గృహ ప్రవేశాలు.

మరో 5 లక్షల ఇళ్ల నిర్మాణాలకు శ్రీకారం చుట్టిన ప్రభుత్వం.

చైతన్యరథం

తుఫాన్ బాధితులకు సీఎం చంద్రబాబు భరోసా

ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన.. రైతులకు పరామర్శ

కృష్ణా, పశ్చిమగోదావరి, కోనసీమ జిల్లాల్లో ఏరియల్ సర్వే

అమరావతి(చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం అర్నబ్ తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. మొదట ఏరియల్ వ్యూ ద్వారా ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. తుఫాన్ వల్ల నష్టపోయిన వరిచేలు, అరటి, కొబ్బరి తోటలు, ఆక్వా చెరువులను పరిశీలించారు. ఏరియల్ వ్యూ ద్వారా కృష్ణా, పశ్చిమగోదావరి, కోనసీమ ప్రాంతాల్లో తుఫాన్ ప్రభావాన్ని చూశారు. నిమ్మకూరు, పామర్రు, బంటుమిల్లి, నరసాపురం, పాలకొల్లు, అమలాపురం, కాట్రేనికోన ప్రాంతాల్లో నీట మునిగిన పొలాలు, కూలిన కొబ్బరి చెట్లను పరిశీలించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు నష్టం జరిగిందనే అంశాలను సీఎం సెక్రటరీ ప్రద్యుమ్న వివరించారు. ఏరియల్ వ్యూ తరువాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలంలోని చెయ్యేరు,వేట్లపాలెం, గచ్చకాయల పొర గ్రామాలను సీఎం సందర్శించారు. దెబ్బతిన్న పంటలను పరిశీలించి రైతన్నలకు ధైర్యం చెప్పారు. పునరావాస కేంద్రాల్లో ఉన్న బాధితుల వద్దకు వెళ్లి భరోసా ఇచ్చారు. అంతకుముందు కాట్రేనికోన మండలంలో అర్నబ్ తుఫాన్ కారణంగా దెబ్బతిన్న విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులను సీఎం పరిశీలించారు. చెయ్యేరు వద్ద కాన్వాయ్‌దిగి విద్యుత్‌పునరుద్ధరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్మికులు, విద్యుత్‌శాఖ సిబ్బందిని సీఎం అభినందించారు.

కేంద్ర బృందానికి తుఫాన్ నష్ట నివేదికలు

- బాధితులకు అండగా సహాయక చర్యలు
- ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వ గ్యారంటీ పొడిగింపు
- కృష్ణాజిల్లాలో ఎత్తిపోతలకు రూ.698 కోట్లు
- కుప్పం బ్రాంచ్ కెనాల్ పనులకు గ్రీన్‌సిగ్నల్
- ఏపీ క్లీన్ ఎనర్జీ పాలసీ-2024లో మార్పులు
- కర్నూలు జిల్లాలో పవన విద్యుత్ ప్రాజెక్ట్
- ఏపీ క్యాబినెట్ కీలక నిర్ణయాలు
- 48 కీలక ప్రతిపాదనలకు ఆమోదముద్ర

అమరావతి(చైతన్యరథం): సీఎం చంద్రబాబు అధ్యక్షతన గురువారం వర్చువల్ విధానంలో క్యాబినెట్ సమావేశం జరిగింది. ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయం నుంచి జరిగిన ఈసమావేశంలో మంత్రులు నారా లోకేష్, నాదెండ్ల మనోహర్ నేరుగా హాజరుకాగా ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌తోపాటు మిగిలిన మంత్రులు వర్చువల్‌గా పాల్గొన్నారు. 45కు పైగా అజెండా అంశాలపై సుదీర్ఘంగా చర్చించి 48 కీలక ప్రతిపాదనలకు మంత్రి వర్గం ఆమోదముద్ర వేసింది. ముఖ్యంగా అర్నబ్ తుఫాన్ సృష్టించిన బీభత్సం, వరద నష్టంపై ప్రత్యేకంగా సమీక్షించారు. తుఫాన్ కారణంగా ఇప్పటివరకు 4,500 కోట్లు నష్టం వాటిల్లిందని అధికారులు అంచనా వేశారు. దీనికి సంబంధించి పరిహారం చెల్లింపుపై వెంటనే జీవోలు జారీ చేయాలని సీఎం ఆదేశించారు. శుక్రవారం కేంద్రబృందం వస్తోందని, పూర్తిస్థాయి నష్టం అంచనా నివేదికలు సిద్ధం చేయాలని సూచించారు. తుఫాన్ ధాటికి సర్వస్వం కోల్పోయిన బాధితులకు ప్రభుత్వం తరపున పూర్తిగా అండగా నిలబడాలని, సహాయక చర్యలను మరింత వేగవంతం చేయాలని ఏకగ్రీవంగా నిర్ణయించింది.

బాధితుల పునరావాసం, మౌలిక వస తుల పునరుద్ధరణ విషయంలో ఎలాంటి నిధులకొరత లేకుండా యుద్ధప్రాతి పదికన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయం, సాగునీరు, విద్యుత్ రంగాల బలోపేతానికి ఈ క్యాబినెట్‌లో చారిత్రాత్మక నిర్ణయాలుతీసుకున్నారు. రైతన్నలకు అండగా నిలుస్తూ ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వ గ్యారంటీని పొడిగిస్తూ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అలాగే కృష్ణా జిల్లాలో అత్యంతప్రతిష్ఠాత్మకమైన ఎత్తిపోతల పథకాల నిర్మాణ పనులకోసం రూ.698.90కోట్ల భారీ నిధులను క్యాబినెట్ మంజూరుచేసింది.వీటితోపాటు చిత్తూరు జిల్లాలో సాగునీటి రంగానికి ఊతమిచ్చేలా కుప్పం బ్రాంచ్ కెనాల్ పనుల ప్రతి పాదనలకు సైతం మంత్రి వర్గం ఆమోదం తెలిపింది.

పరిశ్రమలు, పునరు త్పాదక ఇంధన వనరుల అభివృద్ధిని ప్రోత్సహించే దిశగా 'ఏపీ క్లీన్ ఎనర్జీ పాలసీ-2024'లో కాలానికి అనుగుణంగా చేయాల్సిన కీలకమార్పులకు ఆమోదం తెలిపింది. ఇందులో భాగంగానే రాయలసీమ ప్రాంతంలో విద్యుత్ రంగాన్ని బలోపేతం చేసేందుకు వీలుగా కర్నూలుజిల్లాలో భారీ పవన విద్యుత్ ప్రాజెక్టు ఏర్పాటు ప్రతిపాదనలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

తుఫాన్ సహాయక చర్యలపై సీఎం సమీక్ష

- విద్యుత్ సరఫరా పనులు వేగవంతం చేయాలి
- అవసరమైతే ఇతర ప్రాంతాల సిబ్బందిని రప్పించాలి
- సాధారణ పరిస్థితి వరకు విశ్రమించవద్దని ఆదేశం

అమరావతి(చైతన్యరథం): అర్నబ్ తుఫాను ప్రభావిత ప్రాంతా ల్లో క్షేత్రస్థాయి పర్యటన అనంతరం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లతో ముఖ్యమంత్రి చంద్రబాబు మరోసారి సమీక్ష నిర్వహించారు. రాత్రి 8 గంటల వరకు క్షేత్ర స్థాయిలో ఉన్న పరిస్థితిని అధికారులు వివరించారు. విద్యుత్ పునరుద్ధరణ పనులు మరింత వేగవంతం కావాలని సీఎం సూచించారు. అవసరమైతే ఇతర ప్రాంతాలు, రాష్ట్రాల నుంచి అదనపు విద్యుత్ సిబ్బందిని తరలించి వారి సేవలు వినియోగించుకోవా లని నిర్దేశించారు. ప్రతి ఇంటిలో, ప్రతి గ్రామంలో సాధారణ పరిస్థితి నెలకొనే వరకు ఎవరూ విశ్రమించకుండా లక్ష్యం మేరకు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యుత్, రహదారులు, టెలికాం సేవల పునరుద్ధరణతో పాటు వ్యవసాయ-ఉద్యాన పంటల పరిస్థితి, జలవనరులకు జరిగిన నష్టం, రిజర్వాయర్లు-చెరువుల్లో చేరుతున్న నీటిపై అడిగి తెలుసుకున్నారు. అధికారులు సంబంధిత వివరాలు వెల్లడించారు.

వర్షాలతో జలవనరులు

అక్టోబరు 26 నుంచి 29వ తేదీ వరకు వర్షాల వల్ల రాష్ట్రానికి సుమారు 380 టీఎంసీల నీరు వచ్చినట్లు అంచనా వేశారు.రిజర్వాయర్లలో 4.68 టీఎంసీల నీరు అదనంగా చేరింది. మరో 5-6 టీఎంసీల నీరు చేరే అవకాశం ఉంది. చిన్న నీటిపారుదల చెరువుల్లోకి 22 టీఎంసీల నీరు చేరింది. మరో 8-12 టీఎంసీల నీరు చేరే అవకాశం ఉంది. భూగర్భ జలాలు 44 టీఎంసీల మేర పెరిగాయి. రాబోయే ఐదురోజుల ప్రవాహ అంచనాల్లో గొట్టా బ్యారేజీకి 16.24 టీఎంసీలు, మడ్డువలసకు 12.01 టీఎంసీలు వచ్చే అవకాశం ఉంది.

4,771 గ్రామాలకు విద్యుత్ పునరుద్ధరణ

ఏపీఈపీడీసీఎల్ పరిధిలో విద్యుత్ సరఫరా దెబ్బతిన్న 5,400 గ్రామాల్లో 4,771 గ్రామాలకు సరఫరా పునరుద్ధరించారు. మరో 629 గ్రామాలకు పునరుద్ధరించాల్సి ఉంది. ఏపీసీపీడీసీఎల్ పరి ధిలోని కృష్ణా జిల్లాలో ప్రభావితమైన 915 గ్రామాల్లో 835 గ్రామాలకు సరఫరా పునరుద్ధరించారు. మరో 80 గ్రామాలకు పునరుద్ధరించాల్సి ఉంది.

రహదారులు-రవాణా పునరుద్ధరణ

ఆర్ అండ్ బీ పరిధిలో ప్రధాన జిల్లా రహదారులు, రాష్ట్ర రహదారులపై 2,396 కిలోమీటర్ల మేర రహదారులు దెబ్బ తిన్నాయి. అత్యధికంగా పశ్చిమగోదావరిలో 552 కి.మీ, కోనసీమ లో 396 కి.మీ, తూర్పుగోదావరిలో 372 కి.మీ, శ్రీకాకుళంలో 309 కి.మీ, అనకాపల్లిలో 236 కి.మీ, విజయనగరంలో 211 కి.మీ మేర ఉపరితలం రోడ్లు దెబ్బతిన్నాయి. రహదారులపై ఏర్పడిన 62 కోతల్లో 22, 34 గండ్లలో 13 పునరుద్ధరించారు. మరో 40 కోతలు, 21 గండ్లు పునరుద్ధరించాల్సి ఉంది. దెబ్బతిన్న 102 కల్వర్టులు, ఇతర క్రాస్ డ్రైనేజీ నిర్మాణాల్లో 83 పునరు ద్ధరించారు. మరో 19 పెండింగ్‌లో ఉన్నాయి. రహదారులపై కూలిన 2,264 చెట్లను పూర్తిగా తొలగించారు. సాయంత్రం 6--8 గంటల మధ్య 183 చెట్లను, అందులో కాకినాడలో 127, తూర్పుగోదావరిలో 56 చెట్లను తొలగించారు. రాకపోకలకు అంతరాయం ఏర్పడిన 133 చోట్ల 99 చోట్ల రవాణా పునరు ద్ధరించారు. మరో 34 చోట్ల అంతరాయాలు కొనసాగుతున్నాయి.

3,33,268 హెక్టార్లలో పంటలపై ప్రభావం

రాష్ట్రంలోని 16 జిల్లాల్లో 3,33,268 హెక్టార్ల వ్యవసాయ పంటల విస్తీర్ణం తుఫాను ప్రభావానికి గురైనట్లు ప్రాథమిక నివేది క సిద్ధం చేశారు. తుది పంటనష్టం అంచనా ఇంకా నిర్ధారించాల్సి ఉంది. అత్యధికంగా పశ్చిమ గోదావరిలో 76,752 హెక్టార్లు, కాకినాడలో 52,253, తూర్పుగోదావరిలో 49,959, కోనసీమలో 46,845, కృష్ణాలో 44,836 హెక్టార్లు ప్రభావితమయ్యాయి. చాలా పంటలు కీలకమైన పూత, పంట ఏర్పడే దశల్లో ఉన్నట్లు వ్యవసాయ శాఖ తెలిపింది. పొలాల్లో అదనపు నీరు క్రమంగా తగ్గుతుండటంతో ముంపులోని పంటలు బయటపడుతున్నాయని వివరించారు.

ఉద్యాన పంటల పరిస్థితి

15 జిల్లాల్లో 22,452 హెక్టార్ల ఉద్యాన పంటలపై తుఫాన్ ప్రభావం చూపింది. అత్యధికంగా కోనసీమలో 11,229 హెక్టార్లు, తూర్పుగోదావరిలో 4,423 హెక్టార్లు ప్రభావితమయ్యాయి.మొత్తం ప్రభావిత ఉద్యాన విస్తీర్ణంలో సుమారుసగం కోనసీమలోనే ఉంది. ఇతర జిల్లాల్లో కృష్ణా 1,350,బాపట్ల 1,182, కాకినాడ 1,048, పశ్చిమగోదావరి 903, ఏలూరు 415, గుంటూరు 415 హెక్టార్లలో ప్రభావం చూపింది.

చైతన్యరథం

ఆడలేక మద్దెల ఓడు అంటున్న జగన్

జగన్మోహన్‌రెడ్డికి రాజకీయ విలువలు లేవు.. మానవతా విలువలు లేవు.. ప్రజాస్వామ్యంపై గౌరవం అంతకన్నా లేదు. అధికారం కోసం ఎంతకైనా దిగజారడం.. రాజకీయ ప్రయోజనాల కోసం శవాలను సైతం పావులుగా వాడుకోవడం.. ఎన్నికల్లో ప్రజల మద్దతు పొందలేక దౌర్జన్యాలను నమ్ముకోవడం.. ఇదే జగన్ రాజకీయ విధానం. ప్రజాక్షేత్రంలో ప్రజలు తిరస్కరించినా ఆయన తీరు మారలేదు. ఓటమి భయం వెంటాడుతుంటే.. ఎదుటివారిపై నిందలు వేయడం, తన గతాన్ని ఇతరులకు అంటగట్టడం, అదే అబద్ధాన్ని వందసార్లు వల్లించడం ఆయనకు అలవాటుగా మారింది.

గతంలో దాడులు, బెదిరింపులు, కిడ్నాప్‌లు, బలవంతపు ఉపసంహారణలతో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను అపహాస్యం చేసిన వైసీపీ.. నేడు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించినట్లే ఉంది. తన హయాంలో జరిగిన అరాచకాలను మరిచిపోయి, ఇప్పుడు అవే ఆరోపణలను ఇతరులపైకి నెట్టే ప్రయత్నం చేస్తున్నాడు జగన్. సొంత మీడియా, అవినీతి పత్రిక ద్వారా విషప్రచారం చేయిస్తూ.. ప్రజలను మరోసారి మభ్యపెట్టాలని చూస్తున్నాడు.

జగన్.. నీ అసలు నైజం ఇదే!

ఎన్నికలంటే భయం.. ఓటమంటే వణుకు! 2024లో ప్రజలు ఇచ్చిన తీర్పు నీ రాజకీయ అహంకారానికి చెంపపెట్టు. ప్రజల మద్దతు లేదని తెలిసినా.. నిందలు, కుట్రలు, కుయుక్తులతో రాజకీయంగా బతకాలని చూస్తున్నావు.

కుటుంబ బంధాలకూ రాజకీయ స్వార్థమే అడ్డం! ప్రేమ, అనురాగాలు, కుటుంబ సంప్రదాయాలు లేవు. బాబాయి కూతురిని హంతకురాలినివి చేశావు. బాబాయిని చంపిన వారికి వెన్నుదన్నుగా నిలిచావు. ఆస్తి కోసం తల్లిని, చెల్లిని రోడ్డున పడేశావు. ఇప్పుడు మేనకోడలి పెళ్లిని కూడా అడ్డుకోవాలని చూస్తున్నావు.

పల్లెల అభివృద్ధి ఇష్టం లేదు.. స్థానిక ఎన్నికలంటే గిట్టదు! గ్రామీణ, పట్టణ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడటం నీకు ఇష్టం లేదు. అందుకే.. స్థానిక సంస్థల ఎన్నికలు జరిగితే 16వ ఆర్థిక సంఘం నిధులు రూ.12,500 కోట్లు వస్తాయి.. వాటిని అడ్డుకోవాలనే కుట్రతో ఎన్నికలు జరగకూడదని కోర్టుల్లో 68 పిటిషన్‌లు వేయించావు.

బెంగళూరులో మకాం.. ఏపీలో రాజకీయ చిచ్చు! రాష్ట్రానికి దూరంగా ఎక్కడో బెంగళూరులో ఉంటూ ఇక్కడ నిప్పులు చల్లుతున్నావు. నెలకోసారి వచ్చి 3 గంటల ప్రెస్ మీట్ పెడతావు.. ప్రెస్ మీట్ అయ్యాక బెంగళూరు పారిపోతావు. నువ్వు చిమ్మిన విషాన్ని ఎక్కించుకొని బలవుతోంది మాత్రం నీ పార్టీ సామాన్య కార్యకర్తలే.

ఇలాంటి రాజకీయ ధోరణితో ప్రజాస్వామ్యం గురించి నీతులు చెప్పడం హాస్యాస్పదం. ప్రజల తీర్పును గౌరవించలేని నాయకుడికి ప్రజాస్వామ్యంపై మాట్లాడే నైతిక హక్కు ఎక్కడిది?

2021 స్థానికసంస్థల ఎన్నికలు - నేరాలు - ఘోరాలు

అంశం	సంఖ్య
బలవంతపు నామినేషన్ల ఉపసంహరణ	1,045
రాష్ట్ర వ్యాప్తంగా పెట్టిన అక్రమ కేసులు	322
బెదిరింపులు	241
ఎన్నికల కోడ్ ఉల్లంఘనలు	182
దాడులు	160
ఆస్తుల విధ్వంసం	118
హత్యాయత్నాలు	48
కిడ్నాప్‌లు	48
హత్యలు	3

2021 స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ నేతలపై, వారి ఆస్తులపై వైసీపీ దాడులు

క్ర.	ప్రదేశం	వివరాలు
1	మాచర్లలో	బుద్ధా వెంకన్న, బోండా ఉమాలపై దాడి
2	హిందూపురం మండలం కందకాడలో	కౌంటింగ్ కేంద్రంపై దాడి
3	నెల్లూరు జిల్లా కావలిలో వైసీపీ ఓడిపోవడంతో	టీడీపీ కార్యాలయంపై దాడి
4	కృష్ణా జిల్లా వత్సవాయిలో	టీడీపీ కార్యాలయంపై దాడి
5	అనంతపురంలో	భోజనాలపై పేడ కలిపిన ఎస్ఐ
6	మైలవరంలో	యువకుడిపై పోలీసులపై దాడి
7	కృష్ణా జిల్లా పామర్రు మండలం నిమ్మకూరులో	డీజీపీకి వైసీపీ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ బెదిరింపులు
8	తూ.గో.జిల్లా పిఠాపురం మండలం కందరాడలో	బ్యాలెట్ పత్రాలు అపహరించుకుపోయారు
9	గుంటూరు జిల్లా న్యూజెండ్ల మండలం మారెల్లవారిపాలెంలో	రిగ్గింగుతో ఓట్లు వేసుకున్నారు
10	నరసరావుపేటలో	పోక్లయిన్లతో టీడీపీ నేతల ఇళ్లు కూల్చివేత
11	ఏలూరులో	రొయ్యల చెరువులో విష ప్రయోగం
12	ప్రకాశం జిల్లా కనిగిరిలో	వరి కుప్పల దగ్ధం
13	డోన్ లోని ఉడుములపాడు	హోటల్‌పై దాడి, సినిమా థియేటర్ కూల్చివేత

బలవంతపు ఏకగ్రీవాలు (2021)

నియోజకవర్గం	మొత్తం పంచాయతీలు	ఏకగ్రీవాలు
పుంగనూరు (చిత్తూరు)	85	85
మాచర్ల (గుంటూరు)	77	74
పూతలపట్టు (చిత్తూరు)	152	46
తంబళ్లపల్లి (చిత్తూరు)	102	30
చంద్రగిరి (చిత్తూరు)	121	71
శ్రీకాళహస్తి (చిత్తూరు)	72	34
పులివెందుల (కడప)	108	90
బద్వేల్ (కడప)	102	46

జగన్ రాజకీయం..
గొడ్డలి సంస్కృతికి కొనసాగింపు!

ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజల మద్దతు పొందడం చేతకాకపోతే.. ప్రత్యర్థులను భయపెట్టడం, బెదిరించడం, ఎన్నికల బరిలో లేకుండా చేయడమే మార్గమా? జగన్ రాజకీయ చరిత్రను పరిశీలిస్తే ఈ ప్రశ్నలు సహజంగానే తలెత్తుతాయి. తండ్రి శవాన్ని ఎదురుగా పెట్టుకొని సంతకాలు సేకరించడం నుండి.. బాబాయి హత్యలో నారాసుర రక్తచరిత్ర అంటూ అవినీతి పత్రికలో వేయడం వరకు.. రాజకీయ అవసరాల కోసం కుటుంబ విషాదాలను కూడా వాడుకునే నీ నైజానికి నిదర్శనం. కోడికత్తి డ్రామా, గులకరాయి డ్రామా ఇలా రాజకీయాల్లో డ్రామాలకు కేరాఫ్ ప్లాట్‌ఫాంగా జగన్ మారాడు. 2021 స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో రాష్ట్రవ్యాప్తంగా దాడులు, బెదిరింపులు, కిడ్నాప్‌లు, బలవంతపు ఉపసంహారణలు, ఏకగ్రీవాలు జగన్ పాలనలో ఎన్నికల ప్రక్రియ ఎంత అప్రజాస్వామికంగా జరిగిందో గుర్తుచేస్తున్నాయి. ఇప్పుడు అదే సంస్కృతిని తీసుకొచ్చి ఎన్నికల్లో గొడవలు, విధ్వంసాలు సృష్టించి రాష్ట్రంలో ఏదో అయిపోతుందనే భయాన్ని ప్రజల్లో కల్గించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతోనే హింసాత్మక ఘటనలు, పోలీసులపై దాడులు, టీడీపీ శ్రేణులపై దౌర్జన్యాలకు గొడ్డలి పార్టీ నేతలను జగన్ ఉసిగొల్పాడు. వాహనాల ధ్వంసం.. నిప్పంటించిన ఘటనలు.. పెట్రోల్ బాంబులు, రాడ్లతో దాడులు.. అంతా బెంగళూరు నుండి నువ్వు వేసిన స్కెచ్ కాదా! కనిగిరిలో పోలీసులపై దాడులు, తంబళ్లపల్లెలో టీడీపీ శ్రేణులపై దాడులు, యర్రగొండపాలెంలో నామినేషన్ కేంద్రం వద్ద పోలీసులపై దౌర్జన్యాలు.. వీటన్నింటి వెనుక ఉన్నది వైసీపీ మూకలే కదా! దర్శిలో మీకు మేము అండగా ఉంటాము.. ప్రత్యేక బస్సు పెట్టాము.. వచ్చి నామినేషన్‌లు వేయండని సహకరించిన పోలీసులపై దాడులు చేయించావు. తిరిగి అదే పోలీసులను దుయ్యబడుతూ కోర్టుల్లో పిటిషన్‌లు వేయించావు. విధ్వంసాలకు, వినాసాలకు శ్రీకారం చుట్టిందే నువ్వు కదా జగన్! ప్రజాస్వామ్యంలో పోటీ చేసే హక్కును కాపాడాల్సిన బాధ్యత ప్రతి రాజకీయ పార్టీపై ఉంది. ఆ హక్కును కాలరాసే ప్రయత్నం ఎవరు చేసినా ప్రజలు క్షమించరు.

2021 జగన్ హయాంలో మొత్తం 659 జెడ్పీటీసీల్లో 127స్థానాలను (19.3%), 9,700 ఎంపీటీసీల్లో 2,731స్థానాలు (24.5%) బలవంతంగా, దౌర్జన్యాలతో ఏకగ్రీవాలు చేయించుకున్నాడు.

కానీ నేడు నామినేషన్‌లు వేసేందుకు ఆస్కారం కల్పించినా దాడులు, కిడ్నాప్‌లు, భూకబ్జాల పాత కేసులు బయటపడతాయి, గుట్టంతా బయటపడుతుందనే భయంతో గొడ్డలి పార్టీ నేతలు నామినేషన్ వేసేందుకు జంకారు.

ప్రస్తుత స్థానిక సంస్థల ఎన్నికల్లో మొత్తం 659 జెడ్పీటీసీల్లో 77 స్థానాలు (11.68%), 9,829 ఎంపీటీసీల్లో 2,043 స్థానాలు (20.78%) ఏకగ్రీవం అయ్యాయి.

జగన్.. అబద్ధాన్ని వందసార్లు చెప్పినంత మాత్రాన అది నిజం కాదు!

నీ హయాంలో జరిగిన ఎన్నికల అరాచకాలపై సమాధానం చెప్పకుండా.. ఇప్పుడు ఎదుటివారిపై ఆరోపణలు గుప్పిస్తే ప్రజలు నమ్ముతారని అనుకోవడం భ్రమే. ఎన్నికల్లో గెలిస్తే ప్రజాస్వామ్యం.. ఓడిపోతే కుట్రలా? నీ పార్టీకి అనుకూలంగా ఫలితాలు వస్తే అంతా సవ్యంగా జరిగినట్లు.. ప్రతికూలంగా ఉంటే వ్యవస్థలన్నీ తప్పు చేసినట్లా? ప్రజాస్వామ్యం అంటే నీకు నచ్చినవారే పోటీ చేయడం కాదు. నీ పార్టీ గెలిచినప్పుడే ఎన్నికలు సక్రమంగా జరిగినట్లు కాదు. ప్రతి అభ్యర్థికి సమాన అవకాశం ఉండాలి.. ప్రతి ఓటరుకు స్వేచ్ఛ ఉండాలి.. ప్రతి ఓటుకు విలువ ఉండాలి. ఈ సూత్రాలను నీ పాలనలో ఎంతవరకు పాటించావో ప్రజలకు తెలుసు. ఇప్పటికైనా నిందారోపణల రాజకీయాలు మానుకో. ఎన్నికల సమయంలో హింసకు తావులేకుండా చూడాల్సిన బాధ్యతను గుర్తించు. నీ పార్టీ నేతలు, కార్యకర్తలు ఎక్కడైనా చట్టాన్ని ఉల్లంఘిస్తే వారిని సమర్థించడం మానుకో. ప్రజాస్వామ్యంపై నీకు నిజంగా నమ్మకం ఉంటే.. ప్రజల తీర్పును గౌరవించు. ప్రత్యర్థులకు పోటీ చేసే హక్కును అంగీకరించు. ప్రజలు నీకు అధికారం ఇచ్చినప్పుడు ఒక తీర్పు చెప్పారు.. ప్రతిపక్షంలో కూర్చోబెట్టినప్పుడు మరో తీర్పు చెప్పారు. అయినా నీకు బుద్ధి రాకపోతే, రాబోయే ఎన్నికల్లో ప్రజలే మరోసారి సమాధానం చెబుతారు. అబద్ధాల ప్రచారంతోనో.. ఆరోపణల రాజకీయాలతోనో ప్రజల తీర్పును మార్చలేవు.

ఏపీ జెడ్పీటీసీ, ఎంపీటీసీ నామినేషన్ల వివరాలు (2026)

క్ర.	పార్టీలు	జెడ్పీటీసీ	ఏకగ్రీవాలు	ఎంపీటీసీ	ఏకగ్రీవాలు
1	టీడీపీ	1,693	71	19,760	1,781
2	జనసేన	587	3	4,330	106
3	బీజేపీ	275	2	1,049	52
4	వైసీపీ	1,445	1	17,726	93
5	ఇతరులు	818	0	3,180	16
మొత్తం		4,770	77/659	46,045	2,048/9,829

వరదల సమయంలో

నాడు - నేడు బాబే భరోసా

కరెంట్ అనాలిసిస్

మంగినపల్లి ఎలీషా బాబు, అనలిస్ట్, టీడీపీ నాలెడ్జ్

ప్రకృతిలో వరదలు, తుఫాన్‌లు రావడం సహజం. కానీ వాటి నుంచి ప్రజలను సురక్షితంగా కాపాడి, వారికి అండగా నిలవడమే నిజమైన నాయకత్వ లక్షణం. మూడు రోజుల పాటు కుండపోత వర్షాలు, రాకాసి గాలులతో రాష్ట్రాన్ని కకావికలం చేసిన అతి తీవ్ర తుఫాన్ 'అర్నాబ్' నుంచి రాష్ట్రాన్ని అప్రమత్తం చేసి, నష్టాన్ని కనిష్ట స్థాయికి పరిమితం చేసిన నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తుఫాన్ ఏర్పడిన నాటి నుంచే 40 వేల మంది అధికారులతో వరుస సమీక్షలు, టెలికాన్ఫరెన్స్‌లు నిర్వహించి రాష్ట్రాన్ని పూర్తిగా అప్రమత్తం చేశారు. 84 వేల మందికి పైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి, 290కు పైగా తుఫాన్ షెల్టర్‌లు సిద్ధం చేసి, లక్షలాది మొబైల్ ఫోన్లకు ఎస్ఎంఎస్ అలర్ట్‌లు పంపి ప్రాణ, ఆస్తి నష్టాలను కనిష్ఠస్థాయికి పరిమితం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం విపత్తు నిర్వహణలో కొత్త ప్రమాణాలు నెలకొల్పుతోంది. ప్రజల రక్షణే ప్రథమ ప్రాధాన్యతగా చేసుకుని పనిచేస్తున్న ఈ ప్రభుత్వ పనితీరు ఆదర్శంగా నిలుస్తోంది. వైసీపీ హయాంలో గోదావరి జిల్లాల్లో వరదలు వస్తే 14 రోజుల పాటు బాధితులు అవస్థలు పడుతున్నా పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేసి..అరకొర సాయం, ఈవెంట్ మేనేజ్‌మెంట్‌లా తూతూ మంత్రం పర్యటనలతో జగన్ మమ అనిపించిన విషయం రాష్ట్ర ప్రజలు మర్చిపోలేదు.

నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు ఒకవైపు స్థానిక ఎన్నికల హడావుడిలో ఉన్నప్పటికీ, మరోవైపు తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి ప్రజలకు భరోసా ఇస్తున్నారు. అర్నాబ్ తుఫాన్ నష్టాన్ని సరిగ్గా అంచనా వేయడం కోసం కేంద్ర బృందాన్ని పంపాలని కేంద్ర హోం మంత్రికి లేఖ రాశారు. టీడీపీ కార్యకర్తలు, కూటమి నేతలు తుఫాన్ సహాయక చర్యల్లో పాల్గొనాలని టెలికాన్ఫరెన్స్‌ల ద్వారా సూచనలు ఇచ్చి ప్రాణ, ఆస్తి నష్టాన్ని గణనీయంగా తగ్గించగలిగారు. తుఫాన్ వల్ల దెబ్బతిన్న రోడ్లు, విద్యుత్, తాగునీటి వ్యవస్థలను 24 గంటల్లోనే పునరుద్ధరించారు. తుఫాన్ వల్ల 4,562 గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగితే 3,408 గ్రామాల్లో పునరుద్ధరణ జరిగింది. 2,826 11 కేవీ ఫీడర్లు దెబ్బతింటే.. 1,735 పునరుద్ధరించారు. 5,005 విద్యుత్ స్తంభాలు దెబ్బతింటే..బుధవారం ఒక్క రోజే 917 స్తంభాలను సరిచేశారు. 26.37 లక్షల నాన్-ఏజీఎల్ సర్వీసులకు అంతరాయం కలిగితే, వీటిలో 11.06 లక్షల సర్వీసులను పునరుద్ధరించారు. 703 బృందాలు, 8,161 మంది సిబ్బంది అవిశ్రాంతంగా పని చేస్తున్నారు.

బాధితులకు కూటమి ప్రభుత్వం భరోసా

అర్నాబ్ తుఫాన్ బాధిత కుటుంబాలకు ప్రభుత్వం 25 కిలోల బియ్యం, 1 కిలో కందిపప్పు, 1 లీటర్ వంట నూనె, 1 కిలో ఉల్లిపాయలు, 1 కిలో బంగాళదుంపలు, 1 కిలో పంచదార పంపిణీ చేస్తోంది. మత్స్యకారులు, చేనేత కార్మికుల కుటుంబాలకు ప్రత్యేకంగా 50 కిలోల బియ్యం అందజేస్తున్నారు. చేనేత వర్గాలకు రూ.25 వేలు, దెబ్బతిన్న వలల మరమ్మతులకు రూ.5 వేలు, కొత్త వలల కొనుగోలుకు రూ.10 వేలు, వలలతో సహా పూర్తిగా దెబ్బతిన్న మోటారు లేని పడవలకు రూ.27 వేలు, వలలతో సహా పూర్తిగా దెబ్బతిన్న ఫిషింగ్ బోట్లకు రూ.25 వేలు, చేపల చెరువుల పునరుద్ధరణకు రూ.17 వేలు, దెబ్బతిన్న షెడ్లకు రూ.25 వేలు సాయం చేస్తుంది. ఆవు మృతి చెందితే రూ.50 వేలు, గేదె మృతికి రూ.40 వేలు, దూడ మృతికి రూ.25 వేలు, గొర్రె, మేక మృతికి రూ.7,500, కోళ్లు మృతిచెందితే ఒక్కోదానికి రూ.100 చొప్పున పరిహారం, కోళ్లకు సంబంధించి ఒక్కో లబ్ధిదారుకు గరిష్ఠంగా రూ.10 వేల సాయం అందజేయనున్నారు. అలాగే దెబ్బతిన్న క్యాటరింగ్ షెడ్లకు రూ.5 వేలు, బ్యాటరీ షెడ్ల నష్టానికి రూ. 500 అందజేస్తామని హామీ ఇచ్చింది. పలు పంటలకు నష్టం ఆధారంగా హెక్టారుకు రూ.15 వేల నుంచి రూ.25 వేల వరకు పరిహారం అందజేయనుంది. అరటి, పసుపు, వంటి పంటలకు హెక్టారుకు రూ.35 వేల సాయం, తమలపాకుల తోటలకు హెక్టారుకు రూ.75 వేలు, మిరప, బొప్పాయి, టమాటా, ఉల్లి పంటలకు హెక్టారుకు రూ.25 వేల నుంచి రూ.35 వేలు, మామిడి, నిమ్మ, దానిమ్మ, సపోటా, జీడిమామిడి తోటలకు హెక్టారుకు రూ.35 వేలు, కాఫీ, డ్రాగన్ ఫ్రూట్ తోటలకు హెక్టారుకు రూ.35 వేలు, కూరగాయలు, పుచ్చకాయలు, నర్సరీలకు హెక్టారుకు రూ.25 వేల పరిహారం, టపియోకా పంటకు హెక్టారుకు రూ.10 వేలు, ఆయిల్ పామ్, కొబ్బరి చెట్ల నష్టానికి ఒక్కో చెట్టుకు రూ.15 వేలు పరిహారం అందజేయనున్నారు. పంటలు, వృత్తులు, ఆస్తుల నష్టాలకు పరిహారం అందించేలా కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వైసీపీ హయాంలో గోదావరి వరదల్లో జగన్ ప్రభుత్వం 5 కేజీల బియ్యం, 50గ్రా.. కందిపప్పు, 4 బంగాళ దుంపలు, 4 టమాటాలు మాత్రమే ఇచ్చి చేతులు దులుపేసుకుంది.

వరద సాయంలో చంద్రన్నకు, జగన్‌కు వ్యత్యాసం:

సాయం	అర్నాబ్ తుఫాన్ (కూటమి ప్రభుత్వం)	గోదావరి వరదలు (వైసీపీ ప్రభుత్వం)
మృతులకుటుంబాలకు	రూ.5 లక్షలు	-
హెక్టార్‌కి	రూ.25వేలు - రూ35వేలు	రూ. 15,000
దెబ్బతిన్న ఇళ్లకు	రూ. 10 వేలు- రూ.25వేలు	రూ.2,000 -రూ.4,000
నిత్యావసర వస్తువులు	25 కిలోల బియ్యం, 1 కిలో కందిపప్పు, 1 లీటర్ వంట నూనె, 1 కిలో ఉల్లిపాయలు, 1 కిలో బంగాళదుంపలు, 1 కిలో పంచదార	5కేజీల బియ్యం, 50గ్రా.. కందిపప్పు, 4 బంగాళదుంపలు, 4 టమాటాలు
ఎంఎస్‌ఎంఈ లకు	రూ.50,000 - లక్షన్నర	ఎటువంటి పరిహారం ఇవ్వలేదు
చేనేత కార్మికులు	రూ. 25 వేలు/ 50కిలో బియ్యం	రూ.10వేలు
తోపుడుబండ్లు	రూ. 20వేలు	ఎటువంటి పరిహారం లేదు
హోటళ్లు/ దుకాణాలు	రూ. 25వేలు	ఎటువంటి పరిహారం లేదు
ద్విచక్రవాహనాలకు	రూ. 3 వేలు	ఎటువంటి పరిహారం లేదు
తిచక్రవాహనాలకు	రూ. 10వేలు	ఎటువంటి పరిహారం లేదు
చనిపోయిన గేదె/ఆవు	రూ. 40 వేలు -రూ.50 వేలు	రూ. 30 వేలు
చనిపోయినగోర్రెలు,మేకలు	రూ. 7500	రూ.3వేలు
ఫిషింగ్ బోట్లకు	రూ. 9 వేలు	-
వలల మరమ్మతులకు	రూ. 5 వేలు	రూ.2100

గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో తిత్లీ, హుద్‌హుద్, బుడమేరు విపత్తుల సమయంలో కూడా చంద్రబాబు నాయుడు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టి బాధితులను ఆదుకున్నారు. హుద్‌హుద్ సమయంలోనే విశాఖ నగరాన్ని చక్కదిద్ది, 24 గంటల్లో విద్యుత్ సరఫరాను పునరుద్ధరించి, అవసరమైన సాయాన్ని త్వరితగతిన అందించి ప్రజల్లో భరోసా నింపారు. నేడు కూడా అదే సమర్థ నాయకత్వంతో బాధితులకు అండగా నిలుస్తున్నారు.

రియల్ టైమ్ పర్యవేక్షణ.. చంద్రబాబుకే సాధ్యం

- 'అర్నబ్' తుఫాన్‌లో కనిష్ఠ స్థాయికి ప్రాణ, ఆస్తి నష్టం
- అత్యంత కీలకంగా ఆర్టీజీఎస్.. విపత్తుల నిర్వహణలో దేశానికే ఆదర్శం
- 40 వేల మంది సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ సీఎం దిశానిర్దేశం
- తుఫాన్ బాధితులకు ఉదారంగా సాయం
- సొంత మీడియాలో జగన్ ఆరోపణలు సిగ్గుచేటు
- ఏపీ బయోడైవర్సిటీ బోర్డు చైర్మన్ నీలాయపాలెం విజయకుమార్

అమరావతి (చైతన్యరథం): తుఫాన్‌లు, వరదలు ప్రకృతిలో సహజమే అయినా, వాటి తీవ్రతను, ప్రభావాలను అధునాతన సాంకేతికత, పక్కా ప్రణాళికతో సమర్థవంతంగా తగ్గించవచ్చని కూటమి ప్రభుత్వం నిరూపించిందని ఏపీ బయోడైవర్సిటీ బోర్డు చైర్మన్ నీలాయపాలెం విజయకుమార్ స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని అతలాకుతలం చేసే స్థాయికి చేరిన 'అర్నబ్' తీవ్ర తుఫాన్ ప్రభావాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన అనుభవం, ముందస్తు చర్యలతో కనిష్ఠ స్థాయికి పరిమితం చేశారని ఆయన కొనియాడారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రకృతి విపత్తులను సంపూర్ణంగా ఆపడం మానవమాత్రులకు సాధ్యం కాకపోయినా, వాటి వల్ల జరిగే నష్టాన్ని తగ్గించడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రియల్ టైమ్ గవర్నెన్స్ సిస్టమ్ (ఆర్టీజీఎస్) అత్యద్భుతంగా పనిచేసిందన్నారు. తుఫాన్ గమనాన్ని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ, నష్ట తీవ్రత ప్రజలపై పడకుండా నివారించడంలో మనం గణనీయమైన విజయం సాధించాం. గత మూడు, నాలుగు రోజులుగా రాష్ట్రంలో కుండపోత వర్షాలు, భీకర ఈదురు గాలులతో చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలమట్టమై రోడ్లు దెబ్బతిన్నాయి. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు అర్ధరాత్రి 12 గంటలు, 2 గంటల సమయంలోనూ టెలికాన్ఫరెన్స్‌లు నిర్వహించి యంత్రాంగాన్ని నిరంతరం అప్రమత్తం చేశారు. ప్రతి గంటకు పరిస్థితులను స్వయంగా పర్యవేక్షిస్తూ, ప్రాణనష్టం సంభవించకుండా "జీరో క్యాజువాలిటీ" లక్ష్యంగా పనిచేశారు. దాదాపు 40 వేల మంది క్షేత్రస్థాయి ఉద్యోగులు, అధికారులతో సమన్వయం చేసుకుంటూ సీఎం దిశా నిర్దేశం చేశారు. విద్యుత్ స్తంభాలు, రోడ్లు దెబ్బతినే అవకాశం ఉందని ముందే ఊహించి, మరమ్మతులకు అవసరమైన తారు, విద్యుత్ స్తంభాలు, పరికరాలను పక్క రాష్ట్రాల నుంచి కూడా ముందే తెప్పించి సిద్ధంగా ఉంచారు. దీనివల్ల తుఫాన్ తగ్గిన వెంటనే యుద్ధప్రాతిపదికన సాధారణ జనజీవనం పునరుద్ధరించడం సాధ్యమయిందని విజయకుమార్ తెలిపారు.

'అర్నబ్'ను సమర్థవంతంగా ఎదుర్కొన్నాం

గతంలో విశాఖపట్నాన్ని వణికించిన 'హుదూద్' తీవ్రతకు ఏమాత్రం తీసిపోని విధంగా వచ్చిన 'అర్నబ్' సూపర్ సైక్లోన్ ముప్పు నుంచి రాష్ట్రాన్ని కాపాడటంలో కూటమి ప్రభుత్వం అద్భుత విజయం సాధించిందని స్పష్టం చేశారు. ప్రకృతి విపత్తులను ఆపే సాంకేతికత ఇంకా మానవాళి వద్ద లేకపోయినా, అధునాతన సాంకేతిక పరిజ్ఞానం, ముందస్తు కార్యాచరణతో ప్రాణ, ఆస్తి నష్టాలను అత్యల్ప స్థాయికి పరిమితం చేయవచ్చని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వం మరోసారి రుజువు చేసిందని ఆయన కొనియాడారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో ఏర్పాటు చేసిన ఆర్టీజీఎస్ ఈ విపత్తు సమయంలో అత్యంత కీలక పాత్ర పోషించింది. పట్టణాలు, మండలాలే కాకుండా మారుమూల కుగ్రామాల వరకు ప్రతి అంగుళాన్ని నిరంతరం పర్యవేక్షించాం. రాబోయే ముప్పును వివరిస్తూ ప్రజల మొబైల్ ఫోన్లకు లక్షలాది హెచ్చరిక ఎస్ఎంఎస్‌లు పంపాం. 24/7 కంట్రోల్ రూమ్‌లను నిరంతరం నడుపుతూ వ్యవస్థను కదిలించాం. తుఫాన్ తీరం దాటే ముందే అత్యంత ప్రమాదకర ప్రాంతాల నుంచి దాదాపు 84,000 మంది ప్రజలను యుద్ధప్రాతిపదికన సురక్షిత ప్రాంతాలకు తరలించాం. వారి కోసం 290 తుఫాన్ షెల్టర్లను సిద్ధం చేసి వసతులు కల్పించాం. ఇంత భారీ సూపర్ సైక్లోన్ సంభవించినప్పటికీ, ప్రాణనష్టం కేవలం 6 నుంచి 7కి మాత్రమే పరిమితమైందంటే క్షేత్రస్థాయిలో యంత్రాంగం ఏ స్థాయిలో శ్రమించిందో అర్థం చేసుకోవచ్చు. ఒకవైపు జడ్పీటీసీ, ఎంపీటీసీ, మున్సిపల్ ఎన్నికల ప్రచారం జరుగుతున్నప్పటికీ, ఎన్నికల రాజకీయాలను పూర్తిగా పక్కనపెట్టి ప్రభుత్వ యంత్రాంగం మొత్తం తుఫాన్ సహాయక చర్యలపైనే దృష్టి సారించింది. అటు 40 వేల మంది ప్రభుత్వ ఉద్యోగులతో పాటు, కూటమి పార్టీల నేతలను, టీడీపీ కార్యకర్తలను సైతం ముఖ్యమంత్రి నిరంతర టెలికాన్ఫరెన్సుల ద్వారా క్షేత్రస్థాయి సహాయక చర్యల్లో భాగస్వాములను చేశారు. తుఫాన్ ప్రభావం పూర్తిగా తగ్గకముందే ప్రాథమిక నష్ట వివరాలను కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు అందించాం. కేంద్ర బృందాలు త్వరితగతిన క్షేత్రస్థాయి పరిశీలన జరిపి బాధితులకు తగిన పరిహారం, సహాయం అందించేలా ప్రభుత్వం చొరవ చూపింది. తుఫాన్ కారణంగా దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలు, రోడ్లను పునరుద్ధరించడానికి 24 గంటలు కూడా గడవకముందే పక్క రాష్ట్రాలతో సంప్రదింపులు జరిపి విద్యుత్ స్తంభాలను తెప్పించాం. విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్వయంగా రంగంలోకి దిగి క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ప్రజలంతా ఇళ్లలో ఉన్న సమయంలో హోరుగాలి, కుండపోత వర్షం, విపరీతమైన చలిని సైతం లెక్కచేయకుండా తమ ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వహించిన సుమారు 40 వేల మంది ఉద్యోగులు, విద్యుత్ లైన్‌మెన్ల సేవలు అమూల్యమైనవి. గతంలో 'హుదూద్' సమయంలో చంద్రబాబు నాయుడు బస్సులోనే ఉండి నడిపించిన పాలన, 'తిత్లీ' సమయంలో నెలల తరబడి నిలిచి సేవలందించిన స్ఫూర్తితోనే నేడు అధికార యంత్రాంగం పనిచేసింది. ప్రకృతి వైపరీత్యం ఎంత తీవ్రమైనదైనా, సమర్థవంతమైన నాయకత్వం, అంకితభావం ఉన్న ఉద్యోగులు ఉంటే నష్టాన్ని కనిష్ఠ స్థాయికి తగ్గించవచ్చని ఈ సంక్షోభ నివారణ చర్యలతో స్పష్టమైందని విజయకుమార్ పేర్కొన్నారు. ప్రభుత్వ కృషిని, సిబ్బంది త్యాగాలను ప్రజలు గుర్తించి అభినందించాలని ఆయన కోరారు.

నిరాధార ఆరోపణలు సిగ్గుచేటు

'అర్నబ్' తీవ్ర తుఫాన్ విలయం నుంచి రాష్ట్రాన్ని కాపాడేందుకు సీఎం చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వం గత ఐదు రోజులుగా అహర్నిశలు శ్రమించిందని, బాధితులందరినీ ఆదుకునేందుకు ప్రభుత్వం ఉదారంగా భారీ నష్టపరిహారాన్ని ప్రకటించిందని తెలిపారు. ఇంతటి క్లిష్ట పరిస్థితుల్లో సహాయక చర్యలను ప్రజలంతా ప్రశంసిస్తుంటే, వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఆయన పత్రిక నిరాధారమైన ఆరోపణలు చేయడం సిగ్గుచేటని ఆయన మండిపడ్డారు. విపత్తులో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 5 లక్షల ఆర్థిక సాయం. పాక్షికంగా లేదా పూర్తిగా దెబ్బతిన్న ఒక్కో ఇంటికి రూ. 10,000 తక్షణ సాయం. నష్టపోయిన చిన్న దుకాణాలు, హోటళ్లకు ఒక్కొక్కరికి రూ. 10,000 సాయం. పునరావాస శిబిరాల్లో ఉన్న ప్రతి ఒక్కరికీ రూ. 1,000 చొప్పున, ఒక కుటుంబానికి గరిష్టంగా రూ. 3,000 వరకు నగదు సాయం. చిన్న తరహా పరిశ్రమలకు (ఎంఎస్ఎంఈల) నష్ట తీవ్రతను బట్టి ఒక్కో యూనిట్‌కు రూ. 50,000 నుంచి రూ. 1,50,000 వరకు పునరుద్ధరణ సాయం. దెబ్బతిన్న ద్విచక్ర వాహనాలకు రూ. 3,000, ఆటోలకు రూ. 10,000 చొప్పున మరమ్మతు ఖర్చులు. తీరప్రాంత మత్స్యకారుల బోట్లకు రూ. 9,000, వలల మరమ్మతులకు రూ. 5,000 చొప్పున ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం ప్రకటించిందన్నారు.

జగన్ పాలనలో విపత్తు నిర్వహణ శూన్యం..

వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో దాదాపు 16 ప్రకృతి విపత్తులు సంభవిస్తే, ఏనాడైనా ఆయన సాయంత్రం 5 గంటల తర్వాత సమీక్ష చేశారా? అని విజయకుమార్ ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు అర్ధరాత్రి 11 గంటలు, 12 గంటలు, తెల్లవారుజామున 2 గంటల వరకు మేల్కొని క్షేత్రస్థాయి యంత్రాంగాన్ని నడిపిస్తుంటే.. జగన్ కనీసం సచివాలయానికి సరిగ్గా వెళ్లింది లేదన్నారు. రియల్ టైమ్ గవర్నెన్స్ సిస్టమ్ అంటే ఏమిటో, దాని ద్వారా క్షేత్రస్థాయి సమాచారం ఎంత వేగంగా వస్తుందో జగన్మోహన్ రెడ్డికి కనీస అవగాహన కూడా లేదు. ఆయన ఏ రోజూ ఆర్టీజీఎస్ కేంద్రానికి వెళ్లి కూర్చోలేదని, అలాంటి వ్యక్తి ఈరోజు ప్రభుత్వంపై విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. గతంలో తుఫాన్‌లు వచ్చినప్పుడు నాలుగు రోజుల తర్వాత కోనసీమ వెళ్లి, బట్టలకు బురద అంటుకుంటుందేమోనని రోడ్డు పక్కన నిల్చొని చూసి వెళ్లిన చరిత్ర జగన్‌ది కాదా అని ప్రశ్నించారు. దానికి సంబంధించిన దృశ్యాలు ఇప్పటికీ భద్రంగా ఉన్నాయన్నారు. తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చుని ఉండే వ్యక్తికి పొలాల్లోని రైతుల బాధలు, తుఫాన్‌ల తీవ్రత ఎలా తెలుస్తాయని నిలదీశారు. ప్రకృతి వైపరీత్యం సమయంలో రాజకీయాలు చేయడం కూటమి ప్రభుత్వ ఉద్దేశం కాదని, కానీ ఐదు రోజుల పాటు నిద్రాహారాలు మాని పనిచేసిన ఉద్యోగులు, నాయకుల కష్టాన్ని కించపరిచేలా మాట్లాడితే చూస్తూ ఊరుకోబోమని స్పష్టం చేశారు. ఐదేళ్లలో 16 విపత్తులు వచ్చినప్పుడు జగన్ ప్రభుత్వం బాధితులకు ఏం చేసిందో, నేడు కూటమి ప్రభుత్వం బాధితులకు ఏ విధంగా అండగా నిలుస్తోందో ప్రజలు స్పష్టంగా గమనిస్తున్నారని విజయకుమార్ పేర్కొన్నారు.

వైసీపీది పిడికెడు విదిలింపుల పాలన

ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ప్రజలను గుండెలకు హత్తుకుని నిలబడే సంస్కృతి చంద్రబాబు గారి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వానిదని, కష్టకాలంలో విదిలించే అరకొర సాయంతో బాధితులను అవమానించిన చరిత్ర వైఎస్సార్సీపీ ప్రభుత్వానిదని ధ్వజమెత్తారు. నష్టపరిహారం చెల్లింపుల్లో తమ ప్రభుత్వానికి, గత వైఎస్సార్సీపీ ప్రభుత్వానికి ఉన్న నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడాను ఆయన అధికారిక గణాంకాలతో సహా బయటపెట్టారు. కూటమి ప్రభుత్వం హెక్టారుకు ఏకంగా రూ. 25,000 ఇస్తుంటే.. గతంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వం గోదావరి వరదల సమయంలో రైతులకు ఇచ్చింది కేవలం రూ. 15,000 మాత్రమే. వరదలు, తుఫానుల వల్ల ఇళ్లల్లోకి నీరు చేరి సర్వం కోల్పోయిన కుటుంబాలకు కూటమి ప్రభుత్వం బుడమేరు వరదల్లో రూ. 15,000, తుఫాన్‌ల్లో రూ. 10,000 చొప్పున అందజేసింది. అదే వైసీపీ పాలనలో చాలామందికి కేవలం రూ. 2,000, మహా అయితే కొద్దిమందికి రూ. 4,000 మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నారు. విపత్తు వల్ల పనులు లేక ఇబ్బందిపడే కుటుంబాలకు కూటమి ప్రభుత్వం 25 కేజీల బియ్యం, ఒక లీటర్ పామాయిల్, కిలో కందిపప్పు, మ్యాగీ సహా 6 రకాల నాణ్యమైన సరుకులను పంపిణీ చేసింది. కానీ గత ప్రభుత్వంలో బాధితులకు కేవలం 5 కేజీల బియ్యం, 50 గ్రాముల కందిపప్పు, 4 బంగాళదుంపలు, 4 టమాటాలు విదిలించారు. ఆ 50 గ్రాముల పప్పుతో నీళ్ల సాంబారు కూడా తయారు చేసుకోలేమని ప్రజలే నవ్వుకున్నారు. వరదలు, తుఫాన్‌ల్లో దెబ్బతిన్న చిన్న పరిశ్రమలకు కూటమి ప్రభుత్వం రూ. 50,000 నుంచి రూ. 1.50 లక్షల వరకు అండగా నిలబడితే.. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం వారికి ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా సున్నా చుట్టింది. మగ్గాలు నీట మునిగి ఉపాధి కోల్పోయిన చేనేత కార్మికులకు కూటమి ప్రభుత్వం రూ. 25,000 సాయం అందిస్తే.. వైకాపా ఇచ్చింది కేవలం రూ. 10,000 మాత్రమే. జీవనోపాధి కోల్పోయిన తోపుడు బండ్ల వ్యాపారులకు రిపేర్లతో సంబంధం లేకుండా నేరుగా సరికొత్త తోపుడు బండ్లనే కూటమి ప్రభుత్వం అందజేసింది. గత ప్రభుత్వం అసలు వారి గోడును పట్టించుకున్న పాపాన పోలేదు. వరదల్లో పాడైపోయిన ఆటోలకు రూ. 10,000, ద్విచక్ర వాహనాలకు రూ. 3,000 చొప్పున కూటమి ప్రభుత్వం మరమ్మతు ఖర్చులు ఇస్తుంటే.. వైఎస్సార్సీపీ హయాంలో నయాపైసా ఇవ్వలేదు. చనిపోయిన ఒక్కో పాడి గేదెకు కూటమి ప్రభుత్వం రూ. 50,000 పరిహారం ఇస్తుంటే.. గతంలో ఇచ్చింది రూ. 30,000 మాత్రమే. అలాగే గొర్రెలు, మేకలకు కూటమి ప్రభుత్వం రూ. 7,000 ఇస్తే, వైకాపా ప్రభుత్వం 60 శాతం కోత పెట్టి కేవలం రూ. 3,000 ఇచ్చింది. దెబ్బతిన్న పశువుల పాకలకు కూటమి ప్రభుత్వం రూ. 5,000 ఇస్తుంటే, గతంలో కేవలం రూ. 2,000 విదిలించారు. గత ప్రభుత్వంలా రోజులు, వారాల తరబడి కాలయాపన చేయకుండా, తుఫాను తగ్గిన మరుసటి రోజే ప్రభుత్వం పూర్తి పరిహారాన్ని ప్రకటించింది. క్షేత్రస్థాయిలో నష్టాల అంచనా (అసెస్మెంట్) వేగంగా జరుగుతోంది. కేవలం కొన్ని రోజుల్లోనే బాధితులందరికీ నష్టపరిహారం చెల్లిస్తాం. రోడ్లు, విద్యుత్, తాగునీటి సరఫరాను 24 గంటల్లోగా పునరుద్ధరించాలని 20 వేల మందికి పైగా ఉద్యోగులు నిరంతరం శ్రమిస్తున్నారు. గతంలో హుదూద్ తుఫానులో దెబ్బతిన్న వైజాగ్‌ను 15 రోజుల్లో సాధారణ స్థితికి తెచ్చామని, బుడమేరు వరదల్లో చిక్కుకున్న విజయవాడను కొద్ది రోజుల్లోనే తిరిగి సాధారణ స్థితికి తెచ్చామని గుర్తుచేశారు. అదే రీతిన కోనసీమ, ఉమ్మడి గోదావరి, అనకాపల్లి, విశాఖపట్నం దాకా తుఫాన్ ప్రభావానికి గురైన ప్రాంతాలన్నింటినీ అత్యంత వేగంగా పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. గతంలో జగన్మోహన్ రెడ్డిలా వారం రోజుల తర్వాత ఫొటోల కోసం వెళ్లకుండా.. తుఫాన్ తగ్గిన వెంటనే, రోడ్లు తెగిపోయి కమ్యూనికేషన్ సిగ్నల్స్ కూడా సరిగ్గా లేని క్లిష్టమైన ప్రాంతాల్లో బాధితులను పరామర్శించడానికి, పరిస్థితిని స్వయంగా పర్యవేక్షించడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నేరుగా క్షేత్రస్థాయి పర్యటనకు బయలుదేరారని స్పష్టం చేశారు. బాధితులకు చివరి రూపాయి అందే వరకు న్యాయం చేయడమే కూటమి ప్రభుత్వ కర్తవ్యమని విజయకుమార్ పేర్కొన్నారు.

ఒక్క రైతుకూ అన్యాయం జరగకూడదు

- సమగ్రంగా పంట నష్టాల అంచనా
- ప్రతి పొలాన్ని పరిశీలించి రైతుకు భరోసా కల్పించాలి
- నష్టాల అంచనాతో పాటు పంటల రక్షణకు అత్యధిక ప్రాధాన్యం
- పంట నష్టాన్ని తగ్గించేందుకు శాస్త్రవేత్తలు క్షేత్రస్థాయికి వెళ్లాలి
- వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులకు మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశాలు

అమరావతి (చైతన్యరథం): అర్నబ్ తుఫాన్ నష్టాల అంచనాలో రైతులెవరికీ అన్యాయం జరగరాదని అధికారులకు రాష్ట్ర వ్యవసాయ, అనుబంధ శాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. తుఫాన్ కారణంగా రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక, మత్స్య శాఖలకు సంభవించిన నష్టాలపై గురువారం స్పెషల్ చీఫ్ సెక్రటరీ, నాలుగు శాఖల కమిషనర్లు, డైరెక్టర్లతో సమీక్ష నిర్వహించిన మంత్రి అచ్చెన్నాయుడు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఒక్క రైతుకూ అన్యాయం జరగకుండా సమగ్ర నష్టాల అంచనా చేపట్టడంతో పాటు తక్షణ చర్యల ద్వారా పంటలను కాపాడేందుకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని 16 జిల్లాల పరిధిలో 291 మండలాలు, 7,613 గ్రామాల్లో 5,42,003 మంది రైతులకు చెందిన 3,51,962.60 హెక్టార్లలో పంటలు నీటమునిగాయి. ఇందులో వరి పంట 3,45,582.60 హెక్టార్లలో ప్రభావితమైంది. 15 జిల్లాల్లోని 215 మండలాలు, 1,218 గ్రామాల్లో 77,431 మంది రైతులకు చెందిన 22,457.75 హెక్టార్ల ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి. ఎస్‌డీఆర్ఎఫ్ నిబంధనల ప్రకారం ప్రాథమిక ఇన్‌పుట్ సబ్సిడీ అంచనా రూ.99.23 కోట్లుగా నమోదైంది. 12 జిల్లాల్లో 46 ఆవులు, గేదెలు, 63 గొర్రెలు, మేకలు, 32 దూడలు, 7,656 కోళ్ళు మృతి చెందాయి. మరో 140 పశువుల షెడ్లు దెబ్బతిన్నాయి. ప్రాథమిక ఆర్థిక సహాయం అంచనా రూ.50.38 లక్షలుగా నిర్ధారించారు. 9 జిల్లాల్లో 1,884 పడవలు, 3,224 వలలు దెబ్బతినగా, 11,483.39 ఎకరాల ఆక్వా సాగు ప్రభావితమైంది. 61 చెరువులకు నష్టం వాటిల్లింది. మొత్తం ప్రాథమిక నష్టాన్ని రూ.176.82 కోట్లుగా అంచనా వేశారు.

పకడ్బందీగా నష్టాల నమోదు

ఈ నెల 30 నుంచి నాలుగు శాఖల సిబ్బంది పూర్తిస్థాయిలో క్షేత్రస్థాయిలో పనిచేయాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. ప్రతి రైతును సంప్రదించి, ప్రతి పొలాన్ని పరిశీలించి పంట విస్తీర్ణం, నష్టం తీవ్రతను కచ్చితంగా నమోదు చేయాలని స్పష్టం చేశారు. ఏ ఒక్క రైతు వివరాలు మిస్ కాకుండా, నష్టాన్ని పాక్షికంగా నమోదు చేసే పొరపాట్లకు తావులేకుండా నాణ్యమైన ఎన్యూమరేషన్ చేపట్టాలని సూచించారు. నష్టాల నమోదుకే పరిమితం కాకుండా మరింత పంట నష్టం జరగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని మంత్రి నిర్దేశించారు. ముఖ్యంగా రాబోయే రెండు మూడు రోజులు అత్యంత కీలకమని, పొలాల్లో నిలిచిన నీటిని తొలగించడం, పంటలకు అవసరమైన మందులు, పోషకాలు అందించడం, శాస్త్రీయ పునరుద్ధరణ చర్యలు చేపట్టడం ద్వారా సాధ్యమైనంత మేర పంటలను కాపాడాలని ఆదేశించారు.

శాస్త్రవేత్తలు క్షేత్రస్థాయికి వెళ్లాలి

నాలుగు వ్యవసాయ, అనుబంధ విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్లు తమ పరిధిలోని ప్రొఫెసర్లు, శాస్త్రవేత్తలందరికీ ప్రభావిత ప్రాంతాలవారీగా ప్రత్యేక బాధ్యతలు కేటాయించాలని మంత్రి సూచించారు. ప్రతి శాస్త్రవేత్త స్వయంగా రైతులను కలిసి పంటల పరిస్థితిని పరిశీలించి, నష్టాన్ని తగ్గించేందుకు అవసరమైన శాస్త్రీయ సలహాలు, నివారణ చర్యలను సూచించాలని స్పష్టం చేశారు. ప్రతి ప్రొఫెసర్, శాస్త్రవేత్తకు ప్రాంతాల వారీగా ప్రత్యేక జాబ్ చార్ట్ రూపొందించాలని ఆదేశించారు. ప్రతిరోజూ సందర్శించిన గ్రామాలు, పరిశీలించిన పంటలు, కలిసిన రైతుల సంఖ్య, సలహాలు అందించిన పంట విస్తీర్ణం, సూచించిన నివారణ చర్యలతో కూడిన నివేదికలను సంబంధిత వైస్ ఛాన్సలర్లకు సమర్పించాలన్నారు. క్షేత్రస్థాయి పనితీరుపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని స్పష్టం చేశారు.

సెల్ఫ్ ఎన్యూమరేషన్ వివరాలను సరిచూడాలి

ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన సెల్ఫ్ ఎన్యూమరేషన్ యాప్ ద్వారా రైతులు నమోదు చేసిన వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని మంత్రి సూచించారు. వాస్తవ పంట విస్తీర్ణం, నష్టం తీవ్రత ఆధారంగా కచ్చితమైన నివేదికలు రూపొందించడంతో పాటు రైతుల నుంచి అందే ప్రతి ఫిర్యాదును పరిష్కరించాలని ఆదేశించారు. నాలుగు శాఖల క్షేత్రస్థాయి సిబ్బంది సెలవులను రద్దు చేయాలని, అత్యవసర వైద్య కారణాలు వంటి అనివార్య పరిస్థితుల్లో మాత్రమే అనుమతించాలని మంత్రి ఆదేశించారు. ఎన్యూమరేషన్ ప్రక్రియలో జాప్యం జరగకుండా సిబ్బంది కొరత ఉన్న ప్రాంతాలకు తుఫాన్ ప్రభావం లేని ప్రాంతాల నుంచి అదనపు సిబ్బందిని తక్షణమే నియమించాలని సూచించారు.

నేడు జిల్లా కలెక్టర్లతో ప్రత్యేక సమీక్ష

నష్టాల అంచనాలో జాప్యం, సిబ్బంది కొరత, ఇతర సమస్యలు ఎదురవుతున్న జిల్లాలను గుర్తించి ప్రత్యేక నివేదిక సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం సంబంధిత జిల్లా కలెక్టర్లతో ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి రైతుకూ న్యాయం జరగాలి. ప్రతి పొలాన్ని పరిశీలించి సమగ్ర నష్టాల అంచనా వేయాలి. అదే సమయంలో పంటలను కాపాడేందుకు అందుబాటులో ఉన్న ప్రతి అవకాశాన్ని వినియోగించుకోవాలి. అధికారులు, శాస్త్రవేత్తలు సమన్వయంతో పనిచేసి రైతులకు క్షేత్రస్థాయిలో భరోసా కల్పించాలి. నష్టాన్ని అంచనా వేయడంతో పాటు నష్టాన్ని తగ్గించడంపైనా సమాన ప్రాధాన్యం ఇవ్వాలి అని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

వైసీపీకి ఓటు.. అరాచకానికి చోటు

- ప్రజల కోసం పనిచేసే నాయకులకి అండగా నిలవాలి
- ట్రిపుల్ ఇంజన్ వేగంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించుకుందాం
- ప్రజలు విజ్ఞతతో ఆలోచించి స్థానిక ఎన్నికల్లో ఓటువేయాలి
- ఉమ్మడి పాత్రికేయ సమావేశంలో మచిలీపట్నం కూటమి నేతల పిలుపు

మచిలీపట్నం (చైతన్యరథం): రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేది ఎవరో.. నాశనం చేసేది ఎవరో గుర్తించి 2024 ఎన్నికల్లో కూటమికి ప్రజలు పట్టం కట్టారు...అదే స్ఫూర్తిని ఇప్పుడు స్థానిక ఎన్నికల్లోనూ చూపించాలని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు. మచిలీపట్నం టీడీపీ కార్యాలయంలో గురువారం కూటమి నేతలు ఉమ్మడిగా నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. మంచి చేసే అభ్యర్థులను, మంచి వాళ్లను గెలిపించుకున్నప్పుడే రాష్ట్రానికి మన నియోజకవర్గానికి మంచి జరుగుతుందన్నారు. ఐదేళ్ల వైసీపీ అరాచక పాలనను రాష్ట్ర ప్రజలంతా చూశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతిపక్షాలను కనీసం నామినేషన్లు కూడా వేయనీయకుండా అడ్డుకున్నారు. ప్రత్యర్థులపై దాడులకు తెగబడ్డారు. నామినేషన్ పత్రాలను బలవంతంగా లాక్కుని చించేశారు. వారి అరాచకాలను చూసి ప్రజలు కూటమికి 2024 ఎన్నికల్లో పట్టం కట్టారన్నారు.

ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ఇచ్చిన ప్రతి హామీని అమలు చేశాం. సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశాం. గతంలో ఎన్నడూ లేనివిధంగా మచిలీపట్నంలో అభివృద్ధి చేస్తున్నాము. ప్రధానంగా తాగునీరు, రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థ బలోపేతం చేస్తున్నాం. త్వరలోనే మచిలీపట్నం పోర్టు పూర్తి చేయబోతున్నాం. పోర్ట్ సిటీగా మచిలీపట్నం అభివృద్ధిని వేగంగా ముందుకు తీసుకెళ్తాం. ఫిషింగ్ హార్బర్, మెడికల్ కాలేజ్ పనులు వేగంగా జరుగుతున్నాయి. తాజాగా మంగినపూడి సముద్ర తీరాన్ని ప్రపంచ పర్యాటక ప్రాంతంగా మారుస్తున్నాము. గత ఏడాది బీచ్ ఫెస్టివల్ నిర్వహించాము. ఇప్పుడు మహాగణపతి ఉత్సవాల నిర్వహణతో దేశస్థాయిలో మంగినపూడి తేరానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చాం. ఇదే స్ఫూర్తితో మచిలీపట్నంలో మరింతగా పర్యాటకాన్ని అభివృద్ధి చేస్తామన్నారు.

ఇప్పుడు వరకు డబల్ ఇంజన్ సర్కార్ నడుస్తోంది. స్థానిక ఎన్నికల్లో విజయంతో ట్రిపుల్ ఇంజన్ వేగాన్ని అందుకుంటాం. మెగా డీఎస్సీ ద్వారా 16 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చాం. త్వరలో విశాఖ కేంద్రంగా పెట్టుబడిదారుల సదస్సు నిర్వహించబోతున్నాం. ఇప్పటి వరకు 22 లక్షల కోట్ల పెట్టుబడులు ఏపీకి రాగా 70% గ్రౌండ్ అయ్యాయి. కూటమి పాలనలో రాష్ట్రానికి పెట్టుబడులు భారీగా వస్తున్నాయి. పరిశ్రమలు ఏర్పాటు అవుతున్నాయి. గత వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల అరాచకంతో రాష్ట్రంలో పెట్టుబడి అంటేనే భయపడే పరిస్థితి నెలకొంది. వైట్ కాలర్ ఉద్యోగాలు కూటమి ప్రభుత్వ నినాదం అయితే.. చొక్కా మడత పెట్టి రప్పా రప్పా నరుకుతామని బెదిరించడం వైసీపీ సంస్కృతి. గతంలో రాష్ట్రంలో బూతులు, దాడులు, అరాచకాలు రాజ్యమేలుతే.. నేడు అభివృద్ధి, ఉద్యోగాలు, సంక్షేమం రాజ్యమేలుతోంది. నిన్నటికి నిన్న ఏపీని అర్నబ్ తుఫాన్ అతలాకుతలం చేస్తే 24 గంటల్లోనే విద్యుత్ వ్యవస్థ మొత్తాన్ని పునరుద్ధరించాం. 24 గంటల్లోనే నష్టపరిహారం ప్రకటించాం. దెబ్బతిన్న పంటల నష్టాన్ని అంచనా వేస్తున్నాం. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే నాయకుడు ప్రభుత్వం కావాలో.. అరాచకాలు చేసే గుండాలు కావాలో రాష్ట్ర ప్రజలు విజ్ఞతతో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని మంత్రి కొల్లు రవీంద్ర విన్నవించారు.

టీడీపీ జిల్లా అధ్యక్షుడు వీరంకి వెంకట గురుమూర్తి మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో చెప్పాం.. గత రెండున్నర సంవత్సరాలుగా చెప్పిందే చేస్తున్నాం.. చెప్పిన ప్రతి మాటను తూచా తప్పకుండా అమలు చేస్తామని హామీ ఇస్తున్నామన్నారు. ఏకంగా స్థానిక సంస్థల వ్యవస్థనే నాశనం చేయాలని వైసీపీ నేతలు ప్రయత్నిస్తున్నారు. 2014-19 మధ్య రాష్ట్రంలో 25వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు నిర్మించాం. జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో నిర్మించింది కేవలం ఎనిమిది వందల కిలోమీటర్లు మాత్రమే. కేంద్రం నుండి వచ్చిన నిధులను సైతం దారి మళ్లించి రాష్ట్రాన్ని దగా చేశాడు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చాక దాదాపు పదివేల కిలోమీటర్ల సీసీ రోడ్లు నిర్మించాం. మరో పదివేల కిలోమీటర్ల రోడ్లు వివిధ దశల్లో ఉన్నాయి. జల్ జీవన్ మిషన్ ద్వారా రాష్ట్రంలో ప్రతి ఇంటికి మంచినీటి కుళాయి ఏర్పాటు చేస్తున్నాం. అభివృద్ధి, సంక్షేమాన్ని నిబద్ధతతో పాటిస్తున్నాం. మాయ మాటలు చెప్పి మోసం చేయాలని చూస్తున్న జగన్ రెడ్డి విషపు ప్రచార వలలో ప్రజలు చిక్కుకోవద్దు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే కూటమి ప్రభుత్వ ఏకైక లక్ష్యమని గురుమూర్తి పేర్కొన్నారు.

డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ మాట్లాడుతూ.. రాష్ట్రంలో గొడ్డలి పార్టీ పని అయిపోయిందన్నారు. ఎన్ని ఆరోపణలు చేసినా, ఎన్ని అరాచకాలకు పాల్పడదామని ప్రయత్నించినా సహించేందుకు ప్రజలు సిద్ధంగా లేరు. సూపర్ సిక్స్ హామీలన్నీ సూపర్ హిట్ చేసాం. అభివృద్ధిని చేసి చూపిస్తున్నాం. అర్నబ్ తుఫాన్ రాష్ట్రాన్ని వణికించినప్పటికీ ఎక్కడ ఎలాంటి ప్రాణ నష్టం లేకుండా చేయడం సీఎం చంద్రబాబు పరిపాలనా దక్షతకు నిదర్శనం. రాత్రింబవళ్లు సమీక్షించి అధికారులను అప్రమత్తం చేయడం ఆయన పనితీరుకు అద్దం పడుతుంది. ప్రజల కోసం పనిచేసేందుకు మేము ఉంటే.. గొడ్డలి పార్టీ మాత్రం ప్రజల్ని నరుకుతాం, చంపుతాం, రప్పా రప్పా అంటూ రాక్షస సంస్కృతిని చాటుకుంటోంది. ఇప్పటికైనా ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని బండి రామకృష్ణ పిలుపునిచ్చారు.

సీనియర్ నాయకుడు బూరగడ్డ వేదవ్యాస్ మాట్లాడుతూ..స్థానిక ఎన్నికలను వీలైనంత త్వరగా నిర్వహించి కేంద్రం నుండి వచ్చే 16వ ఆర్థిక సంఘం నిధులు సాధించుకోవాలని ప్రభుత్వం కృత నిశ్చయంతో పనిచేస్తోందన్నారు. కానీ గొడ్డలిపార్టీ మాత్రం ఎన్నికలను అడ్డుకోవాలని కుట్రలు చేస్తోంది. గొడ్డలి పార్టీ ఎన్ని రకాల కుతంత్రాలకు పాల్పడిన అభివృద్ధి విషయంలో ప్రభుత్వం వెనక్కి తగ్గబోదు. ప్రజలు వైసీపీకి ఓటు వేసే పరిస్థితి లేదని స్పష్టం చేశారు.

టీడీపీ సీనియర్ నాయకులు కొనకళ్ల జగన్నాథ రావు మాట్లాడుతూ.. బందరులో ఐదేళ్ల వైసీపీ పరిపాలనను.. గత రెండు సంవత్సరాల కూటమి ప్రభుత్వ పాలనను చూసి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వ గొప్పదనం స్పష్టంగా కనిపిస్తోంది. జగన్ రెడ్డి గొడ్డలి పార్టీ నాయకు ఎన్ని వేషాలు వేసినా ప్రయోజనం శూన్యం అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మేయర్ అభ్యర్థి అబ్దుల్ అబీదా, ఇతర కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఆడలేక మద్దెల ఓడు అన్నట్లుగా జగన్ తీరు

- **స్థానిక ఎన్నికల్లో ఓటమి భయంతో కుంటిసాకులు**
- **మొదటినుంచీ అబద్ధాలనే నమ్ముకున్న గొడ్డలిపార్టీ అధినేత**
- **వైసీపీ హయాంలో జరిగిన అరాచకాలను జనం మర్చిపోలేదు**
- **నేడు కూటమి పాలనలో స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు**
- **అయినా సొంత మీడియాలో నిస్సిగ్గుగా అసత్య కథనాలు**
- **మాజీ ఎమ్మెల్సీ పర్చూరి అశోక్‌బాబు**

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ముగిసిందని, ఇక అసలైన ఎన్నికల సమరం మొదలైందని మాజీ ఎమ్మెల్సీ పర్చూరి అశోక్ బాబు స్పష్టం చేశారు. అభివృద్ధి, సంక్షేమం సమ ప్రాధాన్యతలుగా సాగుతున్న టీడీపీ, బీజేపీ, జనసేన కూటమిని గెలిపిస్తే రాష్ట్రానికి జరరిగే మేలును తెలియజేస్తూ, రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన వైసీపీని ఎందుకు చిత్తుగా ఓడించాలి అనే ప్రధాన అజెండాతో తాము ప్రజల్లోకి వెళ్తున్నామని తెలిపారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జగన్ రెడ్డి మొదట్నుంచీ అబద్ధాలనే నమ్ముకున్నారని ధ్వజమెత్తారు. తెలుగుదేశం పార్టీపై బురదజల్లుతూ మాట్లాడటం తప్ప, ప్రజల్లోకి వచ్చి ఓట్లు అడిగే ధైర్యం లేక ఎన్నికల ప్రచారం నుంచి మొహం చాటేశారు. మన పెద్దలు ఊరికే సామెతలు చెప్పలేదు. 'ఆడలేక మద్దెల ఓడు' అన్న సామెత అక్షరాలా జగన్ రెడ్డి తీరుకు నప్పుతుంది. ఎన్నికల్లో ప్రజలు తనను ఎలాగూ గెలవనివ్వరని అర్థమై, సాకులు వెతుక్కుంటూ కాలం గడుపుతున్నారు. రాష్ట్రంలో తమను నామినేషన్లు కూడా వేయనివ్వడం లేదంటూ సుప్రీంకోర్టుకు వెళ్లి జగన్ రెడ్డి గగ్గోలు పెట్టారు. ఆ డ్రామాలతో రెండు రోజుల గడువు తెచ్చుకున్నారు. తీరా సుప్రీంకోర్టు వాస్తవ నివేదిక అడిగితే అసలు నిజాలు బయటపడ్డాయి. ఎంపీటీసీ స్థానాలకు టీడీపీ 19,760 నామినేషన్లు వేస్తే, వైసీపీ తరపున 17,726 నామినేషన్లు పడ్డాయి. ఇక జడ్పీటీసీలకు టీడీపీ 1,693 వేస్తే, వైసీపీ 1,445 నామినేషన్లు వేసింది. ఇన్ని వేల నామినేషన్లు వేసి ఇంకా అరాచకం అని ఏడుస్తారా? మీరు అన్ని నామినేషన్లు వేసుకున్నాక ఇంకా మీ బాధేంటి? కోర్టుల సమయాన్ని ఎందుకు వృథా చేస్తున్నారని వైసీపీ తీరుపై సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. పిటిషన్‌ను కొట్టివేయడమే కాకుండా, హైకోర్టుకు వెళ్లి కూడా సమయం వృథా చేయొద్దని మొట్టికాయలు వేసింది. ఏమైనా ఉంటే ఎన్నికల తర్వాత ఎలక్షన్ పిటిషన్ వేసుకోవాలని తేల్చి చెప్పింది. కోర్టులను సైతం తప్పుదోవ పట్టించి రాజకీయ లబ్ధి పొందాలని చూడటంలో జగన్మోహన్ రెడ్డి దిట్ట అని ఈ ఉదంతంతో మరోసారి రుజువైందని అశోక్ బాబు విమర్శించారు.

మానసిక సమతుల్యత కోల్పోయిన జగన్ రెడ్డి

ఒక పచ్చి అబద్ధాన్ని పదే పదే నిజంలా ప్రచారం చేయడంలో జగన్మోహన్ రెడ్డి దిట్ట అని, తన సొంత వైఫల్యాలు, కుట్రలను ఎదుటివారిపై రుద్దడం ఆయన నైజమని అశోక్ బాబు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. జగన్ మాట్లాడే మాటలు చూస్తుంటే ఆయన పూర్తిగా మానసిక సమతుల్యత కోల్పోయి మాట్లాడుతున్నట్లుగా కనిపిస్తోందని విమర్శించారు. జగన్‌ను గాఢ నిద్రలో లేపి వివేకానంద రెడ్డిని ఎవరు చంపారని అడిగినా ఏమాత్రం తడుముకోకుండా 'చంద్రబాబు నాయుడే' అంటాడు. హత్య కేసులో అసలు ముద్దాయిలు ఎవరనేది సీబీఐ విచారణ ద్వారా ప్రపంచం మొత్తానికి స్పష్టమైంది. అయినా సరే సిగ్గులేకుండా అదే అబద్ధాన్ని పదే పదే ప్రచారం చేస్తాడు. జగన్ ఒక అబద్ధం చెబితే అది నిజమో కాదో తేల్చుకోవడానికి సొంత పార్టీ నాయకులకే ఆరు నెలలు పడుతుందని వాళ్లే స్వయంగా చెప్పుకుంటారు. తమ సొంత పత్రికలో పేజీల నిండా పాత ఫోటోలు, ఎక్కడెక్కడివో తగలబడిన కార్లు, గాయపడ్డ వ్యక్తుల చిత్రాలు వేసి 'దశ కుట్రలు, దండయాత్రలు' అంటూ గగ్గోలు పెడుతున్నారు. ఆ ఫోటోలు ఎక్కడివి? ఎప్పుడు జరిగినవి? మన రాష్ట్రానికి సంబంధించినవా.. కాదా? అనే ప్రాథమిక స్పృహ కూడా లేకుండా ప్రచారం చేస్తున్నారు. జగన్ చేసే కుట్రలను ఎదుటివాళ్ల మీద నెట్టడంలో ఆయనకు ఆయనే సాటి. ఎన్నికలు ఆపాలని హైకోర్టులో 16 కేసులు వేస్తే ఒక్కటి కూడా నిలబడలేదు. అబద్ధాలతో న్యాయస్థానాలను సైతం మోసం చేయాలని జగన్ చూశారు. గత 2021 స్థానిక సంస్థల ఎన్నికల్లో వైకాపా చేసిన అరాచకాలు ప్రజలు ఇంకా మర్చిపోలేదు. మాచర్లలో టీడీపీ నేతలు బొండా ఉమా, బుద్ధా వెంకన్నలపై కిషోర్ అనే గూండా చేసిన హత్యాయత్నం దాడిని ప్రపంచం మొత్తం చూసింది. నెల్లూరు, కృష్ణా జిల్లాల్లో టీడీపీ కార్యాలయాలను తగలబెట్టారు, కార్యకర్తలను హత్య చేశారు, అనంతపురంలో దానిమ్మ తోటలు, విజయనగరంలో కొబ్బరి తోటలు నరికేశారు, రైతుల పశువులు, ట్రాక్టర్లను ఎత్తుకెళ్లారు. ఆ భయానక వాతావరణం వల్లే 23 మంది ఎమ్మెల్యేలున్న టీడీపీకి 659 జడ్పీటీసీల్లో కేవలం 9 సీట్లు, 9 వేలకు పైగా ఎంపీటీసీల్లో కేవలం 900 సీట్లు మాత్రమే వచ్చాయి. అది ఎన్నిక కాదు, జగన్ సాగించిన అరాచకకాండ. పులివెందులకు వచ్చి పడుకుంటా, బూత్‌కి వెళ్లి ఓటేస్తా అని జగన్ విడ్డూరంగా మాట్లాడుతున్నారు. పులివెందుల మీ సొంత ఊరు, అక్కడికి వెళ్లి ఓటేయడం ఏమైనా విచిత్రమా? 2024 ఎన్నికల్లో కూడా అక్కడికే వెళ్లి వేశారు కదా! ఇలాంటి ప్రగల్భాలు పలికితే నమ్మడానికి ప్రజలు వెర్రివాళ్లు కాదు. దేశ రాష్ట్రపతి అయినా బూత్‌కు వెళ్లే ఓటు వేయాలి. అలాంటిది దీనికి కూడా గొప్పలు చెప్పుకుంటున్నారంటే ఆయన మైండ్ బ్యాలెన్స్ ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఐదేళ్ల పాలనలో రోడ్లు వేయలేదు, అభివృద్ధి లేదు, కల్తీ మద్యంతో వేల కుటుంబాలను నాశనం చేశారు. ఆ పాపాలే అసెంబ్లీలో 11 సీట్లకు పరిమితం చేశాయి. ఇప్పుడు యుద్ధం చేయండి, తొడలు కొట్టండి అంటే జగన్ వెనుక నడవడానికి క్షేత్రస్థాయిలో వైసీపీ క్యాడర్ కూడా సిద్ధంగా లేదని అశోక్ బాబు ఎద్దేవా చేశారు.

మహిళా సంక్షేమంపై మాట్లాడటం హాస్యాస్పదం

కూటమి ప్రభుత్వం సాధిస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక జగన్మోహన్ రెడ్డి రోజుకో డ్రామా ఆడుతున్నారని, ఆయన సాగించిన అరాచక పాలన వల్ల ప్రస్తుతం క్షేత్రస్థాయిలో వైసీపీ నేతలెవరూ ప్రచారానికి కూడా ముందుకు రావడం లేదని అశోక్ బాబు స్పష్టం చేశారు. 'కుక్కకాటుకు చెప్పుదెబ్బ' అన్న రీతిలో వైకాపాకు ప్రజలు, స్వయానా ఆ పార్టీ క్యాడర్ ద్వారానే బుద్ధి చెబుతున్నారన్నారు. కూటమిలో చిన్న చిన్న సర్దుబాట్లతో కేవలం ఏడెనిమిది స్థానాల్లో తప్ప మిగిలిన అన్ని చోట్లా ఉమ్మడి అభ్యర్థులు ఏకాభిప్రాయంతో బరిలో ఉన్నారు. కానీ వైసీపీ పరిస్థితి చూస్తే.. గ్రామాల్లో, మున్సిపాలిటీల్లో నామినేషన్లు వేసిన ఆ పార్టీ అభ్యర్థులు కూడా ఓట్లు అడగటానికి బయటకు రావడం లేదు, దండాలు పెట్టి పక్కకు తప్పుకుంటున్నారు. అసెంబ్లీలో ఓడిపోయిన కొందరు మాజీలు, 2029లో ఏదో అధికారంలోకి వచ్చేస్తామని పగటికలలు కనే కొద్దిమంది మాత్రమే మొహం చెల్లక ప్రచారంలో తిరుగుతున్నారు. మొన్నటికి మొన్న మీడియాలో రెండు గంటల 48 నిమిషాల పాటు జగన్ మాట్లాడిన తీరు చూస్తే.. ప్రవచనాలు చెప్పే చాగంటి కోటేశ్వరరావు కూడా జగన్ దగ్గరకు వచ్చి నీతి పాఠాలు నేర్చుకోవాలేమో అన్నంత విడ్డూరంగా ఉంది. రాష్ట్రంలో ఎన్నడూ లేనంతగా అరాచకాలు, హత్యలు, దౌర్జన్యాలు చేసి తానేదో మహా అహింసావాదిలా నంగనాచి కబుర్లు చెబుతున్నారు. 2021లో వైసీపీ చేసిన వందలాది దారుణాలతో పోలిస్తే, ఇవ్వాళ ఎక్కడైనా పాత కక్షలతో స్థానికంగా చెదురుమదురుగా జరిగినవి ఐదు శాతం కూడా లేవు. ఇది స్వయంగా పోలీసు రికార్డులే చెబుతున్నాయి. 2021 ఎన్నికల్లో వైసీపీ సాగించిన నెత్తుటి చరిత్రను తేదీలు, ఆధారాలతో సహా త్వరలోనే వీడియో డాక్యుమెంటరీ రూపంలో తెలుగుదేశం పార్టీ ప్రజల ముందు ఉంచబోతోంది. తంబళ్లపల్లెలో చేసిన దారుణాలు, అనంతపురంలో అభ్యర్థి నామినేషన్ వేస్తే తోటలు నరికేసిన వైనం, విజయనగరంలో కొబ్బరి తోటల ధ్వంసం.. ఇలా ప్రతి రికార్డు మా దగ్గర ఉంది. గొడవలు జరగకూడదని పోలీసులు నిర్దిష్ట సమయం కేటాయించి నామినేషన్ వేయమన్నా వినకుండా, కావాలని టీడీపీ అభ్యర్థులు వేసే రోజునే వచ్చి కార్లు తగలబెట్టి, జీపులతో ప్రజలను తొక్కిచ్చి వీరంగం సృష్టించింది వైకాపా కాదా? చివరకు తప్పుడు ఫొటోలతో సుప్రీంకోర్టుకు వెళ్తే.. ఎన్నికల సంఘం జిల్లాల వారీగా ఇచ్చిన నివేదిక చూసి కోర్టు మొట్టికాయలు వేసి పిటిషన్ కొట్టేసింది. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని గతంలో చంద్రబాబు చూస్తే కోర్టుల్లో కేసులు వేయించి ఆ రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గించి బీసీల పొట్టకొట్టింది నువ్వు కాదా జగన్ రెడ్డి? ఈరోజు కూటమి ప్రభుత్వం బీసీ జనాభా ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో పార్టీ పరంగా 50 శాతం వరకు సీట్లు ఇచ్చి ఆదుకుంది. మహిళలకు ఏకంగా 60 శాతం టికెట్లు కేటాయించి చరిత్ర సృష్టించాం. రాబోయే రోజుల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు అమలులోకి రాకముందే తెలుగుదేశం మహిళా సాధికారతకు నిదర్శనంగా నిలిచింది. నా అక్కలు, చెల్లెమ్మలు అంటూ జగన్ రెడ్డి వల్లెవేసే మాటలను రాష్ట్రంలో ఏ మహిళా నమ్మే పరిస్థితి లేదు. కన్నతల్లిని, తోడబుట్టిన సొంత చెల్లెలిని రోడ్డుపైకి లాగి, వారి కనీస హక్కులను కాలరాసిన వ్యక్తి మహిళా గౌరవం గురించి మాట్లాడుతుంటే నవ్వొస్తోంది. చెల్లెలి కూతురి పెళ్లి జరిగితే కనీసం ఇంట్లో జరగకుండా అడ్డుకున్న మేనమామ జగన్. అలాంటి వ్యక్తి మహిళా సంక్షేమం గురించి మాట్లాడితే సొంత భార్య తప్ప ఈ రాష్ట్రంలో ఎవరూ నమ్మబోరని అశోక్‌బాబు స్పష్టం చేశారు.

సొంత మీడియాలో అబద్ధాల ప్రచారం

స్థానిక సంస్థల ఎన్నికల్లో క్షేత్రస్థాయిలో వైసీపీ క్యాడర్ పూర్తిగా నిర్వీర్యమైపోయిందని, ఓటమి ఖాయమని తేలిపోవడంతో జగన్మోహన్ రెడ్డి సొంత మీడియాను అడ్డం పెట్టుకుని రికార్డు స్థాయి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. భారతదేశ రాజకీయ చరిత్రలో ఏ నాయకుడైనా 2 గంటల 43 నిమిషాల పాటు ప్రెస్ మీట్ పెట్టి ఏకబిగిన అబద్ధాలు మాట్లాడటం ఎవరైనా చూశారా? సొంత టీవీ ఛానల్, సొంత పత్రిక ఉన్నాయి కదా అని గంటల తరబడి మాట్లాడి, మళ్లీ రోజంతా దాన్నే 9 గంటల పాటు టెలికాస్ట్ చేసుకోవడం సిగ్గుచేటు. కూటమిలో కొన్ని పార్టీలకు కేటాయించిన చోట్ల స్థానిక వైసీపీ నేతలు బెదిరింపులకు దిగి కొన్నిచోట్ల అక్రమ ఏకగ్రీవాలు చేసుకున్నారు. అది మీ ఘనతా? ప్రజల ఆమోదమా? 2021లో మీరు చేసిన అరాచకాల మాదిరిగా మేము చేయట్లేదు. కోర్టు చెప్పక ముందే మేమే క్యాండిడేట్లకు రక్షణ ఇస్తామన్నాం. పులివెందులలో భద్రత కల్పిస్తామంటే వద్దని పారిపోయారు. కడప జిల్లాలో స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరుగుతున్నాయి కాబట్టే మీ అసలు బలమెంతో మీకు అర్థమైంది. పోలీస్ బందోబస్తు లేకుండా మీరు గానీ, మీ కార్యకర్తలు గానీ పులివెందులలో కూడా అడుగు బయట పెట్టలేని దుస్థితి నెలకొంది. అక్కడ టీడీపీ సాధిస్తున్న సీట్లే ప్రజాస్వామ్య పునరుద్ధరణకు నిదర్శనం. రాష్ట్రంపై తుఫాన్ విరుచుకుపడితే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల హడావుడిలోనూ, వర్చువల్ క్యాబినెట్ నిర్వహించి నిరంతరం సహాయక చర్యల్లో నిమగ్నమయ్యారు. మంత్రులంతా క్షేత్రస్థాయిలో ప్రజల మధ్య ఉన్నారు. మరి 'నా అక్కచెల్లెమ్మలు, నా అన్నదమ్ములు' అని రోజూ మైకుల ముందు ముద్దులు కురిపించే జగన్ ఎక్కడున్నారు? ఆయన మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు మొదలుకొని ఏ ఒక్క వైసీపీ నాయకుడైనా తుఫాను బాధితులను పరామర్శించడానికి బయటకు వచ్చారా? సంక్షోభం వస్తే ప్రజలను ఆదుకోవడం ప్రభుత్వంగా మా బాధ్యత, కానీ విపక్షంగా మీరెక్కడ పడుకున్నారని అశోక్‌బాబు ప్రశ్నించారు.

2029లో పులివెందులలోనూ ఓటమి ఖాయం

గ్రామాల్లో, పట్టణాల్లో కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి పనులే మా గెలుపునకు పునాది. అధికారంలోకి రాగానే రూ.2,600 కోట్లతో రోడ్లు పునరుద్ధరించాం. జగన్ తన హయాంలో దారిమళ్లించిన జల్ జీవన్ మిషన్ వంటి కేంద్ర పథకాల నిధులను మళ్లీ క్రమబద్ధీకరించి పనులు పరుగులు పెట్టిస్తున్నాం. జగన్‌కు ప్రపంచంలో ఎవరికీ రాని విధంగా 151 సీట్లు ఇస్తే రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి 11 సీట్లకు దిగజారారు. ఆ 11 సీట్లతోనే ప్రజలు మీ జమానా అయిపోయిందని తీర్పు ఇచ్చారు. ఇకనైనా ఆత్మపరిశీలన చేసుకోకపోతే, అబద్ధాలు-హింసా రాజకీయాలు వీడకపోతే.. 2029 అసెంబ్లీ ఎన్నికల్లో పులివెందుల సీటులో కూడా టీడీపీ జెండా ఎగరడం, జగన్ ఘోరంగా ఓడిపోవడం ఖాయం. ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో అబద్ధాల వైసీపీకి ప్రజలు మరోసారి గట్టి గుణపాఠం చెప్పి, అభివృద్ధి, సంక్షేమాన్ని అందిస్తున్న కూటమి ప్రభుత్వానికే పట్టం కట్టాలని అశోక్ బాబు విజ్ఞప్తి చేశారు.

కూటమి అభ్యర్థులను గెలిపించండి

- స్థానిక ఎన్నికల ప్రచారంలో మంత్రి సంధ్యారాణి

సాలూరు (చైతన్యరథం): ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని స్థానిక ఎన్నికల్లోనూ ప్రజలు ఆశీర్వదించాలని రాష్ట్ర గిరిజన, స్త్రీ,శిశు సంక్షేమ శాఖల మంత్రి గుమ్మిడి సంధ్యారాణి విజ్ఞప్తి చేశారు. పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు నియోజకవర్గం పాచిపెంట మండలంలో గురువారం స్థానిక ఎన్నికల ప్రచారంలో మంత్రి సంధ్యారాణి పాల్గొన్నారు. పనుకువలస పంచాయితీ కందిరివలస గిరిజన గ్రామంలో ఎన్నికల ప్రచారంలో ఇంటింటికీ వెళ్లి సైకిల్ గుర్తుపై ఓటు గెలిపించాలని మంత్రి కోరారు. ఆనాడు చెప్పాం - ఈనాడు చేస్తున్నాం..కూటమి ప్రభుత్వం వచ్చిన అనతి కాలంలోనే ఎంతో అభివృద్ధి చేశాం.. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు పంచాయితీల్లో రోడ్లు వేశామన్నారు. పాచిపెంట మండలంలో ఎంపీపీ అభ్యర్థిగా గుడేపు యుగంధర్, జెడ్పీటీసీ అభ్యర్థిగా మతల సౌజన్య, ఎంపీటీసీ అభ్యర్థి జన్ని హేమంత్ సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ విజయాన్ని అందించాలని కోరారు.

24 గంటల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరణ

- అర్నబ్ తుపానుతో విద్యుత్ శాఖకు రూ.500 కోట్ల నష్టం
- పశ్చిమగోదావరి జిల్లాలో 3,700 స్తంభాలు ధ్వంసం
- రంగంలో 1,700 మంది సిబ్బంది.. తెలంగాణ నుంచి మరో 500 మంది
- అధికారులతో సమీక్షలో మంత్రి గొట్టిపాటి
- తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో మంత్రి పర్యటన

భీమవరం (చైతన్యరథం): అర్నబ్ తుఫాన్‌తో దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థను యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించి, 24 గంటల్లో సరఫరాను సాధారణ స్థితికి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు రాష్ట్ర ఇంధనశాఖ మంత్రి, పశ్చిమగోదావరి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా లో తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో గురువారం ఆయన పర్యటించి, దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలు, రహదారులు, పంట పొలాలను పరిశీలించారు. పాలకొల్లు, భీమవరం, నరసాపురం ప్రాంతాల్లో పరిస్థితిని సమీక్షించారు. బాధిత ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం జిల్లా కేంద్రం భీమవరం కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షలో విద్యుత్ పునరుద్ధరణ, పంట నష్టం అంచనాలు, తాగునీటి సరఫరా, రహదారుల మరమ్మతులు, పారిశుద్ధ్య నిర్వహణపై సమీక్షించారు.

రూ.500 కోట్ల మేర నష్టం

తుఫాన్ కారణంగా రాష్ట్ర విద్యుత్ వ్యవస్థకు ప్రాథమికంగా సుమారు రూ.500 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు మంత్రి తెలిపారు. పూర్తిస్థాయి అంచనాల అనంతరం నష్టం వివరాలు వెల్లడవుతాయన్నారు. ప్రస్తుతం 1,700 మంది సిబ్బంది పునరుద్ధరణ పనుల్లో పాల్గొంటున్నారని, రాష్ట్రంలోని మూడు డిస్కమ్‌ల నుంచి అదనంగా మరో 500 మందిని రప్పిస్తున్నట్లు వివరించారు. తెలంగాణ నుంచి కూడా 500 మంది విద్యుత్ సిబ్బంది పునరుద్ధరణ పనుల్లో భాగస్వాములయ్యారని చెప్పారు.

విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు అవసరమైన సిబ్బంది, నిధులు, సామగ్రి విషయంలో కొరత రానివ్వకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. దెబ్బతిన్న స్తంభాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయడం, తెగిపోయిన తీగలను సరిచేయడం, ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

పశ్చిమగోదావరిలో భారీ నష్టం

అర్నబ్ తుఫాన్ ప్రభావం పశ్చిమగోదావరి జిల్లాలో విద్యుత్ వ్యవస్థపై తీవ్రంగా పడిందని మంత్రి తెలిపారు. జిల్లాలో సుమారు 3,700 విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నట్లు ప్రాథమికంగా గుర్తించారని, దాదాపు 400 గ్రామాల్లో సరఫరాకు అంతరాయం ఏర్పడిందని వెల్లడించారు. తుఫాన్ తీరం దాటిన నరసాపురం, పరిసర గ్రామాల్లో నష్టం అధికంగా ఉందన్నారు. ప్రత్యేక బృందాలు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నాయని, ఒక ప్రాంతంలో పనులు పూర్తయిన వెంటనే అక్కడి సిబ్బందిని మరో ప్రాంతానికి తరలించి పునరుద్ధరణ వేగం పెంచాలని సూచించారు. అవసరమైన చోట అదనపు స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, ఇతర సామగ్రిని వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.

తాగునీటి సరఫరాకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

విద్యుత్ అంతరాయంతో గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి గొట్టిపాటి ఆదేశించారు. విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పూర్తయ్యే వరకు అవసరమైన ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ మార్గాల్లో తాగునీరు అందించాలన్నారు. ప్రతి గ్రామంలో పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. వర్షపు నీరు నిలిచిన ప్రాంతాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి, వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బాధిత కుటుంబాలకు నిత్యావసర వస్తువుల పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని స్పష్టం చేశారు.

పంట నష్టంపై తక్షణమే అంచనాలు

తుఫాన్‌తో దెబ్బతిన్న వ్యవసాయ, ఉద్యాన పంటల నష్టాన్ని క్షేత్రస్థాయిలో అంచనా వేయాలని అధికారులను ఆదేశించారు. తక్షణం పంట నష్టం వివరాలను సేకరించి, ప్రభుత్వానికి నివేదిక అందించాలని సూచించారు. రైతులు అధైర్యపడాల్సిన అవసరం లేదని, బాధిత రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. దెబ్బతిన్న రహదారులకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని, రోడ్లపై పడిపోయిన చెట్లు, విద్యుత్ స్తంభాలను తొలగించి రాకపోకలను పునరుద్ధరించాలని ఆదేశించారు. విద్యుత్, రెవెన్యూ, పంచాయతీరాజ్, రోడ్లు భవనాలు, వ్యవసాయ, గ్రామీణ నీటి సరఫరా శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

అప్పటి వరకు క్షేత్రస్థాయిలోనే..

తుఫాన్ ప్రభావం తగ్గిందనే కారణంతో అధికారులు నిర్లక్ష్యం వహించకూడదని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. ప్రభావిత గ్రామాలకు విద్యుత్ సరఫరా పునరుద్ధరించడం, తాగునీరు అందించడం, రహదారులను పూర్తిస్థాయిలో మరమ్మతు చేయడం వరకు అధికారులు క్షేత్రస్థాయిలోనే ఉండాలని ఆదేశించారు. రాష్ట్ర విద్యుత్ సంస్థల సిబ్బందితో పాటు తెలంగాణ నుంచి వచ్చిన అదనపు బృందాల సేవలను వినియోగించుకుంటూ పునరుద్ధరణ పనులను వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. బాధితులకు అవసరమైన సహాయం అందించడంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి ఆదేశించారు. ఈ సమీక్షలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

'అర్నబ్' బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

- మంత్రి కందుల దుర్గేష్ భరోసా
- నేలకొరిగిన వరి, అరటి తోటల పరిశీలన
- ప్రతి రైతుకూ సకాలంలో పరిహారం అందించేందుకు కృషి చేస్తామని భరోసా

నిడదవోలు (చైతన్యరథం): 'అర్నబ్' తుఫాన్ ప్రభావంతో పంటలు నష్టపోయిన రైతాంగానికి కూటమి ప్రభుత్వం పూర్తిస్థాయిలో అండగా ఉంటుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలం కాకరపర్రు గ్రామంలో తుఫాన్ ధాటికి నేలకొరిగిన వరి పంటలను, తీవ్రంగా దెబ్బతిన్న అరటి తోటలను గురువారం టీడీపీ నియోజకవర్గ ఇంఛార్జ్ బూరుగుపల్లి శేషారావుతో కలిసి మంత్రి దుర్గేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో దెబ్బతిన్న పంట పొలాల్లో తిరుగుతూ బాధిత రైతులను కలిసి వారికి ధైర్యం చెప్పారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంట చేతికొచ్చే సమయంలో తుఫాన్ బారిన పడి నష్టపోవడం ఎంతో బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం స్థానిక ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున పూర్తి వివరాలు ప్రకటించలేమని, అయితే పంట నష్టపోయిన ప్రతి రైతునూ ప్రభుత్వం తరపున ఆదుకుంటామని మంత్రి దుర్గేష్ హామీ ఇచ్చారు. సంబంధిత అధికారుల ద్వారా నష్ట అంచనాలను సేకరించి, అర్హులైన ప్రతి రైతుకూ పరిహారం అందేలా చూస్తామన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల దిశానిర్దేశంలో తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రాణ, ఆస్తి నష్టాలను తగ్గించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేసిందని వివరించారు. రహదారులపై కూలిపోయిన చెట్ల తొలగింపు, విద్యుత్ పునరుద్ధరణ, తాగునీటి సరఫరా వంటి అత్యవసర పనులను యంత్రాంగం నిరంతరం శ్రమించి వేగవంతం చేసిందన్నారు. ఇంతకు ముందు నిడదవోలు మండలం పందలపర్రు గ్రామంలో పర్యటించానని, ప్రాథమిక అంచనా ప్రకారం అక్కడ సుమారు 600 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని మంత్రి దుర్గేష్ వెల్లడించారు. నియోజకవర్గంలో తుఫాన్ ప్రభావం పూర్తిగా తొలగి, సాధారణ పరిస్థితులు నెలకొనేంత వరకు అధికారులతో సమన్వయం చేసుకుంటూ పర్యవేక్షిస్తామని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు.

కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలి

- టీడీపీ శ్రేణులు, నాయకులకు మంత్రి డా.స్వామి పిలుపు
- కూటమి అభ్యర్థుల గెలుపుతోనే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యమని స్పష్టీకరణ

కొండపి/జరుగుమల్లి (చైతన్యరథం): కూటమి అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి టీడీపీ కార్యకర్త కష్టపడి పని చేయాలని మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పిలుపు ఇచ్చారు. స్థానిక ఎన్నికల నేపథ్యంలో గురువారం మ్యారిటైమ్ బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్యతో కలిసి ప్రకాశం జిల్లా కొండపి, జరుగుమల్లిలో మంత్రి డా.స్వామి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక టీడీపీ నేతలు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో కూటమి అభ్యర్థులను పరిచయం చేస్తూ వారికి మద్దతుగా నిలిచి విజయానికి కృషి చేయాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ఎంపీటీసీలు, జెడ్పీటీసీలుగా పోటీ చేస్తున్న కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు. కూటమి అభ్యర్థుల గెలుపుతోనే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యమని తెలిపారు. ప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్ధి, మెరుగైన మౌలిక సదుపాయాలే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. కూటమి అభ్యర్థులను ప్రజలు ఆశీర్వదించాలని మంత్రి డా. స్వామి విజ్ఞప్తి చేశారు.

బ్రాహ్మణ కో-ఆపరేటివ్ సొసైటీ ప్రక్షాళనకు శ్రీకారం

- పారదర్శక పాలనకు కట్టుబడి ఉన్నాం
- బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చిరామ్ ప్రసాద్



విజయవాడ (చైతన్యరథం): బ్రాహ్మణ కో-ఆపరేటివ్ సొసైటీని మరింత పారదర్శకంగా, జవాబుదారీతనంతో, సభ్యుల ప్రయోజనాలకు అనుగుణంగా తీర్చిదిద్దడమే తమ ప్రధాన లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ కే బుచ్చి రామ్‌ప్రసాద్ స్పష్టం చేశారు. సంస్థ కార్యకలాపాల్లో పారదర్శకతను పెంపొందించి, పరిపాలనను పటిష్టం చేసే దిశగా కీలక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. సొసైటీ సీఈఓ జీ నాగసాయిని మాతృసంస్థకు రిలీవ్ చేస్తూ సంబంధిత అధికారులు ఉత్తర్వులు జారీ చేయడం, సొసైటీ కార్యకలాపాలపై ఆడిట్ ప్రక్రియ ప్రారంభం కావడం సంస్థ వ్యవహారాలను సమీక్షించేందుకు కీలక పరిణామాలని పేర్కొన్నారు.

సొసైటీకి సంబంధించిన ఆర్థిక లావాదేవీలు, పరిపాలనా వ్యవహారాలు, గత కార్యకలాపాలను నిబంధనల ప్రకారం సమగ్రంగా పరిశీలించేందుకు ఆడిట్ ప్రక్రియ దోహదపడుతుందని తెలిపారు. పరిశీలనలో వెలుగులోకి వచ్చే అంశాల ఆధారంగా నిబంధనలకు అనుగుణంగా తదుపరి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సంస్థలో ఎలాంటి అవకతవకలు జరిగినా, అవి నిర్ధారణ అయితే నిబంధనల ప్రకారం బాధ్యులపై చర్యలు తీసుకునే విషయంలో వెనుకడుగు వేసే ప్రసక్తే లేదని చైర్మన్ స్పష్టం చేశారు. అదే సమయంలో ప్రతి అంశాన్ని ఆధారాలతో, పారదర్శకమైన విధానంలో పరిశీలించి, ఎవరికీ అన్యాయం జరగకుండా చట్టబద్ధంగా వ్యవహరిస్తామని తెలిపారు.

బ్రాహ్మణ కో-ఆపరేటివ్ సొసైటీ అనేది సభ్యుల నమ్మకంతో నడవాల్సిన సంస్థ అని, దాని కార్యకలాపాల్లో జవాబుదారీతనం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. సభ్యుల ప్రయోజనాలను పరిరక్షించడం, సంస్థపై వారి విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. సంస్థ ప్రక్షాళన అంటే కేవలం పరిపాలనా మార్పులు మాత్రమే కాదు; వ్యవస్థను పారదర్శకంగా మార్చడం, ఆర్థిక క్రమశిక్షణను పెంపొందించడం, సభ్యులకు న్యాయం జరిగేలా చూడటమని బుచ్చి రామ్‌ప్రసాద్ పేర్కొన్నారు.

సొసైటీని సమర్థవంతంగా, విశ్వసనీయంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలను నిబంధనల పరిధిలో కొనసాగిస్తామని, సంస్థ ప్రయోజనాల విషయంలో రాజీ పడబోమని ఆయన స్పష్టం చేశారు.



ఐదేళ్ల నాటి అరాచకాలు

ఆంధ్రప్రదేశ్ ప్రజలు 2024 ఎన్నికల్లో ఇచ్చిన తీర్పు జగన్ ఐదేళ్ల పాలనపై స్పష్టమైన సమాధానం. అయినప్పటికీ గత పాలనలో జరిగిన పరిణామాలను ప్రజలు మర్చిపోయారని భావిస్తూ ఆయన ఇప్పుడు కూడా విధ్వంసకర, హింసా రాజకీయాలు చేస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల వేళ నాటి గొడ్డలి పార్టీ పాలనలో వచ్చిన ఆరోపణలు, విమర్శలు, ప్రజలు ఎదుర్కొన్న సమస్యలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఆ పార్టీపై ఉంది.

రాజధాని విషయంలో చేసిన తప్పిదాలు

మూడు రాజధానుల పేరుతో రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన నిర్ణయాన్ని ప్రజలు మర్చిపోలేదు. అమరావతి కోసం 29,966 మంది రైతులు 34,400 ఎకరాలు ఇచ్చినా వారి ఆశలను నాటి వైసీపీ ప్రభుత్వం దెబ్బతీసింది. రాజధాని నిర్మాణం నిలిచిపోవడంతో రాష్ట్ర అభివృద్ధి, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలపై ప్రభావం పడింది.

మద్యం, ఇసుక వ్యవహారాలు

సంపూర్ణ మద్య నిషేధం హామీతో అధికారంలోకి వచ్చి, ఆ హామీని అమలు చేయలేకపోవడం వైసీపీ ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తికి కారణమైంది. నాసి రకం మద్యం బ్రాండ్లు, మద్యం విధానంపై వచ్చిన ఆరోపణలతో పాటు ఇసుక విధానంలో ఏర్పడిన సమస్యలు నిర్మాణ రంగాన్ని, కార్మికుల ఉపాధిని దెబ్బతీశాయి. ఇసుక అక్రమాలపై వచ్చిన ఆరోపణలు, వరప్రసాద్‌కు జరిగిన అవమానకర ఘటన అప్పటి వైసీపీ పాలనలో జరిగినవి ఇంకా మర్చిపోలేదు.

తిరుమల పవిత్రతపై ప్రశ్నలు

టీటీడీ లడ్డూ ప్రసాదానికి ఉపయోగించిన నెయ్యి కల్తీ పై వెలుగులోకి వచ్చిన నిజాలు భక్తుల్లో ఆందోళన కలిగించాయి. తిరుమల వంటి పవిత్ర క్షేత్రానికి సంబంధించిన అంశంలో పారదర్శకత, భక్తుల విశ్వాసానికి ప్రాధాన్యం ఇవ్వకుండా నాడు వైసీపీ చేసిన అరాచకాలను మర్చిపోలేదు.

ప్రజాధనంపై జవాబుదారీతనం

విశాఖ రుషికొండ భవనాల నిర్మాణ వ్యయం, వాటి వినియోగంపై అప్పటి ప్రభుత్వాన్ని ప్రజలు ప్రశ్నించారు. ప్రభుత్వ నిధుల ఖర్చులో పారదర్శకత ఉండాలనే ప్రజల డిమాండ్‌కు నాటి వైసీపీ ప్రభుత్వం సమాధానం చెప్పాల్సి ఉంది.

ప్రతిపక్షంపై దాడులు, రాజకీయ కక్షసాధింపు

టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి, చంద్రబాబు గారి నివాసంపై జరిగిన దాడి ఘటనలు రాజకీయాల్లో హింసకు చోటు లేదనే విషయాన్ని గుర్తుచేశాయి. చంద్రబాబుపై కేసులు నమోదు చేసి అరెస్టు చేసిన తీరు కూడా రాజకీయ కక్షసాధింపు ఆరోపణలకు దారితీసింది. ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలను గౌరవించాల్సింది పోయి దాడులకు పాల్పడటం ఏ ప్రభుత్వానికీ తగదు.

దళితులు, బలహీనవర్గాలకు జరిగిన అన్యాయం

కరోనా సమయంలో మాస్కులు అడిగిన డాక్టర్ సుధాకర్ వ్యవహారం, దళిత యువకుడు వరప్రసాద్‌కు జరిగిన అవమానం, డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో వైసీపీ ఎమ్మెల్సీపై వచ్చిన ఆరోపణలు ప్రజల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. బీసీ రిజర్వేషన్ల తగ్గింపు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు సంబంధించిన సంక్షేమ పథకాల రద్దుపై వచ్చిన విమర్శలు కూడా నాటి ప్రభుత్వ వైఖరిని ప్రశ్నించేలా చేశాయి.



దేవాలయాలపై దాడులు

అంతర్వేది రథం దహనం, రామతీర్థంలో విగ్రహ ధ్వంసం, బిట్రగుంట రథం దహనం వంటి ఘటనలు ప్రజల మనోభావాలను దెబ్బతీశాయి.

స్థానిక ఎన్నికల్లో ప్రజాస్వామ్యానికి విఘాతం

2020-21 స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో ప్రతిపక్ష అభ్యర్థుల నామినేషన్లను అడ్డుకోవడం, దాడులు, బెదిరింపులు, బలవంతపు ఏకగ్రీవాలు చేసారు. మాచర్లలో జరిగిన ఘటనలతో పాటు మహిళా అభ్యర్థులు ఎదుర్కొన్న ఇబ్బందులు ఎన్నికల ప్రక్రియలో స్వేచ్ఛ, భద్రత ఎంత ముఖ్యమో స్పష్టం చేశాయి.

నిరుద్యోగం, రహదారులు, పెరిగిన భారాలు

గ్రూప్-1 పరీక్షల నిర్వహణపై వచ్చిన వివాదాలు, గుంతల రహదారులు, విద్యుత్, బస్సు ఛార్జీల పెంపు, చెత్త పన్ను వంటి అంశాలు సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేశాయి. పరిశ్రమల విషయంలో అనిశ్చితి, పెట్టుబడిదారుల్లో నమ్మకం తగ్గడం రాష్ట్ర ఆర్థిక పురోగతిపై ప్రభావం చూపాయి. ఇసుక, మద్యం, భూములు, గనులు, గంజాయి వంటి అంశాల్లో అక్రమాలపై వచ్చిన ఆరోపణలకూ నాటి ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.

కుటుంబ వివాదాలు, హత్య కేసులపై ప్రశ్నలు

వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు దర్యాప్తు, బాధిత కుటుంబసభ్యులు లేవనెత్తిన ప్రశ్నలు రాష్ట్ర వ్యాప్తంగా చర్చకు వచ్చాయి. కుటుంబ ఆస్తుల వివాదాలు, రాజకీయ విమర్శలు కూడా జగన్ నాయకత్వంపై చర్చకు దారితీశాయి. ప్రజా జీవితంలో ఉన్న నాయకులు ఈ ప్రశ్నలకు బాధ్యతాయుతంగా సమాధానాలు చెప్పాలి.

కూటమి పాలనతో అభివృద్ధి దిశగా ఏపీ

2024లో ప్రజలు ఇచ్చిన తీర్పుతో చంద్రబాబు నాయుడు నాయకత్వంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. గత పాలనలో దెబ్బతిన్న వ్యవస్థలను పునరుద్ధరించడం, పెట్టుబడులను ఆకర్షించడం, అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లడం, సంక్షేమ పథకాలను అమలు చేయడం వంటి అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించింది. సూపర్ సిక్స్ హామీల అమలు, రాజధాని అమరావతి పునర్నిర్మాణం, పరిశ్రమలకు అనుకూల వాతావరణం, యువతకు ఉపాధి అవకాశాలు, గ్రామీణాభివృద్ధి కూటమి ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తున్న ప్రధాన అంశాలు. ప్రధాని నరేంద్ర మోదీ సహకారం, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ భాగస్వామ్యంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోంది. రాష్ట్రానికి స్థిరమైన పాలన, అభివృద్ధి, సంక్షేమం అవసరం. గతంలో జరిగిన తప్పిదాలు పునరావృతం కాకుండా ప్రజాస్వామ్య వ్యవస్థలు బలోపేతం కావాలి. స్థానిక సంస్థల ఎన్నికలు ప్రజలు తమ గ్రామాలు, పట్టణాల భవిష్యత్తును నిర్ణయించుకునే అవకాశం. జగన్ ఐదేళ్ల పాలనలో ఎదురైన సమస్యలను ప్రజలు మర్చిపోలేదు. అదే సమయంలో ప్రస్తుత ప్రభుత్వం చేస్తున్న పనులను కూడా నిశితంగా పరిశీలిస్తున్నారు. గత పాలనతో పోల్చి, అభివృద్ధి మరియు సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చే నాయకత్వాన్ని ఎన్నుకోవడం ప్రజల చేతుల్లోనే ఉంది. స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు మద్దతు ఇచ్చి, రాష్ట్ర అభివృద్ధి ప్రస్థానాన్ని కొనసాగించాలనే సందేశాన్ని ప్రజలు తమ ఓటు ద్వారా తెలియజేయాలి.



ఎన్నికల ప్రచార సభలో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఎంపీ శ్రీ భరత్‌మేయర్ అభ్యర్థి ముక్కా శ్రావణి, జనసేన పార్టీ భీమిలి ఇంచార్జ్ పంచకర్ల సందీప్ బీజేపీ భీమిలి ఇంచార్జ్ కైలాస రెడ్డి

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి తదితరులు

నేడు పుట్టపర్తిలో స్థానిక రణభేరి

ఎమ్మెల్యే పల్లె సింధూర, మాజీమంత్రి రఘునాథరెడ్డి, కూటమి నేతల వెల్లడి

పుట్టపర్తి (చైతన్యరథం): మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో పట్టణంలో రాజకీయ సందడి నెలకొననుంది. కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు ఎన్నికల ప్రచారాన్ని మరింత ఉధృతం చేస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం పుట్టపర్తి పట్టణంలో భారీ ఎన్నికల ర్యాలీ, పాదయాత్ర నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, పుట్టపర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, అహుడా చైర్మన్ టి.సి. వరుణ్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. ఉదయం 10 గంటలకు విద్యాగిరి ఆర్చ్ వద్ద ర్యాలీ ప్రారంభమై, అక్కడి నుంచి చిత్రావతి బ్రిడ్జి వరకు భారీ ర్యాలీ, పాదయాత్ర కొనసాగనుంది. పుట్టపర్తి పట్టణ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, మౌలిక సదుపాయాల కల్పనలో కూటమి ప్రభుత్వ కృషిని ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు మద్దతు కూడగట్టడమే లక్ష్యంగా ఈ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. పట్టణంలోని ప్రజలను నేరుగా కలుసుకుంటూ కూటమి అభ్యర్థుల విజయానికి మద్దతు కోరేందుకు నాయకులు సిద్ధమవుతున్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలోని తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం విజ్ఞప్తి చేసింది. నియోజకవర్గంలోని ప్రతి మండలం, ప్రతి గ్రామం నుంచి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో తరలివచ్చి కూటమి ఐక్యతను, బలాన్ని చాటాలని పిలుపునిచ్చింది. శుక్రవారం ఉదయం 10 గంటలకు విద్యాగిరి ఆర్చ్ వద్దకు చేరుకుని, సమయపాలన పాటిస్తూ కార్యక్రమంలో పాల్గొనాలని సూచించింది. ఎన్నికల ప్రచారంలో ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త భాగస్వామి కావాలని పేర్కొంది. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించనున్న ఈ భారీ ర్యాలీ, పాదయాత్ర ద్వారా కూటమి శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపడంతో పాటు పట్టణంలో ఎన్నికల ప్రచారాన్ని మరింత వేగవంతం చేయాలని నాయకత్వం భావిస్తోంది.

పెదకూరపాడు నియోజకవర్గంలో క్రోసూరు,అచ్చంపేట,బెల్లంకొండ మండలాల్లో ఏకగ్రీవమైన కూటమి ఎంపీటీసీ, జెడ్పీటీసీ లను పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అభినందించారు. క్రోసూరు 16 ఎంపీటీసీలు, అచ్చంపేట మండలంలో 17 ఎంపిటిసిలు, ఒక జెడ్పీటీసీ,బెల్లంకొండ మండలంలో 9 ఎంపీటీసీ,ఒక జెడ్పీటీసీ నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో ఆయన సన్మానించి అభినందించారు. నియోజకవర్గంలో కలిసికట్టుగా పని చేసి కూటమి అభ్యర్థులకు ఘన విజయాన్ని అందించిన శ్రేణులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

విజయనగరం నగరపాలక సంస్థ ఎన్నికలలో భాగంగా గురువారం సాయంత్రం 2, 8, 9, 22, 26 వ డివిజన్ లలో శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాబామెట్ట, ప్రశాంత్ నగర్ ప్రాంతాలలో ఇంటింటికి వెళ్లి కూటమి పార్టీలు బలపర్చిన టీడీపీ మేయర్ అభ్యర్థికి, కార్పొరేటర్ అభ్యర్థులకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. పై కార్యక్రమాలలో టీడీపీ మేయర్ అభ్యర్థి అవనాపు భార్గవి, కార్పొరేటర్ అభ్యర్థులు 2-గొంప స్వప్న, 8-మద్దాల నాగకుమారి, 9-సోము మాధవి, 22-శ్రీకాంత్, 26-భీష్మ పాల్గొన్నారు.

మంచి చేసిన వారికే ఓటేయండి!

సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పిలుపు

ముత్తుకూరు (చైతన్యరథం): "మా అభ్యర్థులు మంచివాళ్లయితేనే ఓటు వేయండి.. మంచి చేసినవారికి మద్దతిస్తారో, ప్రజలకు అన్యాయం చేసినవారిని ఎన్నుకుంటారో ప్రజలే నిర్ణయించుకోవాలి" అంటూ సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఓటర్లకు పిలుపునిచ్చారు. ముత్తుకూరు మండలంలోని పిడతాపోలూరు, బ్రహ్మదేవం పంచాయతీల్లో నిర్వహించిన ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతాయని పేర్కొంటూ, కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. గోవా నుంచి తీసుకొచ్చినట్లు ఆరోపిస్తున్న కల్తీ మద్యం పంపిణీతో అమాయకుల ప్రాణాలు పోయాయని సోమిరెడ్డి ఆరోపించారు. ఈ వ్యవహారంలో బాధ్యులుగా తాను పేర్కొన్నవారికి ఓటు వేయాలా వద్దా అనేది ప్రజలే ఆలోచించాలని అన్నారు. అలాగే గిరిజనుల భూములను తక్కువ ధరలకు తీసుకుని, లోతైన గుంతలు తవ్వి మట్టి విక్రయిస్తూ కోట్ల రూపాయలు సంపాదించారని ఆరోపించారు. పేదల భూములను ఆక్రమించి రొయ్యల చెరువులు ఏర్పాటు చేసుకునేవారికి మద్దతు ఇవ్వాలా అని ఓటర్లను ప్రశ్నించారు. స్థానిక సంస్థలు బలోపేతమైతేనే గ్రామాల అభివృద్ధి వేగవంతమవుతుందని సోమిరెడ్డి పేర్కొన్నారు. పంచాయతీలు, మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లకు వచ్చే నిధులను అభివృద్ధి పనులకు వినియోగించడం కీలకమని చెప్పారు. కేంద్ర ఆర్థిక సంఘం నిధులతో పాటు ఆర్అండ్‌బీ, నీటిపారుదల, విద్యుత్ తదితర శాఖల ద్వారా నిధులు తీసుకొచ్చి గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో పాటు కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధులను కూడా సర్వేపల్లి నియోజకవర్గ అభివృద్ధికి వినియోగిస్తున్నామని తెలిపారు.బ్రహ్మదేవం జెన్‌కో రోడ్డు సెంటర్‌లో ఎస్‌ఈఐఎల్ సంస్థ సీఎస్ఆర్ నిధులతో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణ ప్రక్రియ ప్రారంభమైందని సోమిరెడ్డి వెల్లడించారు. గత విద్యా సంవత్సరంలో విద్యార్థినులకు 1,800కు పైగా సైకిళ్లు అందించామని, ఈ ఏడాది మరో 2,000 సైకిళ్లు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. దివ్యాంగులకు ట్రైసైకిళ్ల పంపిణీతో పాటు గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు, కమ్యూనిటీ హాళ్లు, తాగునీటి ప్లాంట్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని వివరించారు. గిరిజన కాలనీల అభివృద్ధికి కంపెనీల సహకారం తీసుకుంటున్నామని తెలిపారు.2018లో ఉమ్మడి నెల్లూరు జిల్లా పరిధిలో సుమారు 70 వేల ఎకరాల సీజేఎఫ్ఎస్ భూములకు డీకేటీ పట్టాలు మంజూరు చేసినట్లు సోమిరెడ్డి పేర్కొన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో 7 వేల మందికి పట్టాలు ఇప్పించామని, దీంతో పేద రైతులకు భూములపై హక్కులు లభించాయని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పరిశీలించి ఓటర్లు నిర్ణయం తీసుకోవాలని కోరారు. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ నాయకత్వాన్ని దృష్టిలో ఉంచుకుని కూటమి అభ్యర్థులను ఆశీర్వదించాలని సోమిరెడ్డి కోరారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనపై విమర్శలు చేస్తూ, అవినీతి, అక్రమాల ఆరోపణలను పరిశీలించి ఓటు వేయాలని పిలుపునిచ్చారు.పిడతాపోలూరు-1 ఎంపీటీసీ అభ్యర్థిగా నాగిరెడ్డి కొండారెడ్డి, పిడతాపోలూరు-2 అభ్యర్థిగా పేట ద్రాక్షాయణి, బ్రహ్మదేవం-1 అభ్యర్థిగా దాసరి శ్రీనివాసులు, బ్రహ్మదేవం-2 అభ్యర్థిగా పెదకాళ్ల వెంకమ్మ, జెడ్పీటీసీ అభ్యర్థిగా నీలం ప్రవీణను గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.

కూటమి అభ్యర్థుల విజయానికి సమష్టిగా పనిచేయాలి

ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి పిలుపు

రాజమహేంద్రవరం రూరల్ (చైతన్యరథం): స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జనసేన బిజెపి కూటమి నాయకులు సమిష్టిగా పనిచేసి కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి పిలుపునిచ్చారు.. గురువారం కడియం మండలంలో విస్తృత పర్యటన చేసిన ఎమ్మెల్యే గోరంట్ల మాధవరాయుడుపాలెం, దుళ్ల గ్రామాల్లో కూటమి అభ్యర్థులతో, నాయకులతో కలిసి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం చేసిన సంక్షేమ కార్యక్రమాలే పార్టీ అభ్యర్థుల గెలుపునకు శ్రీరామరక్షగా నిలుస్తాయని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. స్థానికలతో మమేకమవుతూ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ఓట్లను అభ్యర్థించాలని సూచించారు. కూటమి నాయకులు ఎటువంటి భేదాభిప్రాయాలు లేకుండా పనిచేసే అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయని గోరంట్ల తెలిపారు. వందల కోట్ల రూపాయల నిధులతో మండలాన్ని అభివృద్ధి చేశామని, స్థానిక సంస్థలు పటిష్టమైతే మరింత అభివృద్ధి సుసాధ్యం అవుతుందని గోరంట్ల అన్నారు. ఈ దఫా యువతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆలోచనతో అభ్యర్థులను ఎంపిక చేయడం జరిగిందని ఆ దిశగా అంతా కలిసి కట్టుగా విజయ బావుటా ఎగరవేయాలి అన్నారు. కూటమి సత్తా చాటాలన్నారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హెల్త్ వింగ్ ప్రధాన కార్యదర్శి గోరంట్ల రవి రామ్ కిరణ్, రాష్ట్ర రైతు నాయకులు అన్నం దేవుల చంటి, టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ వాసిరెడ్డి రాంబాబు, గొల్లపల్లి వెంకటేశ్వరరావు, గుర్రపు సత్యనారాయణ, సురపురెడ్డి భరత్, తుము శ్రీను, కంటిపూడి శ్రీను, ఈదర నందెబు, చిట్టూరి చౌదరి, మెర్ల అయ్యప్ప, గ్రంధి విజయలక్ష్మి, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

‘చెప్పాం.. చేస్తున్నాం’ ప్రచారంలో భాగంగా కురిచేడు మండలం జడ్పీటీసీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి బిరిగొర్ల చిన్న ఆవులమ్మని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కురిచేడు లో ప్రచారం నిర్వహించిన దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్.

హజ్ ఇన్స్పెక్టర్లుగా 19 మంది ఎంపిక

శుభాకాంక్షలు తెలిపిన హజ్ కమిటీ ఛైర్మన్ హసన్ బాషా



గుంటూరు (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హజ్ కమిటీ ద్వారా 2027 సంవత్సరానికి మొత్తం 19 మంది రాష్ట్ర హజ్ ఇన్స్పెక్టర్లు ఎంపిక కావడం జరిగిందని, ముగ్గురిని వెయిటింగ్ లిస్టులో ఉంచింది. ఎంపికైన వారందరికీ హృదయపూర్వక శు భాకాంక్షలు తెలియజేస్తున్నట్లు రాష్ట్ర హజ్ కమిటీ ఛైర్మన్ హాజీ షేక్ హసన్ బాషా పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...“అల్లాహ్ అతిథులకు సేవ చేయడం అనేది ఒక మంచి బాధ్యత, ఒక పవిత్రమైన అవకాశం. ఇది కేవలం ఉద్యోగం మాత్రమే కాదు, ఒక పవిత్రమైన నమ్మకం. ఈ బాధ్యతను నిజాయితీతో, ఓర్పుతో, కరుణతో, అంకితభావంతో నిర్వర్తించాలన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రులు నారా లోకేష్, ఎన్ఎండీ ఫరూక్ ఎంపికైన 19 మంది ఇన్స్పెక్టర్లు శుభాకాంక్షలు తెలిపారు. అల్లాహ్ అతిథులైన హాజీలకు ప్రేమతో సేవ చేయాలన్నారు. వారి భద్రతను కాపాడుతూ, వారి ప్రయాణాన్ని సౌకర్యవంతంగా, శాంతియుతంగా, గుర్తుండిపోయేలా చేయాలని ఆకాంక్షించారు. అల్లాహ్ మీకు ఆరోగ్యం, జ్ఞానం, శక్తిని ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు. మీ నిజాయితీతో కూడిన సేవను అల్లాహ్ స్వీకరించి, ఇహలోకంలో, పరలోకంలో మీకు విస్తారంగా ప్రతిఫలం ఇవ్వాలని ప్రార్థిస్తున్నాను. ఆమీన్” నిజాయితీతో సేవ చేయండి, కరుణతో మార్గనిర్దేశం చేయండి, అల్లాహ్ అతిథుల సేవ ద్వారా ఆయన ఆశీస్సులు పొందండి అని ఆయన పిలుపునిచ్చారు.

కదిరిలో ఎమ్మెల్యే కందికుంట విస్తృత ప్రచారం

కదిరి (చైతన్యరథం): మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ కదిరి పట్టణంలోని కుటాగుల్ల 2వ వార్డులో విస్తృతంగా పర్యటించి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలను, ఓటర్లను కలుసుకుంటూ కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్పర్సన్ అభ్యర్థి షేక్ అర్షియా భానును సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని, 2వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి తరిగొండ అబ్దుల్ హమీద్‌ని సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కదిరి పట్టణ అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పన లక్ష్యంగా కూటమి అభ్యర్థులకు మద్దతు తెలపాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలి

అన్ని విధాలా మేలు చేస్తున్న ప్రభుత్వానికి బీసీలు అండగా నిలవాలి, టీడీపీ సీనియర్ బీసీ నాయకుడు లుక్కా సాయిరాం గౌడ్ పిలుపు, విజయవాడ సెంట్రల్‌లో మేయర్, కార్పొరేటర్ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం

విజయవాడ (చైతన్యరథం): విజయవాడ నగర పాలక సంస్థ ఎన్నికల్లో కూటమి బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు ముఖ్యంగా బీసీ వర్గాలకు టీడీపీ మాజీ రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి, సీనియర్ బీసీ నాయకుడు లుక్కా సాయిరాం గౌడ్ పిలుపు ఇచ్చారు. బీసీల అభ్యున్నతి కోసం ఎంతగానో కృషి చేస్తున్న సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వానికి స్థానిక ఎన్నికల్లోనూ అండగా నిలవాలని కోరారు.విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం, 78, 82 డివిజన్లలో కూటమి బలపరిచిన తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్ అభ్యర్థులు పిరియా జగదాంబ, దాసరి ఉదయశ్రీ జనసేన పార్టీ మేయర్ అభ్యర్థి వంగవీటి రాధాకృష్ణ విజయాన్ని ఆకాంక్షిస్తూ సాయిరాం గౌడ్ అధ్వర్యంలో గురువారం ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ఈ రెండున్నర సంవత్సరాలలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి,

సంక్షేమ పథకాలు వివరిస్తూ, కరపత్రాలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా సాయిరాం గౌడ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే చెప్పిన మాట ప్రకారం ఇచ్చిన హామీ ప్రకారం సూపర్ సిక్స్ సంక్షేమ పథకాల అమలు చేశారని, ఒకటవ తారీఖున ఇంటి వద్దకే పెన్షన్లు అందజేస్తున్నారని, ప్రతి నెల నాణ్యమైన రేషన్ సరుకులు పేదవాడికి అందుతున్నాయన్నారు. రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, కరెంట్, తదితర సమస్యలు లేకుండా ఉండాలంటే కూటమి బలపరిచిన అభ్యర్థులకే ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని స్థానిక ప్రజలను కోరారు. సెంట్రల్ నియోజవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బోండా ఉమామహేశ్వరరావు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తి అని, గతంలో బుడమేరు వరదలు వచ్చిన సమయంలో కూడా నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ, లోతట్టు ప్రాంతాల ప్రజలను ఆదుకుంటూ,సమస్యలు పరిష్కరించారని గుర్తు చేశారు. అటువంటి శాసనసభ్యులు బలపరిచిన కార్పొరేటర్ అభ్యర్థులను గెలిపించుకోవడం మనందరి బాధ్యత అన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉంటేనే అది సాధ్యం అవుతుందని, గొడ్డలి పార్టీ నాయకుల మాయ మాటలు నమ్మవద్దని ప్రజలను కోరారు. కూటమి బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని స్థానిక ప్రజలను కోరారు. కూటమి బలపరిచిన అభ్యర్థులు నిత్యం మీకు అందుబాటులో ఉంటూ మీ సమస్యలు పరిష్కరిస్తారని, కార్పొరేటర్ల గుర్తు సైకిల్, మేయర్ గ్లాస్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను లుక్కా సాయిరాం గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో పిరియా సోమేశ్వరరావు, దాసరి దుర్గారావు(పెప్సి), అమర్నాథ్ గౌడ్, బూత్ ఇన్చార్జిలు, క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇంచార్జ్ లు, డివిజన్ నాయకులు, కూటమి నాయకులు, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

కూటమికి నూరుశాతం విజయం ఖాయం

తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్

గుంటూరు (చైతన్యరథం): కేవలం రెండేళ్ల కాలంలో తూర్పు నియోజకవర్గంలో అభివృద్ధి ఏ స్థాయిలో జరిగిందో ఒక్కసారి పరిశీలించుకోండి. గత ఐదేళ్లలో గుంటూరు నగరం ఎంత సర్వనాశనమైందో గుర్తు చేసుకోండి. మీరిచ్చిన తీర్పు గుంటూరు నగరాభివృద్ధి మార్పునకు నాంది కాబోతోంది' అని తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. గురువారం స్థానిక 68, 71, 72 డివిజన్ల కూటమి బలపరిచిన అభ్యర్థులు వంగర ఏడుకొండలు, గుడిమెట్ల దయారత్నం, యర్రగుంట్ల ఆనంద్ తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి డివిజన్ లోనూ ఎమ్మెల్యే, కూటమి నాయకులకు ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. ఇంటింటికీ హారతులిస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరి ఇంటి వద్దకే సంక్షేమాన్ని తీసుకొస్తున్నామన్నారు. ఇది మనసున్న ప్రభుత్వమని, ప్రజల సంతోషమే ధ్యేయంగా పని చేస్తోందని తెలిపారు. నియోజకవర్గంలో ప్రజల మంచినీటి అవసరాలకు శాశ్వత నిర్మాణాలు చేపట్టామన్నారు. దీంతోపాటు పార్కుల అభివృద్ధి, వాకింగ్ ట్రాక్ల నిర్మాణం వంటి పనులకు ప్రాధాన్యమిస్తున్నామని చెప్పారు. ఇది కేవలం ఎన్నికలే కాదని, ప్రజల అభ్యున్నతికి, యువత భవితకు నాంది కానుందని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వం తోడుగా నిలుస్తుందనే నమ్మకాన్ని కలిగించామన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రానికి రాజధాని ఎక్కడ అని గూగుల్ అడిగినా చెప్పలేని పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పంతో ప్రపంచస్థాయి రాజధాని నిర్మాణానికి శ్రీకారం చుట్టారని చెప్పారు. తూర్పు నియోజకవర్గంలో రూ.400 కోట్లతో అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల గుమ్మానికి తీసుకెళ్లామని, మీ ఓటు ద్వారా మరింత అభివృద్ధి సాధించబోతున్నామని తెలిపారు. కేవలం అభివృద్ధి మాత్రమే కాదని, ప్రజల జీవన ప్రమాణాలు పెంచేలా పథకాలు, కార్యక్రమాలు చేపట్టామన్నారు. కూటమి బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరారు.

విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికలలో పోటీచేసే టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థుల విజయం కోసం టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి, స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. జనసేన మేయర్ అభ్యర్థి వంగవీటి రాధాకృష్ణతోపాటు కార్పోరేషన్ పరిధిలో పోటీచేసే కూటమి అభ్యర్థుల విజయానికి ఆయన నగరంలో విస్తృతంగా పర్యటిస్తూ, ప్రచారం చేస్తున్నారు. మేయర్ అభ్యర్థి వంగవీటి రాధాకృష్ణ, 16వ డివిజన్ కార్పోరేటర్ అభ్యర్థి, 'తెలుగు యువత' రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిలారు నాగశ్రావణ్‌లకు మద్దతుగా గురువారం పట్టాభిరామ్ ప్రచారం చేస్తూ, పర్యటించారు. స్థానిక ప్రజలకు కరపత్రాలు అందజేసి, కూటమి అభ్యర్థులను గెలిపించమని కోరారు.

వైసీపీని తరిమేసి కూటమికి పట్టం కట్టాలి

ప్రజలకు మాజీ ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్రప్రసాద్ పిలుపు

ఉయ్యూరు (చైతన్యరథం): మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం 20వ వార్డులో మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు వైవీబీ రాజేంద్రప్రసాద్ ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకొని కూటమి అభ్యర్థులను బలపరచాలని కోరారు. ఈ సందర్భంగా రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ 'వైసీపీ పాలనలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. ప్రజా సమస్యలు పట్టించుకోని పాలనకు ప్రజలు ఇప్పటికే బుద్ధి చెప్పారన్నారు. మళ్లీ అలాంటి పరిస్థితులు రాకుండా ఉయ్యూరు అభివృద్ధికి కూటమికి బలమైన మద్దతు ఇవ్వాలని కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు చేరువగా పాలన అందిస్తోందన్నారు. ఈ అభివృద్ధి కొనసాగాలంటే మున్సిపాలిటీలో కూడా కూటమి బలపడాలన్నారు. 20వ వార్డులో కూటమి అభ్యర్థి గోవిందరాజుల భవానీని గెలిపించడంతో పాటు, చైర్మన్ అభ్యర్థి చేదుర్తిపాటి ప్రవీణ్ కుమార్‌కు అండగా నిలవాలి. వైసీపీని తిరస్కరించి, ూణూ అభ్యర్థులకు ఘన విజయం అందించి ఉయ్యూరు అభివృద్ధికి ప్రజలు తమ తీర్పు ఇవ్వాలి" అని రాజేంద్ర ప్రసాద్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీడీపీరాష్ట్ర కార్యదర్శి గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్, తెలుగుదేశం నాయకులు రత్నం శివ ప్రసాద్ బుజ్జి, వంగవీటి శ్రీనివాస్ ప్రసాద్, సయ్యద్మతుల్లా, రాజులపాటి ఫణి, జంపన శ్రీనివాస్, గోవిందరాజుల వేణు, పువ్వాడ రాంబాబు, గబ్బిటా రమణ, లక్ష్మి, రషీద్, గఫర్, డాక్టర్ చిన్మయి, ఎష్త్ర. శ్యామల, గోవిందరాజుల భవాని, మాజేటి శ్రీనివాసరావు, కూటమి నాయకులు, కార్యకర్తలు,ె ఎద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలి

శాఖమూరి వంశీధర్, కూటమి అభ్యర్థులకు మద్దతుగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యతో కలిసి మున్సిపల్ ఎన్నికల ప్రచారం

నందిగామ (చైతన్యరథం): నందిగామ మున్సిపల్ చైర్మన్ ఎన్నికల్లో జనసేన, బిజెపి బలపరిచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శాఖమూరి వంశీధర్‌తో పాటు కూటమి కౌన్సిలర్ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం నందిగామ పట్టణంలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యతో కలిసి ఆయన మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. చైర్మన్ అభ్యర్థి వంశీధర్‌తో పాటు 11, 12, 13, 14వ వార్డుల కూటమి అభ్యర్థులతో కలిసి కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రజలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా దేవినేని ఉమా మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందన్నారు. ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య నాయకత్వంలో నందిగామలో రూ.154 కోట్ల విలువైన అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ అభివృద్ధిని చూసి ఓర్వలేక కడుపుబ్బరం తో వసూల్ బ్రదర్స్ విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. గత వైసీపీ పాలనలో వాళ్ళు నందిగామను భ్రష్టు పట్టించారని విమర్శించారు. నందిగామలో దేవినేని వెంకటరమణ వంద పడకల వైద్యశాల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, రూ.103 కోట్లతో రక్షిత మంచినీటి పథకం పనులు చేపట్టామని తెలిపారు. త్వరలో నందిగామ ప్రజలకు కృష్ణా జలాలు అందుబాటులోకి రానున్నాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బీజేపీ అధ్యక్షుడు రామ్ మాధవ్ పర్యవేక్షణలో సమర్థులైన కూటమి అభ్యర్థులను ఎంపిక చేసినట్లు తెలిపారు. నందిగామ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి శాఖమూరి వంశీధర్‌తో పాటు మొత్తం 31 మంది కూటమి అభ్యర్థులను ప్రజలు ఆదరించాలని కోరారు. కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనే లక్ష్యంగా పనిచేస్తోందని, శాసనసభ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల్లో చాలా వరకు అమలు చేశామని తెలిపారు. మిగిలిన హామీలను కూడా నెరవేర్చేందుకు కార్యాచరణ రూపొందించినట్లు చెప్పారు. 'చెప్పాం చేస్తున్నాం' కార్యక్రమం ద్వారా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు

గాలివీడులో హోరెత్తిన కూటమి ప్రచారం

శ్రీ సీతారామాలయం ఆలయంలో ప్రత్యేక పూజలు, పాల్గొన్న మంత్రి మండిపల్లి ప్రసాద్‌రెడ్డి, జడ్పీటీసీ అభ్యర్థి ప్రసాద్‌బాబు

రాయచోటి (చైతన్యరథం): అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం గాలివీడు మండలంలోని తూముకుంట, వెలిగల్లు గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారం ఉత్సాహభరితంగా సాగింది. శ్రీ సీతారామాలయం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించిన రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాలివీడు జడ్పీటీసీ అభ్యర్థి సుగవాసి ప్రసాద్ బాబు, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు మండిపల్లి లక్ష్మి ప్రసాద్ రెడ్డితో కలిసి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

అడుగడుగునా ప్రజల ఆత్మీయ పలకరింపులు... మహిళల మంగళహారతులు... పూలదండలతో ఘన స్వాగతాలు... కార్యకర్తల నినాదాలతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ప్రజలతో మమేకమవుతూ వారి సమస్యలను తెలుసుకుంటూ, గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలనే లక్ష్యంతో నాయకులు ముందుకు సాగారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేశ్ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ అభివృద్ధి లక్ష్యాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ నాయకులు ప్రచారాన్ని కొనసాగించారు. ప్రజల ఆదరాభిమానాల మధ్య సాగిన ఈ ప్రచార కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కూటమి శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థులకు మద్దతుగా బలిజల ఆత్మీయ సమావేశం



మదనపల్లి (చైతన్యరథం): శ్రీకృష్ణ కల్యాణ మండపంలో బలిజ సేవా సమితి ఆధ్వర్యంలో బలిజ కులస్తుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులకు బలిజ సామాజిక వర్గం అండగా నిలవాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాలివీడు జడ్పీటీసీ అభ్యర్థి సుగవాసి ప్రసాద్ బాబు మాట్లాడుతూ, స్థానిక ఎన్నికల్లో కూటమి బలపరిచిన అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ ఐక్యంగా కృషి చేయాలని, అభ్యర్థులకు మద్దతుగా నిలిచి అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు తమ వంతు సహకారం అందించాలని కోరారు. సమాజ ఐక్యత, అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాలివీడు జడ్పీటీసీ అభ్యర్థి సుగవాసి ప్రసాద్ బాబు, మదనపల్లి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి శ్రీరామ్ చినబాబు, జనసేన నాయకులు రాందాస్ చౌదరి, నాయకులు రెడ్డిశేఖర్, మార్కెట్ యార్డ్ చైర్మన్ జంగాల శివరాం, మదనపల్లి బలిజ సంఘం అధ్యక్షులు ధూరా విజయ్ కుమార్ , పసుపులేటి సూర్యనారాయణ, మదనపల్లి రూరల్ అభ్యర్థి కోప్పల రమ్య, టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్, రాయల్ యూత్ సొసైటీ అధ్యక్షుడు ప్రసాద్ కుమార్, గాజుల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమాభివృద్ధిని చూసి

కూటమి అభ్యర్థులను గెలిపించండి

టీడీపీ యువ నాయకుడు మద్దులూరి గౌరీ అమర్నాథ్ పిలుపు

చీరాల (చైతన్యరథం): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అభివృద్ధి, సంక్షేమం ఎలా పరుగులు పెడుతున్నాయో ప్రజలంతా చూస్తున్నారని చీరాల నియోజకవర్గ యువ నాయకుడు మద్దులూరి గౌరీ అమర్నాథ్ అన్నారు. చీరాల పట్టణ స్థానిక కూటమి అభ్యర్థి 28 వ వార్డ్ మల్లెల సుప్రజ 31 వ వార్డ్ మల్లేశ్వరి కూటమి పార్టీ మున్సిపల్ చైర్ పర్సన్ అభ్యర్థి హానీ స్పందన విజయమే లక్ష్యంగా ప్రచార కార్యక్రమంలో చీరాల నియోజకవర్గ యువ నాయకుడు మద్దులూరి గౌరీ అమర్నాథ్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. ఇదే అభివృద్ధి ప్రతి వార్డుకు నేరుగా చేరాలంటే మున్సిపాలిటీ ఎన్నికల్లో కూటమి నాయకులను ఆశీర్వదించాలని కోరారు. కూటమి బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించి, మన ప్రాంతాల అభివృద్ధికి ప్రజలే శ్రీకారం చుట్టాలని మనస్ఫూర్తిగా కోరారు. "చెప్పాం... చేస్తున్నాం" అన్న నినాదంతో కూటమి ప్రభుత్వం స్థానిక ఎన్నికల్లో ప్రజల ముందుకు వచ్చిందన్నారు. మాట నిలబెట్టుకున్నాం కాబట్టే గర్వంగా ప్రజల ముందుకు వచ్చి ఓటు అడుగుతున్నామన్నారు. స్థానిక ఎన్నికల్లో కూడా తమను గెలిపించి జరుగుతున్న అభివృద్ధిని, ఇస్తున్న సంక్షేమాన్నీ కొనసాగేలా మద్దతునివ్వాలన్నారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ.. చీరాల పట్టణం అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలవాలన్నా, ఎలాంటి రాజకీయ రగడలు లేని ప్రశాంతమైన సుందరమైన పట్టణంగా రూపుదిద్దుకోవాలన్నా కూటమి ప్రభుత్వ అభ్యర్థుల గెలుపు ఎంతో కీలకమని అభిప్రాయపడ్డారు. ఎమ్మెల్యే ఎం.ఎం. కొండయ్య నాయకత్వంలో చీరాల మున్సిపాలిటీలో చైర్మన్ పీఠంతో పాటు మెజారిటీ కౌన్సిలర్ స్థానాలను కూటమి పార్టీలు ఘనవిజయం సాధిస్తాయని స్థానిక ప్రజలు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు నినాదాలతో హోరెత్తించడంతో ప్రాంతమంతా పండుగ వాతావరణం నెలకొంది. స్థానిక ప్రముఖులు, కూటమి పార్టీల నాయకులు, మిత్రపక్షాల నేతలు మహిళా నాయికలు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

'నారీ భేరి స్త్రీ శక్తి' పాదయాత్రకు భారీ స్పందన

పాల్గొన్న మంత్రి ఆనం, ఆయన కుమార్తె లీల కైవల్య

ఆత్మకూరు (చైతన్యరథం): ఆత్మకూరు మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలుగుదేశం పార్టీ ఎన్డీయే కూటమి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన 'నారీ భేరి స్త్రీ శక్తి' పాదయాత్ర ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, కుమార్తె లీల కైవల్య ఈ కార్యక్రమంలో పాల్గొనడంతో పాదయాత్రకు ప్రత్యేక ఆకర్షణ ఏర్పడింది. మహిళా నాయకులు, కార్యకర్తలు, కూటమి శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొని మహిళా శక్తిని చాటారు. గురువారం మధ్యాహ్నం 2 గంటలకు సత్రం సెంటర్ నుంచి ప్రారంభమైన పాదయాత్ర మహాలక్ష్మి సెంటర్, పాత మున్సిపల్ బస్టాండ్ సెంటర్ మీదుగా బీఎస్ఆర్ సర్కిల్ వరకు కొనసాగింది. దారి పొడవునా మహిళలు కోలాటాలు, నృత్యాలతో ఉత్సాహంగా పాల్గొనగా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వాన్ని కొనియాడుతూ చేసిన నినాదాలు పాదయాత్రలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఇంటింటికీ వెళ్లి మహిళలతో మమేకమైన లీల కైవల్య: మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కుమార్తె లీల కైవల్య మహిళా నాయకులు, కార్యకర్తలతో కలిసి పాదయాత్రలో చురుగ్గా పాల్గొన్నారు. పట్టణంలోని ప్రజలను, మహిళలను ఆప్యాయంగా పలకరిస్తూ, వారి సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగారు. ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ, మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. మహిళలతో మమేకమవుతూ, వారి సాధకబాధకాలను తెలుసుకుంటూ సాగిన ఈ పాదయాత్ర మహిళల్లో ఉత్సాహాన్ని నింపింది. మహిళలు రాజకీయాల్లోనూ, సామాజిక రంగాల్లోనూ చురుకైన పాత్ర పోషిస్తూ నాయకత్వ బాధ్యతలు చేపట్టాలన్న సందేశాన్ని ఈ కార్యక్రమం చాటిచెప్పింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం మహిళల సంక్షేమం, అభ్యున్నతి, ఆర్థిక స్వావలంబనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని నాయకులు పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి, కుటుంబంతో పాటు సమాజ పురోగతిలోనూ భాగస్వాములు కావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. మహిళల ఆర్థిక సాధికారతకు, స్వయం సహాయక సంఘాల బలోపేతానికి, మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలు వారి జీవితాల్లో సానుకూల మార్పులకు దోహదపడుతున్నాయని వివరించారు. మహిళలకు సముచిత గౌరవం కల్పిస్తూ, వారి అభిప్రాయాలకు విలువనిస్తూ, రాజకీయాల్లోనూ తగిన ప్రాధాన్యత కల్పించడమే నిజమైన మహిళా సాధికారతకు మార్గమని పేర్కొన్నారు. మహిళా శక్తి ఐక్యంగా ముందుకు సాగితే సమాజంలో మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని, మహిళల భాగస్వామ్యంతో ప్రజాస్వామ్యం మరింత బలోపేతమవుతుందని నాయకులు అభిప్రాయపడ్డారు. ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి డాక్టర్ బొమ్మిరెడ్డి షకీలా గారితో పాటు వివిధ వార్డుల కౌన్సిలర్ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ ఈ పాదయాత్ర నిర్వహించారు. పట్టణ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, మహిళల భద్రత, గౌరవం, మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని నాయకులు ప్రజలను కోరారు. పాదయాత్రలో మహిళా నాయకులు, కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ ఎన్డీయే కూటమి నాయకులు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. కోలాటాలు, నృత్యాలు, ఉత్సాహభరిత నినాదాలతో సాగిన 'నారీ భేరి స్త్రీ శక్తి' పాదయాత్ర ఆత్మకూరు మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

అభివృద్ధికి కూటమి.. అరాచకానికి వైసీపీ!

స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏ పార్టీకి ఓటు అన్నది ప్రజలే నిర్ణయిస్తారు, ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే పరిటాల

ఎమ్మెల్యే సునీతను కలిసిన కనగానపల్లి ఏకగ్రీవ ఎంపీటీసీలు

రాప్తాడు (చైతన్యరథం): కూటమి ప్రభుత్వానిది అభివృద్ధి మార్క్ పాలన అయితే.. వైసీపీది అరాచక పాలన అని.. ఏ పార్టీకి ఓటు వేయాలన్నది ప్రజలే నిర్ణయిస్తారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె ఆత్మకూరు మండల కేంద్రంలో విస్తృతంగా పర్యటించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థులతో కలిసి ఆమె ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే సునీతకు కాలనీల్లో ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ ప్రచారంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత రెండేళ్లుగా చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. గత సార్వత్రిక ఎన్నికల్లో ఆత్మకూరు మండలం ప్రజలు తనకు మంచి మెజారిటీ ఇచ్చి గెలిపించారన్నారు. ఈ రెండేన్నరేళ్ల కాలంలో ఇచ్చిన మాట ప్రకారం ప్రతి గ్రామంలోనూ నిరంతరాయంగా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న రోడ్లు పూర్తి చేశామన్నారు. ఒక్క ఆత్మకూరు మండలంలోనే ఈ రెండేళ్లలో ?80 కోట్లకు పైగా నిధులతో అంతర్గత రోడ్లు, బి.టి రోడ్లు, వాటర్ ప్లాంట్లు, సచివాలయాలు మరియు విద్యుత్ సబ్‌స్టేషన్లను నిర్మించామన్నారు. మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ డ్వాక్రా సంఘాలకు బ్యాంక్ లింకేజ్ మరియు స్త్రీ నిధి కింద ఆత్మకూరు పంచాయతీలోనే రూ.12.71 కోట్లు నేరుగా లబ్ధిదారులకు అందజేశారు. నియోజకవర్గంలో రోడ్డు కనెక్టివిటీ బలోపేతం కోసం 200కోట్లు వెచ్చించామన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా 'అన్నదాత సుఖీభవ' కింద రూ.136 కోట్లు, ఎస్సీ, ఎస్టీ, చిన్న సన్నకారు రైతులకు డ్రిప్, స్ప్రింక్లర్ల సబ్సిడీ కోసం రూ.68 కోట్లు పంపిణీ చేశారమన్నారు. విద్యా రంగానికి అత్యున్నత ప్రాధాన్యతనిస్తూ 'తల్లికి వందనం' పథకానికి రూ.110 కోట్లు కేటాయించామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి జల జీవన్ మిషన్ ద్వారా ఆత్మకూరు మండల జూటూ పథకానికి రూ.35 కోట్లు నిధులు కేటాయించినట్టు వివరించారు. నియోజకవర్గంలో పారిశ్రామిక ప్రగతి, ఉపాధి కల్పన కోసం రూ. 330 కోట్లతో రేమాండ్స్ పరిశ్రమను, రూ.109 కోట్లతో ఎంఎస్ఎంఈ పార్కు, రామగిరిలో 300 మెగావాట్ల సోలార్ ప్లాంట్‌ను ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. గ్రామాల్లో మరింత ప్రగతి జరగాలంటే కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె పిలుపునిచ్చారు.

ఎమ్మెల్యే సునీతను కలిసిన కనగానపల్లి ఏకగ్రీవ విజేతలు

కనగానపల్లి మండలానికి చెందిన ఏకగ్రీవ ఎంపీటీసీలు ఎమ్మెల్యే పరిటాల సునీతను కలిసారు. నియోజకవర్గ వ్యాప్తంగా 24చోట్ల ఎంపీటీసీలు ఏకగ్రీవం కాగా.. ఇందులో కనగానపల్లి మండలానికి చెందిన వారు అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సునీతను మర్యాదపూర్వకంగా కలిశారు.

తగరకుంట ఎంపీటీసీగా ఏకగ్రీవంగా ఎన్నికైన సాకే స్వాతి, వేపకుంట ఎంపీటీసీగా ఏకగ్రీవంగా ఎన్నికైన చిన్న కుళ్లాయప్ప, కే.ఎన్.పాళ్యం ఎంపీటీసీగా ఏకగ్రీవంగా ఎన్నికైన జోగి ఆంజనప్పలు ఆయా గ్రామాల ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే సునీతకు కృతజ్ఞతలు తెలిపారు. నూతన ఎంపీటీసీలకు శాలువాలు కప్పి అభినందనలు తెలుపుతూ, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గ్రామాల అభివృద్ధికి బాధ్యతాయుతంగా పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు.

సంక్షేమాభివృద్ధి నినాదంతో ప్రజలోకి వెళ్తున్నాం

కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

కళ్యాణదుర్గం (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమం అభివృద్ధిని రెండు కళ్ళుగా చూసుకుంటూ పాలన సాగిస్తున్నామని కళ్యాణదుర్గ ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. అంతేకాకుండా గతంలో వైసీపీ ప్రభుత్వంలో విద్యార్థులకు జగనన్న గోరుముద్ద, జగనన్న కోడిగుడ్డు, జగనన్న గరిట, అంటూ నానా రకాలుగా ఇబ్బందులు పెట్టి నాణ్యత లేని భోజనాన్ని విద్యార్థులకు ఇచ్చారని నేడు కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఎంతో మంది ఆకలి తీర్చిన డొక్కా సీతమ్మ పేరుతో మధ్యాహ్న భోజనాన్ని సన్నబియ్యంతో అందిస్తున్నారన్నారు. విద్యకు పెద్దపీట వేయడమే కాకుండా విద్యార్థులు ఎక్కడా కూడా స్కూలుకు దూరం కాకుండా వారిని పాఠశాలకు వచ్చేలా చర్యలు తీసుకుంటున్నారని ఎమ్మెల్యే సురేంద్రబాబు పేర్కొన్నారు. కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని ముదిగల్లు గ్రామంలో కూటమి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి బుట్నా లక్ష్మీ తిమ్మరాజు, కౌన్సిలర్ అభ్యర్థులు శైలజ, వెంకటలక్ష్మి ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పాల్గొని గ్రామంలోని ఓటర్లను కలసి కూటమి అభ్యర్థులకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ వైసీపీ పాలనలో పాలన గాడి తప్పడమే కాకుండా కనీసం విద్యార్థులకు కూడా ఎలాంటి సౌకర్యాలు కల్పించకుండా విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేశారని చివరికి పిల్లలు తినే భోజనం పేరు కూడా జగనన్న గోరుముద్ద, జగనన్న గుడ్డు, జగనన్న గరిట, జగనన్న చిక్కి అంటూ నాసిరకమైన భోజనాన్ని అందించడంతోపాటు పిల్లలను విద్యకు దూరం చేశారని ఎద్దేవా చేశారు. అంతేకాకుండా కూటమి ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు ప్రతిష్టాత్మకంగా విద్యకు ప్రాధాన్యత ఇస్తూ వారి భవిష్యత్తును తీర్చేదిద్దే విధంగా ముందుకు సాగుతున్నారని, మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలంటే కూటమి అభ్యర్థులకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని తద్వారా మున్సిపాలిటీలో మరింత మెరుగైన సేవలు అందించేందుకు వీలు కలుగుతుందని ఓటర్లను అభ్యర్థించారు

డంపింగ్ యార్డ్ రహిత అనంతను చూపిస్తాం

అండర్ గ్రౌండ్ డ్రైనేజీతో వైసీపీ నోరు మూయిస్తాం

ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే దగ్గుపాటి హామీలు

అనంతపురం (చైతన్యరథం): డంపింగ్ యార్డ్ రహిత అనంతపురం తో పాటు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తీసుకొచ్చి, వైసీపీ నోరు మూయిస్తామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన నగరంలోని పలు డివిజన్లలో విస్తృతంగా పర్యటించారు. 37,36, 38, 39 డివిజన్లలో ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. 37వ డివిజన్ దాసరి చంద్రకళ, 36వ డివిజన్ మల్లీశ్వరి, 38 కురుబ నారాయణస్వామి, 39 జయప్పతో కలిసి ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. కాలనీల్లో ప్రజల నుంచి అనూహ్య స్పందన కనిపించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ గత రెండున్నర ఏళ్ల కూటమి పాలనలో అనంతపురం నగరంలో 350 కోట్లతో రికార్డు స్థాయిలో రోడ్లు, డ్రైనేజీలు వంటి మౌలిక వసతులు కల్పించామన్నారు. నగర సమగ్ర వికాసానికి, డంపింగ్ యార్డ్ రహిత అనంతపురాన్ని చూపాలన్నా ఇక్కడ బీజేపీ మేయర్ అభ్యర్థి అజేష్ బాబు గెలవడం చారిత్రాత్మక అవసరమని, ఆయన ఉంటేనే కేంద్రం నుండి నిధుల వరదలా వస్తాయని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రూ. 10 లక్షల కోట్ల మేర అసాధారణ అప్పులు చేసి రాష్ట్రాన్ని ముంచడం వల్లే నిధులు లేక నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తి కాలేదని.. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఆ ప్రాజెక్టును కచ్చితంగా పూర్తి చేస్తామన్నారు. పార్కులను కూడా భారీగా డెవలప్‌మెంట్ చేస్తామని భరోసా ఇచ్చారు. నాలుగు సార్లు ఎంపీగా, ఒకసారి ఎమ్మెల్యేగా గెలిచిన వైసిపి నేత అనంత వెంకటరామిరెడ్డి నగరానికి చేసింది ఏమీ లేదని, వంకర టింకర రోడ్లు వేయించి, తన తండ్రి విగ్రహం ఏర్పాటు చేసుకోవడం తప్ప ఆయన మార్క్ ప్రగతి శూన్యమని ఎద్దేవా చేశారు. వారికి అభివృద్ధిపై కనీస అవగాహన లేకనే తమపై అడ్డగోలు విమర్శలు చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వంపై అరాచకాల ఆరోపణలు చేస్తున్న ఎసీపీనేతలే గతంలో కంటి అద్దాల దుకాణాలకు, ఇళ్లకు సంబంధించి దౌర్జన్యంగా డబుల్ రిజిస్ట్రేషన్లు చేసుకున్నారని ఆరోపించారు. అనంత వెంకటరామిరెడ్డి ఇల్లు ఐటీఐ ప్రాంగణంలో ఉందని, దానిపై త్వరలోనే అధికారికంగా పూర్తి స్థాయి సర్వే నిర్వహిస్తామని ఎమ్మెల్యే హెచ్చరించారు. అలాగే వెంకటరామిరెడ్డి గతంలో బీసీలను ఇబ్బంది పెట్టిన విషయాలను ప్రస్తావించారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవతో రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని, సుమారు రూ. 20 లక్షల కోట్ల పెట్టుబడులతో భారీగా ఉద్యోగాల కల్పన జరగబోతోందన్నారు. పరిశ్రమలు కూడా వేగంగా వస్తున్నాయని, రాబోయే రెండేళ్లలో రాష్ట్ర ప్రగతి ఊహించని స్థాయిలో మారుతుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు.

శింగనమల (చైతన్యరథం): బుక్కరాయసముద్రం మండలం జడ్పీటీసీ ఎంపీటీసీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు బండి ఉజ్జినమ్మ, బండారు నారాయణస్వామిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ గురువారం ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ దిసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డి, రామలింగారెడ్డి, పర్వతనేని శ్రీధర్ బాబు, పసుపుల శ్రీరామ్ రెడ్డి కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బుక్కరాయసముద్రం మండలం టీడీపీకి ఉన్న బలమైన ప్రజా మద్దతును మరోసారి చాటాలని, జడ్పీటీసీ ఎంపీటీసీ ఎన్నికల్లో అభ్యర్థులకు మద్దతు తెలపాలని నాయకులు కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో మండల కన్వీనర్ స్థానిక నాయకులు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు క్లస్టర్లు యూనిట్లు నాయకులు కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.

లాస్ ఏంజిల్స్‌లో ఘనంగా ఆయుర్వేద దినోత్సవం

లాస్ ఏంజిల్స్: అమెరికాలోని లాస్ ఏంజిల్స్‌లో భారత కాన్సులేట్ జనరల్ ఆధ్వర్యంలో 'ఆయుర్వేద దినోత్సవం-2026' వేడుకలు ఘనంగా జరిగాయి. ఆయుర్వేద నిపుణులు, పరిశోధకులు, ఆరోగ్య రంగానికి చెందిన ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భారతదేశ ప్రాచీన వైద్య విధాన ప్రాశస్త్యాన్ని, ఆధునిక ఆరోగ్య సంరక్షణలో దాని అవసరాన్ని ఈ సందర్భంగా ప్రముఖులు వివరంగా చర్చించారు. ఈ ఏడాది ఆయుర్వేద దినోత్సవాన్ని "ప్రజలు, భూగోళం, నివారణ" (People, Planet, Prevention) అనే ప్రత్యేక ఇతివృత్తంతో నిర్వహించారు. వ్యాధులు రాకుండా ముందుగానే అరికట్టడం, ప్రకృతితో ముడిపడిన జీవనశైలిని అలవర్చుకోవడం, సమగ్ర ఆరోగ్య సంరక్షణలో ఆయుర్వేదం పోషించే కీలక పాత్రను ఈ వేడుక ప్రత్యేకంగా చాటిచెప్పింది.

ఈ వేడుకల్లో ప్రముఖ వేద పండితుడు, 'అమెరికన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ వేదిక్ స్టడీస్' వ్యవస్థాపక డైరెక్టర్, పద్మభూషణ్ గ్రహీత డాక్టర్ డేవిడ్ ఫ్రాలీ (పండిట్ వామదేవ శాస్త్రి) ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పాశ్చాత్య దేశాలకు ఆయుర్వేదం, యోగా, వేదాంతజ్ఞానాన్ని పరిచయం చేయడంలో ఆయన విశేష కృషి చేశారు. ప్రముఖ ఆధ్యాత్మిక గురువు, యోగాచార్య యోగిని శంభవి జీ కూడా పాలుపంచుకున్నారు. భక్తి యోగా, మంత్ర యోగా, ఆయుర్వేద సంప్రదాయాలను ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేయడంలో ఆమె పాత్రను సదస్సు కొనియాడింది.

ఆకట్టుకున్న ప్యానెల్ చర్చలు, యోగా సెషన్లు...

ఆరోగ్య పరిరక్షణపై అవగాహన పెంచేందుకు పలువురు నిపుణులతో రెండు ప్రత్యేక ప్యానెల్ చర్చలు నిర్వహించారు. డాక్టర్ శీలా గోవిందరాజన్ వ్యాఖ్యాతగా వ్యవహరించిన మొదటి ప్యానెల్‌లో వైద్య జయగోపాల్ పర్ల, మంజుష వింజామూరి, డాక్టర్ కుణాల్‌కపూర్ తమ అభిప్రాయాలను పంచుకున్నారు. వైద్య రాజేష్ కన్వర్ నేతృత్వంలోని రెండో ప్యానెల్‌లో ఎస్.ప్రసాద్ వింజామూరి, అనుపమ కిళక్కెవీట్టిల్, భారతి వెంకటాచలపతి పాల్గొన్నారు. డాక్టర్ మెలీనా ఇంటరాక్టివ్ సెషన్, ఈషా ఫౌండేషన్, ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధులు నిర్వహించిన వెల్‌నెస్ సెషన్లు సభను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

ఆయుర్వేద ప్రదర్శనశాలలు...

కార్యక్రమంలో భాగంగా భారత సంప్రదాయ ఉత్పత్తులు, చికిత్సలపై ప్రత్యేక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. భారత కాన్సులేట్ ఆధ్వర్యంలో ఇండియా-యుఎస్ ట్రేడ్ పోర్టల్, చిరుధాన్యాల ప్రాముఖ్యతను వివరించే స్టాల్స్‌ను ప్రదర్శించారు. ఆత్రేయ హెర్బ్స్, ఇషా ఫౌండేషన్, చండిక, రస్వేద హీలింగ్, NAMACB వంటి పలు ఆయుర్వేద, ఆరోగ్య సంస్థలు తమ ఉత్పత్తులు, సేవలపై సందర్శకులకు అవగాహన కల్పించాయి.

భారత కాన్సుల్ జనరల్ డాక్టర్ కేజే శ్రీనివాస... ఆయుర్వేద వైద్యులు, పరిశోధకులు, నిపుణుల సేవలను ప్రత్యేకంగా కొనియాడారు. సంప్రదాయ వైద్య రంగాన్ని ప్రపంచ స్థాయిలో ముందుకు తీసుకెళ్లేందుకు వారు చేస్తున్న కృషిని అభినందించారు. అమెరికాలో భారతీయ ప్రాచీన వైద్య విధానమైన ఆయుర్వేదంపై మరింత అవగాహన పెంచేందుకు లాస్ ఏంజిల్స్ కాన్సులేట్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

నందమూరి ఫాన్స్.కామ్ తరపున

రూ.లక్ష ఆర్థిక సాయం

అనారోగ్యంతో బాధపడుతున్న విజయవాడ వాసికి అమెరికా, జర్మనీల్లోని బాలయ్య అభిమానుల చేయూత

విజయవాడ (చైతన్యరథం): అమెరికా, జర్మనీతో పాటు పలు దేశాల్లోని బాలకృష్ణ అభిమానులు తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. అనారోగ్య సమస్యతో బాధపడుతున్న విజయవాడకు చెందిన కార్పెంటర్ శైలేంద్ర శర్మకు నందమూరి ఫాన్స్.కామ్ తరుపున రూ.లక్ష ఆర్థిక సాయం అందజేశారు. విజయవాడలో అతడిని కలిసి నగదు చెక్కును నందమూరి ఫాన్స్.కామ్ ప్రతినిధులు అందజేశారు. నందమూరి అభిమానుల సాయానికి శైలేంద్ర శర్మ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. వారి ఆర్థిక సాయాన్ని జీవితాంతం గుర్తుపెట్టుకుంటామని భావోద్వేగానికి గురయ్యారు. నందమూరి అభిమానుల ఔదార్యాన్ని వైద్యులు అభినందించారు. ప్రజలకి కష్టం వచ్చినప్పుడు, విపత్కర సమయాల్లో బాలయ్య అభిమానులు తాము ఎప్పుడూ ముందుంటామని నందమూరి ఫాన్స్.కామ్ ప్రతినిధులు తెలిపారు. సోషల్ మీడియా ద్వారా శైలేంద్ర శర్మ మమ్మల్ని అభ్యర్థించారు. తన అనారోగ్య సమస్యల్ని వివరించి సాయం కోరారు. దీంతో సత్వరం స్పందించి సాయం చేశాం. వైద్యులతో మాట్లాడి అన్ని రకాలుగా సాయం అందించాలని కోరాం. అభిమానులంటే సినిమాలు విడుదలైనప్పుడు హడావుడి చేయడం, సోషల్ మీడియాలో యుద్ధాలు చేయడమే కాదు... ఇలా బాధితులకు అండగా నిలవడం అని వారు తెలిపారు. కార్యక్రమంలో వివేక్, పవన్ చౌదరి, రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

'నాట్స్' మిచిగన్ చాప్టర్ ప్రారంభం

మిచిగన్: ఉత్తర అమెరికా తెలుగు సంఘం (NATS) తన మిచిగన్ చాప్టర్‌ను ఘనంగా ప్రారంభించింది. దసరా వేడుకల్లో భాగగా ఫార్మింగ్టన్ హిల్స్ మనోర్‌లో జరిగిన ప్రారంభోత్సవానికి నాట్స్ కుటుంబ సభ్యులు, ప్రముఖులు, హితైషులు హాజరయ్యారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు, ఐక్యత ప్రతిబింబించేలా ఈ వేడుక సాగింది. నాట్స్ చైర్మన్ కిశోర్ కంచర్ల, అధ్యక్షుడు రాజ్ అల్లాడ, మిచిగన్ చాప్టర్ నేతలు, ఇతర సభ్యుల సమక్షంలో జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైంది. శాస్త్రీయ నృత్యాలు, సంగీత కచేరీలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా భారత్‌తో పాటు అమెరికాలో చేపడుతున్న పలు సామాజిక సేవా కార్యక్రమాల గురించి వివరించారు. అమెరికాలోని వివిధ కమ్యూనిటీ అవసరాల కోసం నాట్స్ 6 లక్షల డాలర్లకు పైగా నిధులు సేకరించినట్టు చెప్పారు. వివిధ రంగాల్లో తెలుగు పరిరక్షణ కోసం కృషి చేసిన పలువురిని నాట్స్ మిచిగన్ చాప్టర్ సత్కరించింది.

కొత్త నాయకత్వ వివరాలు:

శ్రీదేవి మనేపల్లి (చాప్టర్ కో-ఆర్డినేటర్), మాహి బొల్లవరం (జాయింట్ కో-ఆర్డినేటర్), రవి చాలంటి (ఈవెంట్స్ అండ్ లాజిస్టిక్స్), హేమ సూరపరాజు (ట్రెజరర్), జ్యోతి జవ్వాది (సభ్యత్వ విభాగం), అనుపమ దివాకర్ల (పీఆర్, మీడియా)

ఉట్టిపడిన తెలుగు సంస్కృతి

'వాల్ట్ డిస్నీ వరల్డ్' వేదికపై అలరించిన కూచిపూడి నృత్య రూపకాలు

వాషింగ్టన్: అంతర్జాతీయ వేదికపై మన తెలుగు సంస్కృతికి అత్యంత గర్వకారణమైన ఘట్టం ఆవిష్కృతమైంది. వాల్ట్ డిస్నీ వరల్డ్ వేదికపై కూచిపూడి నృత్య రూపకం ప్రదర్శితమైంది. వాషింగ్టన్‌లోని మేజికల్ ప్లేస్‌గా ప్రసిద్ధి పొందిన 'వాల్ట్ డిస్నీ వరల్డ్'లో కొత్త చరిత్ర లిఖించారు. ఆంధ్రప్రదేశ్‌కి సంబంధించిన అత్యంత శాస్త్రీయ నృత్య రూపకమైన కూచిపూడిని ఫ్లోరిడాలోని 'దివాళీ డాన్స్ ఫెస్ట్' వేదికపై ప్రదర్శించారు. ఐకానిక్ నిమో థియేటర్‌లో 1,600 మందికి పైగా ప్రేక్షకుల సమక్షంలో కళాకారులు అద్భుతమైన ప్రదర్శన ఇచ్చారు. గురు డాక్టర్ సాహితి, 'సాహితి కూచిపూడి కళాక్షేత్రం' నేతృత్వంలో ఈ కూచిపూడి అంశాన్ని అత్యంత వైభవంగా ప్రదర్శించారు. అనూష అనే అమ్మాయి పరమశివునిగా, ఆర్యవీర్ శ్రీకృష్ణుని వేషధారణలో ప్రదర్శన ఆకట్టుకుంది. సుప్రసిద్ధ సాహితీవేత్త, సినిమా రచయిత జొన్నవిత్తుల, ప్రముఖ సంగీత గురువు రామాచారి దీనిని రూపొందించారు. ఆహూతులు ప్రదర్శనలను చూసి మంత్రముగ్ధులయ్యారు.

ఎన్సీఎల్టీ, ఎన్సీఎలఏటీ నియామకాలపై

సుప్రీంకోర్టు ఆగ్రహం

న్యూఢిల్లీ: ఎన్సీఎల్టీ, ఎన్సీఎలఏటీ పనితీరుపై సుప్రీంకోర్టు ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. వాటిని కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పూర్తిగా హైజాక్ చేసిందంటూ సంచలన వ్యాఖ్యలు చేసింది. ట్రిబ్యునళ్ల స్వయంప్రతిపత్తిపై ప్రశ్నలు సంధిస్తూ కాంట్రాక్టు నియామకాలతో జ్యుడీషియల్ సభ్యులను ఇబ్బందులకు గురిచేయడంపై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ తీవ్ర అసహనం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ప్రైవేట్ కంపెనీల ద్వారా కాంట్రాక్టు నియామకాలను తక్షణమే నిలిపివేయాలని సూచించారు. యపీఎస్సీ, ఎసఎస్సీ ద్వారా పారదర్శకంగా, క్రమబద్ధమైన నియామకాలు చేపట్టాలని సీజేఐ సూచించారు. ట్రిబ్యునళ్ల అధ్యక్షులకే నియామకాల విషయంలో పూర్తి స్వయంప్రతిపత్తి ఉండాలని స్పష్టం చేశారు. కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ట్రిబ్యునళ్లను తన ఆధీనంలో ఉంచు కోవాలని చూడటం శోచనీయమని సీజేఐ ధర్మాసనం మండిపడింది. తాత్కాలిక ఉపశమనంగా ప్రభుత్వ శాఖల నుంచి డిప్యుటేషన్‌పై సిబ్బందిని తీసుకోవాలని సూచించింది. గతంలో కాంట్రాక్టు ఉద్యోగులు ఒరిజినల్ రికార్డులతో పారిపోయిన ఘటనలనూ ధర్మాసనం గుర్తుచేసింది. మరోవైపు ఆరేళ్లుగా పని చేస్తున్న కాంట్రాక్టు సిబ్బందిని రాత్రికి రాత్రే తొలగించ వద్దని న్యాయస్థానానికి సీనియర్ అడ్వకేట్ మీనాక్షి అరోరా విజ్ఞప్తి చేశారు.

లైంగిక వేధింపుల కేసులో

టీవీకే నేత అరెస్టు

తమిళనాడులో విద్యార్థినిని లైంగికంగా వేధించాడనే ఆరోపణలతో తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీకి చెందిన స్థానిక నేతను పోలీసులు అరెస్ట్ చేశారు. భారీ వర్షం పడుతున్న సమయంలో కారులో లిఫ్ట్ ఇస్తానని నమ్మించి, కాలేజీ విద్యార్థినిపై లైంగిక వేధింపులకు పాల్పడినట్టు బాధితురాలి కుటుంబ సభ్యులు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపింది. బాధితురాలు ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం... తమిళనాడులోని కన్యాకుమారికి చెందిన పీజీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని, ఆమె స్నేహితురాలు కాలేజీ ముగిసిన తర్వాత బస్సు కోసం వేచి చూస్తున్నారు. అదే సమయంలో కారులో అటుగా వెళ్తున్న టీవీకే సెంట్రల్ డిస్ట్రిక్ట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడైన క్రిస్టోఫర్.. వారికి లిఫ్ట్ ఇస్తానని చెప్పాడు. వర్షం ఎక్కువగా కురుస్తుండటం, బస్సులు కూడా లేకపోవడంతో ఆ ఇద్దరు పీజీ విద్యార్థినులు అతడి కారులో ఎక్కారు. మార్గమధ్యంలో ముందుగా ఒక విద్యార్థినిని దింపిన క్రిస్టోఫర్.. మరో విద్యార్థినిని కులశేఖరం వైపు వెళ్తున్నానని నమ్మించి.. కారులో అలాగే చాలా దూరం తీసుకెళ్లాడు. అయితే కొద్దిసేపటి తర్వాత నిర్మానుష్య ప్రాంతంలో కారు ఆపి విద్యార్థినిపై లైంగికంగా వేధించి అక్కడి నుంచి పరారయ్యాడు. బాధిత విద్యార్థిని వెంటనే జరిగిన విషయాన్ని తన తల్లిదండ్రులకు చెప్పడంతో వారు పోలీసులను ఆశ్రయించారు. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడు క్రిస్టోఫర్‌ను అరెస్ట్ చేశారు. ప్రస్తుతం ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.

కులం, మతం, డబ్బుతో దేశాన్ని విభజించాలని చూస్తున్నారు

- మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు

ఢిల్లీ: కులం, మతం, డబ్బుతో కొన్ని శక్తులు దేశాన్ని విభజించాలని చూస్తున్నాయని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. అలాంటి శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. యువత సానుకూల ఆలోచనలతో ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరూ దేశ చట్టాలు, నిబంధనలను పాటిస్తూ తమ బాధ్యతలను నిర్వర్తిస్తే దేశం బలోపేతమవుతుందని హితవు పలికారు. దేశ ప్రజలందరూ వికసిత్ భారత్ కోసం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఢిల్లీలో 'భారత్ కీ సోచ్' మంత్రం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా వికసిత్ భారత్ కోసం పౌరుల విధులపై చర్చా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన వెంకయ్యనాయుడు కీలక ప్రసంగం చేశారు. వికసిత్ భారత్ కోసం ప్రజలంతా పాటుపడాలని విజ్ఞప్తి చేశారు. 'సర్వేజనా సుఖినోభవంతు',



'వసుధైక కుటుంబం' అనే నినాదాలతో భారత్ ముందుకు సాగుతోందన్నారు. సమాజంలో ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములవుతూ దేశభక్తితో మెలగాలని పిలుపునిచ్చారు. దేశంలో నెలకొన్న పరిస్థితులపై ప్రజలు ఆలోచించాలని, అన్ని అంశాలను పరిశీలించిన తర్వాతే ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఓటు ద్వారా ప్రజలు మార్పును సాధించవచ్చని చెప్పుకొచ్చారు. సమాజంలో శాంతియుత వాతావరణం ఎంతో ముఖ్యమని, అనవసర ఆందోళనల వల్ల నష్టం జరుగుతుందని వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. కుటుంబం నుంచి ప్రపంచం వరకు శాంతి ఎంతో అవసరమని చెప్పారు. పిల్లలు మొబైల్ ఫోన్లకు బానిసలు కాకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని సూచించారు. కృత్రిమ మేధ (ఏఐ) కారణంగా ప్రజల ఆలోచనా శక్తి, సృజనాత్మకత తగ్గకూడదని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ దేశానికి మేలు చేయాలనే ఉద్దేశంతో వికసిత్ భారత్ కోసం కృషి చేయాలని వెంకయ్యనాయుడు కోరారు.

సైబర్ మోసాల్లో బాధితులకు బ్యాంకులే పరిహారం చెల్లించాలి

సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

డిజిటల్ సైబర్ మోసాల బాధితులకు ఊరట కల్పించే దిశగా సుప్రీంకోర్టు కీలక చర్యలకు ఉపక్రమించింది. డిజిటల్ మోసాల్లో బాధితులు కోల్పోయిన నగదుకు బ్యాంకులే బాధ్యత వహించేలా నిబంధనలు తీసుకురావాలని తేల్చి చెప్పింది. ఇలాంటి మోసాల్లో నష్టపోయిన వారికి బ్యాంకుల ద్వారానే పరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. డిజిటల్ లావాదేవీల పేరుతో జరుగుతున్న మోసాలను అరికట్టడంలో బ్యాంకుల పాత్ర అత్యంత కీలకమని విచారణ సందర్భంగా ఉన్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. ఖాతాల్లో జరిగే అసాధారణ లావాదేవీలను గుర్తించి, వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్లను అప్రమత్తం చేయడం బ్యాంకుల ప్రాథమిక బాధ్యత అని ధర్మాసనం పేర్కొంది. అనుమానాస్పద లావాదేవీల కారణంగా ఖాతాదారులు తమ సొమ్మును కోల్పోకుండా రక్షణ చర్యలు చేపట్టాలని సూచించింది. ఈ ఏడాది డిజిటల్ నేరాలు 50 శాతం తగ్గినప్పటికీ, బాధితులు రూ.800 కోట్లు కోల్పోవడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. 'డిజిటల్ అరెస్ట్'

పేరుతో అమాయకులను భయపెట్టి డబ్బులు వసూలు చేస్తున్న సైబర్ నేరాలపై సుప్రీంకోర్టు సుమోటోగా విచారణ చేపట్టింది. ఈ కేసులో జోక్యం చేసుకునేందుకు వాట్సాప్ సంస్థకూ అనుమతి ఇచ్చింది. ఈ సందర్భంగా ఇప్పటివరకు 9,400 అనుమానాస్పద ఖాతాలను నిషేధించినట్లు ఉన్నత న్యాయస్థానానికి వాట్సాప్ వెల్లడించింది.

మరోవైపు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిసెంబర్ 31 నుంచి తీసుకురానున్న కేవైసీ సవరణ మార్గదర్శకాలనూ పరిశీలించాలని సుప్రీంకోర్టు నిర్ణయించింది. ఈ మేరకు మార్గదర్శకాలు వర్తించే బ్యాంకుల జాబితాను సమర్పించాలని ఆర్‌బీఐని ఆదేశించింది. నూతన మార్గదర్శకాలు అమలు కానుండటంతో డిజిటల్ అరెస్ట్ మోసాల నియంత్రణలో వాటి ప్రాధాన్యంపై సుప్రీంకోర్టు దృష్టి సారించింది.

ఎల్‌నినో పడగ... మార్చి నాటికి

భారత్‌లో 55వేల మరణాలు!

ఉష్ణోగ్రతలకు సంబంధించిన మరణాల మధ్య ఉన్న సంబంధాల ఆధారంగా రూపొందించిన నమూనా అంచనా మాత్రమే. వాస్తవంగా ఎంతమంది మరణిస్తారో ఈ అంచనా కచ్చితంగా వెల్లడించడం లేదు.

ప్రపంచ వాతావరణ సంస్థ కూడా ఈ ఏడాది

భారతదేశాన్ని ఎల్‌నినో తీవ్రంగా దెబ్బకొట్టనుందా..? ఎల్‌నినో కారణంగా పెరుగుతున్న అసాధారణ ఉష్ణోగ్రతలు రాబోయే నెలల్లో ప్రాణనష్టాన్ని పెంచనున్నాయా..? తాజా పరిశోధన ఆధారిత అంచనాలు ఈ ప్రశ్నలకు ఔననే సమాధానం ఇస్తున్నాయి. అమెరికాలోని షికాగో విశ్వవిద్యాలయానికి చెందిన 'క్లైమేట్ ఇంపాక్ట్ ల్యాబ్' రూపొందించిన న్యూ ట్రాకర్ ప్రకారం.. 2026 అక్టోబరు నుంచి 2027 మార్చి నాటికి భారత్‌లో అధిక వేడి కారణంగా సాధారణ స్థాయికి మించి సుమారుగా 55 వేల మరణాలు సంభవించే అవకాశం వుంది. ఆ మరణాల్లో ఎక్కువ భాగం మార్చి నెలలోనే నమోదయ్యే ప్రమాదం ఉందని న్యూ ట్రాకర్ అంచనా వేసింది. ఇది వాతావరణ సమాచారం, ఉష్ణోగ్రతల అంచనాలు, గతంలో అధిక

ఎల్‌నినో బలంగా ఉందని, డిసెంబరులో గరిష్ఠ స్థాయికి చేరే అవకాశం ఉందని హెచ్చరించింది. దీని ప్రభావాలు 2027 ప్రారంభం వరకు కొనసాగవచ్చని అంచనా వేసింది. న్యూ ట్రాకర్ అంచనాల ప్రకారం.. అక్టోబరు నుంచి వచ్చే ఏడాది మార్చి వరకు ప్రపంచవ్యాప్తంగా అధిక వేడి కారణంగా సాధారణ స్థాయికి మించి సుమారు 3.73 లక్షల మరణాలు సంభవించే అవకాశం ఉంది. అయితే ఈ న్యూ ట్రాకర్ అంచనాలు మరణాలు తప్పనిసరిగా సంభవిస్తాయని చెప్పడం లేదు. ముందస్తు హెచ్చరికలు, తాగునీటి సదుపాయాలు, చల్లదనం కల్పించే కేంద్రాలు, బయట పనిచేసే కార్మికులకు రక్షణ, ఆరోగ్య సేవలను మెరుగుపరచడం ద్వారా ఈ ప్రాణనష్టాన్ని తగ్గించవచ్చని పరిశోధకులు సూచిస్తున్నారు.

నీట్ పేపర్ లీకేజీ కేసు

14 మంది నిందితులపై తీర్పు రిజర్వ్ చేసిన కోర్టు!

దేశవ్యాప్తంగా కలకలం రేపిన 'నీట్ యూజీ' పరీక్ష ప్రశ్నపత్రం లీకేజీ కేసులో ఢిల్లీలోని రౌజ్ అవెన్యూ కోర్టు కీలక పురోగతి సాధించింది. 14 మంది నిందితులపై నేరాభియోగాలు ఖరారు చేసే అంశంపై విచారణ పూర్తి చేసిన న్యాయస్థానం తన తీర్పును రిజర్వ్ చేసింది. నిందితులపై ఏయే విభాగాల కింద చార్జీలు మోపాలో నిర్ణయిస్తూ నవంబరు 18న రౌజ్ అవెన్యూ కోర్టు తీర్పును వెలువరించనుంది.

సీబీఐ విచారణ.. ఛార్జ్‌షీట్‌ల సమర్పణ

కేసు నమోదు: మే 2026లో ఈ పేపర్ లీకేజీ ఘటనపై సీబీఐ కేసు నమోదు చేసి అత్యంత వేగవంతంగా విచారణ పూర్తి చేసింది.

తొలి ఛార్జ్‌షీట్: జూలై 2026లో సీబీఐ 13 మంది నిందితుల పేర్లతో మొదటి ఛార్జ్‌షీట్‌ను సమర్పించింది.

అనుబంధ ఛార్జ్‌షీట్: తదనంతరం దాఖలు చేసిన సప్లిమెంటరీ ఛార్జ్‌షీట్‌లో 14వ నిందితుడిగా శేషారావు బజరంగ్ సూర్యవంశీ పేరును చేర్చింది.

కోర్టు పరిగణన: ఆగస్టు 2026లో సీబీఐ సమర్పించిన ప్రధాన ఛార్జ్‌షీట్‌ను కోర్టు పరిగణలోకి తీసుకుని విచారణ జరిపింది.

ట్రంప్ దాడుల హెచ్చరికల వేళ...

పెంటగాన్ కీలక జనరల్‌పై వేటు

ఇరాన్‌పై ట్రంప్ మరోసారి దాడులకు సిద్ధమవుతున్న వేళ అగ్రరాజ్య రక్షణ శాఖలో కీలక పరిణామం చోటుచేసుకుంది. పెంటగాన్‌లో అత్యున్నత స్థాయి సైనిక వ్యూహకర్తగా వ్యవహరిస్తున్న లెఫ్టినెంట్ జనరల్ బ్రెట్ సిల్వియాను రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ పదవి నుంచి తొలగించారు. ఈ విషయాన్ని రక్షణ శాఖకు సంబంధించిన ఓ అధికారి వెల్లడించారు. అయితే తొలగింపునకు గల కారణాలను ఉన్నతాధికారులు వెల్లడించలేదని ఆయన చెప్పారు. ప్రస్తుతం సిల్వియా స్థానాన్ని భర్తీ చేయలేదని వివరించారు.

అమెరికా జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్‌లో వ్యూహాలు, ప్రణాళికలు, విధానాల విభాగానికి సిల్వియా నేతృత్వం వహించారు. దేశాధ్యక్షుడికి, జాయింట్ చీఫ్స్ చైర్మన్‌కు సైనిక వ్యూహాలకు సంబంధించిన ప్రణాళికలను రూపొందించడం, సమన్వయం చేయడం ఈ విభాగం ప్రధాన బాధ్యత. సుమారు 32 ఏళ్ల సైనిక సేవా అనుభవం ఉన్న సిల్వియా గతంలో 101వ ఎయిర్‌బోర్న్ డివిజన్ కమాండర్‌గా పనిచేశారు. కాగా ఈ పదవి నుంచి తొలగింపునకు గురైన రెండో జనరల్‌గా ఆయన నిలిచారు. గతంలో ఈ బాధ్యతలు నిర్వహించిన జోసెఫ్ మెక్‌గీని కూడా పదవి నుంచి అమెరికా అధికారులు బలవంతంగా తప్పించారు. ఇరాన్‌పై యుద్ధాన్ని ముగింపు దశకు తీసుకెళ్లామని ట్రంప్ గతంలో ప్రకటించారు. వచ్చే వారం జరిగే మధ్యంతర ఎన్నికల అనంతరం మరోసారి దాడులు చేపట్టే అవకాశాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. ఈ నేపథ్యంలో పశ్చిమాసియాలోని అమెరికా మిత్రదేశాలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించినట్టు సమాచారం.

ఉక్రెయిన్ రైల్వే ప్లాట్‌ఫామ్‌పై రష్యన్ డ్రోన్ దాడి

13 మంది మృతి

కీవ్: ఉక్రెయిన్‌లోని దిన్‌ప్రో రైల్వే స్టేషన్‌ను రష్యా డ్రోన్ టార్గెట్ చేసింది. ఆ దాడిలో 13 మంది మృతి చెందగా ఐదుగురు గాయపడ్డారు. దిన్‌ప్రో నుంచి జాపోరిజియా సిటీకి ప్యాసింజర్ రైలు బయలుదేరడానికి సిద్ధంగా ఉన్న సమయంలో ఈ దాడి జరిగింది. దిన్‌ప్రో రైల్వే స్టేషన్‌పై జెట్ పవర్ డ్రోన్ అటాక్ చేసినట్టు ఉక్రెయిన్ రైల్వే శాఖ చెప్పింది. జెట్ పవర్ యూఏవీతో రైల్వే స్టేషన్‌పై దాడి జరిగినట్లు టెలిగ్రాంలో ప్రకటన చేశారు. హెచ్చరిక జారీ చేసినా.. ప్లాట్‌ఫామ్‌పై ప్రయాణికులు ఉండడంతో మృతుల సంఖ్య అధికంగా ఉంది. దాడి జరిగిన సమయంలో స్టేషన్ రద్దీగా ఉంది. రెస్క్యూ బృందాలు, మెడికల్ టీమ్‌లు, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్లు ప్రస్తుతం సీన్‌లో ఉన్నారు. రైల్వే స్టేషన్‌లో పరిస్థితి తీవ్రంగా ఉన్నట్టు దిన్‌ప్రో మేయర్ బోరిస్ ఫిలటోవ్ తెలిపారు.

అర్మేనియా పార్లమెంటులో తన్నుకున్న ఎంపీలు

అర్మేనియా పార్లమెంట్ 'నేషనల్ అసెంబ్లీ'లో అనూహ్య ఘటన చోటుచేసుకుంది. అధికార 'సివిల్ కాంట్రాక్ట' పార్టీ, ప్రతిపక్ష 'స్ట్రాంగ్ అర్మేనియా' కూటమికి చెందిన ఎంపీల మధ్య మొదలైన వాగ్వాదం క్రమంగా తోపులాటగా మారి చివరకు పెద్ద ఎత్తున ఘర్షణకు దారితీసింది. చట్టసభ సభ్యులు ఒకరిపై ఒకరు పిడిగుద్దులు కురిపించుకున్నారు. కాళ్లతో తన్నుకున్నారు. ఈ దృశ్యాలన్నీ లైవ్‌లో ప్రసారం కావడం గమనార్హం. స్పీకర్ రూబెన్ రుబిన్ సైతం పార్లమెంట్‌లో ఏం జరుగుతోందో ప్రజలకు తెలియాలంటూ.. ప్రత్యక్ష ప్రసారాన్ని నిలిపివేయబోనని ప్రకటించడం గమనార్హం. అధికార 'సివిల్ కాంట్రాక్ట' ఎంపీ టారోన్ చఖోన్ పార్లమెంట్‌లో ప్రసంగిస్తూ.. ప్రతిపక్ష సభ్యులు, మాజీ అధ్యక్షుడు రాబర్ట్ కోచార్యన్ అనుచరులపై అవినీతి ఆరోపణలు చేశారు. ఈ క్రమంలోనే ప్రతిపక్ష నేత నరేక్ కరపెట్యాన్ వాగ్వాదానికి దిగడంతో ఈ ఘర్షణ మొదలైనట్టు సమాచారం. పార్లమెంట్ హాల్లో మొదలైన వివాదం.. ఆ తర్వాత కారిడార్లోకి కూడా విస్తరించినట్టు తెలుస్తోంది.

నాడు షేక్ హసీనా పారిపోతుండగా వీడియో...

నేడు నదిలో విగత జీవిగా

బంగ్లాదేశ్‌లో రెండేళ్ల క్రితం చెలరేగిన అల్లర్ల సమయంలో మాజీ ప్రధాని షేక్ హసీనా సొంత దేశాన్ని వీడి భారత్‌కు పారిపోయిన సంగతి తెలిసిందే. నాడు ఆమె పారిపోతున్న సమయంలో వీడియో తీసిన బంగ్లా వాయుసేన మాజీ అధికారి అనుమానాస్పద రీతిలో మృతి చెందారు. రెండు రోజుల క్రితం అదృశ్యమైన ఆయన నదిలో విగతజీవిగా కనిపించారు. బంగ్లా మాజీ ప్రధాని హసీనా 2024 ఆగస్టు 5న దేశం విడిచి ఓ మిలిటరీ ఎయిర్‌క్రాఫ్ట్‌లో వెళ్లిపోయారు. ఈ ఘటనకు సంబంధించి ఓ వీడియో బయటకు వచ్చింది. దీనిని వాయుసేన మాజీ అధికారి ఫ్లైట్ లెఫ్టినెంట్ తాసిఫ్ శౌరీ చిత్రీకరించి విడుదల చేశారని వార్తలు వచ్చాయి. స్నేహితులు తీసిన వీడియోను మాత్రమే ఆయన షేర్ చేశాడని ఆయన కుటుంబసభ్యులు చెబుతున్నారు. ఇదే కారణంతో ఆయన్ను బలవంతంగా విధుల నుంచి తప్పించడమే కాకుండా ఆ తర్వాత కూడా మానసికంగా వేధింపులకు గురిచేశారని ఆరోపించారు.

స్మిత్ మచ్చర్‌కు యూఏఈ అత్యున్నత పౌర పురస్కారం

'ఫైట్ ఎలా చేయాలో సెషన్ తీసుకోవాలి: కెప్టెన్ స్మిత్‌తో యూఏఈ అధ్యక్షుడి సరదా సంభాషణ ఫ్లై దుబాయ్ విమానం కెప్టెన్ స్మిత్ మచ్చర్ ప్రదర్శించిన సాహసానికి గుర్తింపుగా యూఏఈ ప్రభుత్వం ఆయన్ను అత్యున్నత పౌర పురస్కారమైన 'ఫస్ట్ క్లాస్ ఆర్డర్ ఆఫ్ జాయెద్-2' తో గౌరవించింది. ఈ పురస్కార ప్రదానోత్సవంలో యూఏఈ ప్రెసిడెంట్ షేక్ మొహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ కెప్టెన్ స్మిత్‌ను పలకరించి ఆయన గాయాలను పరిశీలించారు. "ఎప్పుడు కోలుకుంటావు?" అని ప్రశ్నించగా సుమారు రెండు నెలలు పట్టవచ్చని స్మిత్ సమాధానమిచ్చారు. దీనికి స్పందించిన జాయెద్ సరదాగా వ్యాఖ్యానిస్తూ... "నువ్వు ఎప్పుడు కోలుకుంటావో నాకు ముందే ఐడియా ఉండాలి. నువ్వు కోలుకున్నాక.. అసలు ఫైట్ ఎలా చేయాలనే దానిపై నీతో ఓ సెషన్ తీసుకోవాలనుకుంటున్నాను" అన్నారు. దీనికి స్మిత్ బదులిస్తూ.. "అదే నాకు అతిపెద్ద గౌరవం" అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జాయెద్ మాట్లాడుతూ ఆ విమానంలోని సిబ్బంది, ప్రయాణికులు తన కుటుంబంతో సమానమని, వారికి ఏ కష్టం వచ్చినా యూఏఈ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

ఇజ్రాయెల్ ఎన్నికల్లో 'అరబ' జోక్యం

- బెంజిమన్ నెతన్యాహు

జెరుసలెం: ఇజ్రాయెల్ సార్వత్రిక ఎన్నికల్లో విదేశీ జోక్యం జరిగిందని ప్రధాని బెంజిమన్ నెతన్యాహు ఆరోపించారు. ఖతార్ నుంచి అరబ్ ఓటర్లకు డబ్బులు అందినట్లు లికుడ్ పార్టీ భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇజ్రాయిలీ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ షిన్ బెట్ ఈ కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. షిన్‌బెట్‌కు అందిన సమాచారం ఆధారంగా విదేశీ జోక్యం కోణంలో దర్యాప్తు జరగనుంది. తాజాగా జరిగిన ఎన్నికల్లో నెతన్యాహుకు చెందిన లికుడ్ పార్టీకి 53 సీట్లు దక్కాయి. ఇక ప్రతిపక్ష యాషర్ పార్టీకి 48 సీట్లు దక్కాయి. ఇంకా అరబ్ స్థానాలకు చెందిన ఓట్ల లెక్కింపు జరుగుతోంది. ప్రస్తుతం ఎన్నికల్లో నెతన్యాహు పార్టీకి మెజారిటీ దక్కలేదు. తాజా సమాచారం ప్రకారం ఆ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే మెజారిటీ కోసం మరో 8 సీట్లు కావాల్సి ఉంది. అయితే అరబ్ ఓట్ల ఆధారంగా నెతన్యాహు భవితవ్యం తేలనున్నది. అరబ్ ఓట్ల అంశంలో రిగ్గింగ్ జరిగినట్లు ఆయన ఆరోపణలు చేశారు. అరబిక్ ఓటర్లను ఆకర్షించేందుకు ఖతార్ వాళ్లకు డబ్బులు పంపినట్లు లికుడ్ పార్టీ ఆరోపించింది. అరబ్ పార్టీలు ఎన్నికలను దోచినట్లు వస్తున్న ఆరోపణలను పోలీసులు ఖండించారు.దీనికి ఆధారాలు లేవన్నారు.

అంబులెన్స్‌లో పేలిన ఆక్సిజన్ సిలిండర్

- పది మంది దుర్మరణం

ఇస్లామాబాద్: ప్రభుత్వ ఆసుపత్రి వద్ద నిలిచి ఉన్న అంబులెన్స్‌లో ఆక్సిజన్ సిలిండర్ పేలింది. పాకిస్థాన్‌లోని సింధ్ ప్రావిన్స్‌లో జరిగిన ఈ ఘటనలో పది మంది మరణించారు. మరో నలుగురు గాయపడ్డారు. బుధవారం రాత్రి థార్‌పార్కర్ జిల్లాలోని డానో ధంధాల్ ప్రభుత్వ ఆసుపత్రి నుంచి మిథిలోని ప్రభుత్వ ఆసుపత్రికి ఒక నవజాత శిశువు, కొందరు రోగులను అంబులెన్స్‌లో తరలించారు. కాగా ఆ అంబులెన్స్‌లోని ఆక్సిజన్ సిలిండర్ పేలింది. దీంతో మంటలు చెలరేగాయి. ఒక నవజాత శిశువు, ముగ్గురు మహిళలు సహా ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు వ్యక్తులు, ఆసుపత్రి సిబ్బంది, అంబులెన్స్ సమీపంలో ఉన్న స్థానికులతో సహా పది మంది మరణించారు. నలుగురు వ్యక్తులు గాయపడ్డారు. సహాయక బృందాలు వెంటనే అక్కడికి చేరుకున్నాయి. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మరోవైపు పాకిస్థాన్ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ ఈ సంఘటన పట్ల విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ ఘటనపై దర్యాప్తు జరపాలని అధికారులను ఆదేశించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా భద్రతా చర్యలను పటిష్టం చేయాలని కోరారు.

హార్దిక్ కోసం 5 ఐపీఎల్ జట్లు

కెప్టెన్సీపై అశ్విన్ కీలక వ్యాఖ్యలు

భారత స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా ఐపీఎల్ భవిష్యత్తుపై ఆసక్తికర చర్చ కొనసాగుతోంది. పాండ్యా ముంబై ఇండియన్స్‌ను వీడి మరో ఫ్రాంచైజీకి వెళ్లే అవకాశాలున్నాయన్న వార్తల నేపథ్యంలో ఐదు జట్లు అతడిపై ఆసక్తి చూపుతున్నాయని భారత మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ వెల్లడించాడు. కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) హార్దిక్‌కు సరైన జట్టు కావచ్చని, అక్కడ అతడికి కెప్టెన్సీ చేసే అవకాశం కూడా దక్కవచ్చని అభిప్రాయపడ్డాడు.

'హార్దిక్ పాండ్యాను తీసుకునేందుకు చెన్నై సూపర్ కింగ్స్, కోల్‌కతా నైట్ రైడర్స్, రాజస్థాన్ రాయల్స్, గుజరాత్ టైటాన్స్, పంజాబ్ కింగ్స్ ఆసక్తి చూపుతున్నాయి. అయితే నా అభిప్రాయం ప్రకారం హార్దిక్‌కు కేకేఆర్ సరైన జట్టు కావచ్చు. ఆ జట్టుతో చేరితే నాయకత్వ బాధ్యత కూడా వచ్చే అవకాశముంది. హార్దిక్‌ను తీసుకునే క్రమంలో కేకేఆర్ హర్షిత్ రాణా లేదా రింకూ సింగ్ వంటి ఆటగాళ్లను ట్రేడ్‌లో భాగంగా ముంబైకి ఇచ్చే అవకాశం ఉంది. అయితే హార్దిక్ తదుపరి జట్టును ఎంచుకునేటప్పుడు కెప్టెన్సీ ఒక్కటే ప్రధాన పరత కాకపోవచ్చు' అని అశ్విన్ పేర్కొన్నాడు. 'హార్దిక్ గతంలో గుజరాత్ టైటాన్స్‌కు కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఆ జట్టు నుంచి ముంబై ఇండియన్స్‌కు మారాడు. ఇప్పుడు గుజరాత్ టైటాన్స్ మళ్లీ ట్రేడ్ చర్చల్లోకి వస్తే, రషీద్ ఖాన్‌ను హార్దిక్‌కు బదులుగా ఇచ్చే అవకాశం ఉంది. ముంబై ఇండియన్స్‌కు బౌలింగ్ విభాగాన్ని బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ నేపథ్యంలో హార్దిక్‌కు బదులుగా రషీద్ ఖాన్‌ను తీసుకోవడం ముంబై జట్టుకు మంచి ఆప్షన్' అని అశ్విన్ అభిప్రాయపడ్డాడు.

ముంబై ఇండియన్స్ కీలక నిర్ణయం..

ముగ్గురు కోచ్‌లకు వీడ్కోలు

ఐపీఎల్ 2027 సీజన్‌కు ముందు ముంబై ఇండియన్స్ తమ కోచింగ్ సిబ్బందిలో పూర్తిస్థాయిలో మార్పులకు శ్రీకారం చుట్టింది. హెడ్ కోచ్ పదవి నుంచి మహేల జయవర్ధనే వైదొలగడంతో .. కీరన్ పొలార్డ్‌తో ఆ స్థానాన్ని భర్తీ చేసింది. వెస్టిండీస్ మాజీ ఆల్‌రౌండర్ అయిన పొలార్డ్ బాధ్యతలు చేపట్టనున్న నేపథ్యంలో ముంబై జట్టు మరో సంచలన నిర్ణయం తీసుకుంది. తమ జట్టు బౌలింగ్ కోచ్‌లు లసిత్ మలింగ, పారస్ మంబ్రేతో ముంబై తెగదెంపులు చేసుకుంది. వీరిద్దరితో పాటు ఫీల్డింగ్ కోచ్ కార్ల్ హాప్కిన్సన్‌ను కూడా తొలగించింది. ఈ విషయాన్ని ముంబై ఇండియన్స్ ఎక్స్ వేదికగా గురువారం అధికారికంగా ప్రకటించింది.

'లసిత్ మలింగ ముంబై ఇండియన్స్ కుటుంబంలో ఎప్పటికీ అంతర్భాగమే. ఈ ఫ్రాంచైజీ చరిత్రలో తనకంటూ కొన్ని పేజీలు లిఖించుకున్నాడు. ముంబై బౌలింగ్ విభాగానికి నాయకత్వం వహిస్తూ నాలుగు ఐపీఎల్ టైటిల్స్ అందించిన ఘనత మలింగదే. ఆ తర్వాత ఒక మెంటార్‌గా, కోచ్‌గా తన సేవలను అందించి జట్టును విజయవంతంగా నడిపించాడు. ముంబై ఇండియన్స్‌తో అతడి జర్నీ ఒక మధురమైనది. ఈ రోజు అతడు బౌలింగ్ కోచ్‌గా తన బాధ్యతల నుంచి తప్పుకొన్నాడు' అని ముంబై ఒక ప్రకటనలో పేర్కొంది.

మలింగ రెండేళ్ల క్రితం ముంబై బౌలింగ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టాడు. 2024 నుంచి 2026 వరకు వరుసగా మూడు సీజన్ల పాటు సేవలను అందించాడు. అతడితో మరో బౌలింగ్ కోచ్‌గా వ్యవహరించిన భారత మాజీ పేసర్ అయిన మంబ్రేకు కూడా ముంబై జట్టుతో ప్రత్యేక అనుబంధం ఉంది. 2011 నుంచి 2017 వరకు ముంబై బౌలింగ్ కోచ్‌గా పనిచేసి.. మళ్లీ 2024 నుంచి 2026 వరకు ముంబై ఫ్రాంచైజీలో భాగమయ్యాడు. ఇంగ్లండ్ మాజీ ఫీల్డింగ్ కోచ్ హాప్కిన్సన్ 2025 సీజన్‌కు ముందే ఎంఐ జట్టులో చేరి తాజాగా తప్పుకున్నాడు.

డబ్ల్యూబీబీఎల్: బ్రిస్బేన్ హీట్ జట్టులో భారత క్రికెటర్‌కు చోటు!

ఆస్ట్రేలియా వేదికగా జరుగుతున్న ప్రతిష్ఠాత్మక మహిళల బిగ్‌బాష్ లీగ్ టోర్నమెంట్‌లో భారత మహిళా క్రికెటర్ యస్తికా భాటియా చేరనుంది. బ్రిస్బేన్ హీట్ జట్టు స్టార్ ఆల్ రౌండర్, సౌతాఫ్రికాకు చెందిన జెస్ జోనాసెన్ తుంటి గాయం కారణంగా ఈ సీజన్‌కు పూర్తిగా దూరమైంది. వైద్యుల సూచన మేరకు జోనాసెన్ టోర్నీ నుంచి తప్పుకోవడంతో ఆమె స్థానంలో యస్తికా భాటియాను బ్రిస్బేన్ హీట్ ఫ్రాంచైజీ తమ జట్టులోకి ఎంపిక చేసింది. వికెట్ కీపర్, బ్యాటర్ అయిన యస్తికా భాటియా గతంలో మెల్‌బోర్న్ స్టార్స్ జట్టు తరఫున డబ్ల్యూబీబీఎల్‌లో ప్రాతినిధ్యం వహించింది. అయితే బ్రిస్బేన్ హీట్ జట్టు తరఫున ఆమె బరిలోకి దిగడం ఇదే మొదటిసారి కావడం విశేషం. అంతే కాకుండా ఈ సీజన్‌లో డబ్ల్యూబీబీఎల్‌లో ఆడుతున్న ఏకైక భారతీయ క్రీడాకారిణిగా యస్తికా నిలవడం గమనార్హం. ఆమె జట్టు రెండో మ్యాచ్ నుంచి స్క్వాడ్‌తో కలవనుంది. సిడ్నీ థండర్‌తో జరిగే మ్యాచ్‌లో ఆమె అందుబాటులోకి వచ్చే అవకాశమున్నట్లు సమాచారం.

భాటియా రాకపై బ్రిస్బేన్ హీట్ హెడ్ కోచ్ మార్క్ సొరెల్ హర్షం వ్యక్తం చేశారు. టోర్నీ ప్రారంభానికి ముందు అనుభవజ్ఞురాలైన అంతర్జాతీయ క్రీడాకారిణి జట్టులోకి తీసుకోవడం తమకు సానుకూలాంశమని పేర్కొన్నారు. జోనాసెన్ లేని లోటును యస్తికా భర్తీ చేయగలదని, ఆమెకు ఆస్ట్రేలియా పిచ్‌లపై మంచి అనుభవం ఉందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. టీమిండియా మహిళల టీ20 జట్టు తరఫున ఇప్పటివరకు 26 మ్యాచ్‌లు ఆడిన యస్తికా భాటియా 374 పరుగులు సాధించింది.

మోలినో జిగేల్

- రూ.1.10 కోట్లు పలికిన ఆసీస్ ఆల్‌రౌండర్
- యూపీ వారియర్స్ సొంతం...

డబ్ల్యూపీఎల్ మినీ వేలం

కోచి: మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) మినీ వేలం ముగిసింది. 27 ఖాళీల కోసం 150 మంది పోటీపడిన ఈ వేలంలో 25 స్థానాలు భర్తీ అయ్యాయి. దీనికిగాను ఐదు ఫ్రాంచైజీలు కలిపి రూ.6.25 కోట్లు వెచ్చించాయి. ఆస్ట్రేలియా కెప్టెన్ సోఫీ మోలినో వేలంలో అత్యధిక ధర పలికింది. 28 ఏళ్ల ఈ ఆల్‌రౌండర్ కోసం యూపీ వారియర్స్, ఆర్సీబీ నువ్వా... నేనా అనేలా పోటీపడ్డాయి. చివరకు యూపీ వారియర్స్ రూ.1.10 కోట్లకు సోఫీని దక్కించుకుంది. ఆ తర్వాత భారత్‌కు చెందిన హార్డ్ హిట్టర్ కిరణ్ నవ్‌గిరే (ఢిల్లీ–రూ.75లక్షలు)కు అత్యధిక మొత్తం లభించింది. యువ కీపర్, బ్యాటర్ కమిలిని (రూ.40 లక్షలు)ని గుజరాత్ జెయింట్స్, ఆస్ట్రేలియాకు చెందిన జెస్ జొనాసెన్ (రూ.40 లక్షలు)ను ఆర్సీబీ, స్నేహ్ రాణా (రూ.30లక్షలు)ను యూపీ వారియర్స్, ఐర్లాండ్ ఆల్‌రౌండర్ పెండెర్‌గాస్ట్ (రూ.30 లక్షలు)ను గుజరాత్, సుష్మా వర్మ (రూ.30లక్షలు)ను యూపీ వారియర్స్, ఆసీస్ ఆల్‌రౌండర్ గ్రేస్ హ్యారిస్ (రూ.30లక్షలు)ను యూపీ వారియర్స్, చోళే ట్రయాన్ (రూ.30లక్షలు)ను ఆర్సీబీ, తేజల్ హసబ్నిస్ (రూ.30లక్షలు)ను ఆర్సీబీ, ఆశా శోభన (రూ.30లక్షలు)ను యూపీ వారియర్స్, శ్వేత సెహ్రావత్ (రూ.20లక్షలు)ను ముంబై ఇండియన్స్ సొంతం చేసుకున్నాయి.

కాజల్, నీలమ్‌కు రజతాలు

ప్రపంచ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్

అస్తానా (కజకిస్థాన్): ప్రపంచ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణ పోరుకు చేరి సంచలనం సృష్టించిన భారత యువ రెజ్లర్లు కాజల్ దోచక్, నీలమ్ సిరోహి రజత పతకాలతో సరిపెట్టుకున్నారు. మహిళల 76 కిలోల విభాగం ఫైనల్ బౌట్‌లో కాజల్ 6–8తో అనస్టేసియా అల్పెయేవా (ఉక్రెయిన్) చేతిలో ఓడగా.. 50 కిలోల కేటగిరి తుది పోరులో జపాన్ దిగ్గజ రెజ్లర్ యుయి సుసాకి చేతిలో నీలమ్ ఓటమిపాలైంది. టోక్యో ఒలింపిక్స్ ఛాంపియన్ అయిన సుసాకి ఒక్క పాయింట్ కూడా కోల్పోకుండా ఫైనల్ బౌట్ నెగ్గడం విశేషం.

గిల్ నుదుటిపై కొత్త పరికరం

'టెంపుల'పై క్రీడా ప్రముఖుల ఆసక్తి

టీమిండియా వన్డే జట్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ కొత్త సాంకేతిక పరికరంతో అందరి దృష్టినీ ఆకర్షించాడు. నవంబరు 4 నుంచి ప్రారంభం కానున్న వన్డే సిరీస్‌కు సన్నాహకంగా ఆక్లాండ్‌లో జరిగిన ప్రాక్టీస్ సెషన్‌లో గిల్ ఏఐ ఆధారిత ఫిట్‌నెస్ ట్రాకింగ్ పరికరం 'టెంపుల' ధరించి కనిపించాడు. ప్రముఖ ఫుడ్ డెలివరీ సంస్థ జొమాటో సహ వ్యవస్థాపకుడు దీపిందర్ గోయల్ రూపొందిస్తున్న ఈ పరికరం ప్రస్తుతం మార్కెట్లోకి ఇంకా విడుదల కాలేదు. గిల్ నుదుటిపై, కళ్లకు కొద్దిగా పైన ఉన్న ఈ పరికరం పేరు 'టెంపుల'. సాధారణంగా చేతికి ధరించే స్మార్ట్ వాచ్‌లు, ఫిట్‌నెస్ బ్యాండ్లు... గుండె స్పందన, శారీరక శ్రమ వంటి అంశాలను నమోదు చేస్తాయి. అయితే టెంపుల్ పరికరం మెదడుకు రక్తప్రసరణ, నాడీ వ్యవస్థ స్పందనలు, మానసిక ఒత్తిడి స్థాయి వంటి అంశాలను పర్యవేక్షిస్తుంది. అథ్లెట్లు తీవ్ర శారీరక శ్రమకు గురైనప్పుడు వారి శరీరం, నాడీ వ్యవస్థ ఎలా స్పందిస్తున్నాయో తెలుసుకోవడంలో ఇది ఉపయోగపడుతుంది. జొమాటో సహ వ్యవస్థాపకుడు దీపిందర్ గోయల్ స్థాపించిన టెంపుల్ సంస్థ ఈ పరికరాన్ని అభివృద్ధి చేస్తోంది. గతంలో భారత బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు కూడా ఈ పరికరాన్ని ధరించి కనిపించింది. ప్రస్తుతం టెంపుల్ పరికరం సాధారణ వినియోగదారులకు అందుబాటులోకి రాలేదు. దీని ధర, అధికారిక విడుదల తేదీ, పూర్తిస్థాయి సాంకేతిక వివరాలపై స్పష్టత లేదు. కాగా, తమ పరికరానికి ప్రీ-బుకింగ్ ఆర్డర్లు చాలా ఎక్కువగా వస్తున్నాయని తాజాగా గోయల్ తెలిపారు.

భారత జట్టులో హుసాముద్దీన్

న్యూఢిల్లీ: ఫిన్లాండ్‌లో జరిగే తామెర్ అంతర్జాతీయ బాక్సింగ్ టోర్నమెంట్‌లో పాల్గొనే భారత జట్టును ప్రకటించారు. 14 మంది సభ్యుల జట్టులో తెలంగాణ బాక్సర్ మహ్మద్ హుసాముద్దీన్‌కు చోటు దక్కింది. పురుషుల జట్టు: హుసాముద్దీన్ (60కి), పవన్ బర్త్వల్ (55కి), వివేక్ మీనా (65కి), హితేశ్ (70కి), అక్షయ్ (80కి), బోబిన్ చౌహాన్ (90కి), చేతన్ (90+కి). మహిళల జట్టు: తను (51కి), ఆర్తీ ధరియాల్ (54కి), జాస్మిన్ (57కి), దిశా విజయ్ (60కి), అంకుషిత బోరో (65కి), అరుంధతి చౌధరి (70కి), ఇప్రోజ్ ఖాన్ (75కి).

నెట్‌ఫ్లిక్స్‌లో మెగాస్టార్ టాక్ షో

మెగాస్టార్ చిరంజీవి మరో కొత్త ప్రయాణానికి సిద్ధమయ్యారు. దశాబ్దాలుగా వెండితెరపై తన నటన, డ్యాన్సులు, యాక్షన్‌తో ప్రేక్షకులను అలరిస్తున్న ఆయన ఇప్పుడు ఓటీటీ వేదికపై టాక్ షోతో సందడి చేయనున్నారు. చిరంజీవి ప్రధాన ఆకర్షణగా తెరకెక్కుతున్న ఈ కార్యక్రమానికి 'మెగావర్స్' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్ ఈ షోను అధికారికంగా ప్రకటిస్తూ ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేసింది. "మాస్‌కి గ్రామర్.. స్టైల్‌కి డెఫినిషన్.. మెగాస్టార్ ఈజ్ హియర్!" అంటూ నెట్‌ఫ్లిక్స్ ఇండియా సౌత్ తన సామాజిక మాధ్యమ ఖాతాలో ఈ కార్యక్రమాన్ని ప్రకటించింది. దీంతో చిరంజీవి అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. సినిమాలతో పాటు టాక్ షో ద్వారా ఆయన ప్రేక్షకులతో ఎలా ముచ్చటిస్తారోనని అభిమానులు ఎదురుచూస్తున్నారు.

చిరంజీవి గతంలో 'మీలో ఎవరు కోటీశ్వరుడు' కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. తనదైన మాటతీరు, ఆత్మీయమైన పలకరింపులతో బుల్లితెర ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఇప్పుడు మరోసారి ప్రేక్షకులకు దగ్గరయ్యేందుకు ఓటీటీ వేదికను ఎంచుకున్నారు. 'మెగావర్స్' కార్యక్రమం షూటింగ్ ఇప్పటికే ప్రారంభమైనట్లు తెలుస్తుంది. తొలి ఎపిసోడ్‌లో హాస్యనటుడు బ్రహ్మానందంతో పాటు సునీల్, సత్య పాల్గొన్నట్లు సమాచారం. చిరంజీవి, బ్రహ్మానందం కలిసి వెండితెరపై ఎన్నో సందర్భాల్లో ప్రేక్షకులను నవ్వించారు. ఇప్పుడు ఈ ఇద్దరూ టాక్ షో వేదికపై కలిస్తే ఎలాంటి సరదా సంభాషణలు సాగుతాయన్న ఆసక్తి నెలకొంది. బ్రహ్మానందంతో చిరంజీవికి ఉన్న అనుబంధం, వారిద్దరి మధ్య ఉండే హాస్యభరిత సంభాషణలు ఈ ఎపిసోడ్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలవవచ్చని అభిమానులు భావిస్తున్నారు. సునీల్, సత్యల రాకతో వినోదం మరింత పెరిగే అవకాశం ఉంది.

'రామాయణ' చూసి ఆశ్చర్యపోయా

'లార్డ్ ఆఫ్ ది రింగ్స్'తో పోల్చిన హాలీవుడ్ విమర్శకుడు

భారతీయ ఇతిహాసం ఆధారంగా తెరకెక్కుతున్న భారీచిత్రం 'రామాయణ: రైజ్ ఆఫ్ ఎ లెజెండ్'. ఈ సినిమా ప్రపంచ ప్రీమియర్ లాస్ ఏంజెలెస్ లోని 'అకాడమీ మ్యూజియం ఆఫ్ మోషన్ పిక్చర్స్'లో జరిగింది. దర్శకుడు నితేశ్ తివారీ, చిత్ర బృందంతోపాటు పలువురు అంతర్జాతీయ సినీ విమర్శకులు ఈ ప్రత్యేక ప్రదర్శనకు హాజరయ్యారు. సినిమా ఇంగ్లిష్ వెర్షన్‌ను వీక్షించిన ఓ విమర్శకుడు చేసిన పోస్ట్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. 2001లో విడుదలైన 'ది లార్డ్ ఆఫ్ ది రింగ్స్' సినిమా చూసినప్పుడు కలిగిన అద్భుతమైన అనుభూతి, ఇప్పుడు 'రామాయణ' చిత్రాన్ని చూసినప్పుడు మరోసారి కలిగిందని ఆ అంతర్జాతీయ విమర్శకుడు పేర్కొన్నారు. ముఖ్యంగా భగవాన్ శ్రీరాముడి పాత్రను తెరపై ఆవిష్కరించిన తీరును ఆయన ప్రశంసించారు. సినిమా చివర్లో తెర నల్లగా మారినప్పుడు తాను ఆశ్చర్యంతో గట్టిగా అరిచానని ఆయన పేర్కొన్నారు. తన పూర్తి సమీక్షను ఆదివారం ప్రచురిస్తానని, అప్పటికి సమీక్షలపై ఉన్న ఆంక్షలు తొలగుతాయని తెలిపారు.

దబ్బింగ్ కోసం ఏఐ వాడలేదు: దర్శకుడు నితేశ్ తివారీ

'రామాయణ' చిత్ర డబ్బింగ్ వ్యవహారంపై సాగుతున్న ప్రచారానికి దర్శకుడు నితేశ్ తివారీ స్వస్తి పలికారు. డబ్బింగ్ ప్రక్రియ కోసం కృత్రిమ మేధస్సు (ఏఐ) ఉపయోగించినట్టు వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులు తమ స్వభాషలో సులభంగా వీక్షించేందుకు ఏఐ సాంకేతికత దోహదపడుతుందన్నారు. అయితే పాత్రలకు డబ్బింగ్ వాయిస్‌లను మాత్రం నైపుణ్యమున్న అసలైన డబ్బింగ్ ఆర్టిస్టులే అందించారన్నారు. కేవలం పాత్రల పెదవుల కదలికలు సంభాషణలతో సరిగ్గా సరిపోయేలా (మ్యాచింగ్) చేసేందుకు మాత్రమే 'బ్రహ్మ ఏఐ' సాంకేతికతను వినియోగించామని ఆయన వివరించారు.

శ్రీనిధికి త్రివిక్రమ్ పాదాభివందనం!

విక్టరీ వెంకటేష్ కథా నాయకుడిగా, శ్రీనిధి శెట్టి కథా నాయికగా నటించిన చిత్రం 'ఆదర్శ కుటుంబం'. మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వం వహించారు. ఇటీవల నిర్వహించిన ప్రీ రిలీజ్ వేడుకలో ఓ ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. పింక్ రంగు చీరలో సంప్రదాయబద్ధంగా వచ్చిన శ్రీనిధి వేదిక వద్దకు వచ్చిన పెద్దలకు నమస్కరిస్తూ ముందుకు సాగారు. ఈ క్రమంలో దర్శకుడు త్రివిక్రమ్‌కు పాదాభివందనం చేసేందుకు ప్రయత్నించినట్టు తెలుస్తోంది. వెంటనే స్పందించిన త్రివిక్రమ్ కూడా శ్రీనిధి పాదాలకు నమస్కరించేందుకు ప్రయత్నించడంతో అక్కడున్న వారు ఆశ్చర్యపోయారు.

ఈ అనూహ్య పరిణామంపై వ్యాఖ్యాత సుమ కనకాల సరదాగా స్పందించడంతో కార్యక్రమంలో నవ్వులు పూయగా కేరింతలు వినిపించాయి. ఈ ఘటన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో అభిమానులు కూడా చర్చించుకుంటున్నారు.

నక్సలైట్ నాయకుడిగా ఆర్.నారాయణమూర్తి

యూట్యూబ్‌లో దూసుకుపోతున్న 'హుషారు 2' టీజర్

యత్ ఫుల్ ఎంటర్‌టైనర్ 'హుషారు-2' సినిమా టీజర్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. ఇది సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతూ యూట్యూబ్‌లో దూసుకుపోతోంది. 'బాయ్స్ ఆర్ బ్యాక్' అనే క్యాప్షన్‌తో మొదలయ్యే ఈ టీజర్‌లో... రాహుల్ రామకృష్ణ తన గ్యాంగ్‌తో కలిసి ఒక క్రేజీ ఐడియాను నిజం చేసుకోవడం కోసం 'చిత్రగుంజ' ప్రాంతానికి వెళ్లడం చూపించారు. అడవి నేపథ్యంలో సాగే ఈ ప్రయాణంలో విలన్ల నుంచి తప్పించుకునే క్రమంలో కథ ఎన్నో ఆసక్తికర మలుపులు తిరుగుతుంది. అందరికంటే ప్రధాన ఆకర్షణ, హైలైట్ పీపుల్స్ స్టార్ ఆర్.నారాయణమూర్తి ఎంట్రీ. సాధారణంగా కమర్షియల్ చిత్రాలకు, ప్రత్యేక పాత్రలకు దూరంగా ఉండే ఆయన.. ఈ యూత్‌ఫుల్ సినిమాలో సాయుధ నక్సలైట్ నాయకుడిగా కనిపించి అందరినీ విపరీతంగా ఆశ్చర్యపరిచారు. టీజర్ చివరిలో ఆయన చెప్పే "తమ్ముళ్లూ వేట మొదలెడదామా!" అనే పవర్‌ఫుల్ డైలాగ్ సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది. సీక్వెల్‌లో 'టేకిలా' బిజినెస్, అడవి నేపథ్యంలో సాగే యాక్షన్, కామెడీ ఎపిసోడ్స్ హైలైట్‌గా నిలవనున్నాయి. రాహుల్ రామకృష్ణ తనదైన శైలి సెటైర్లు, కామెడీ టైమింగ్‌తో టీజర్‌ను మరింత నవ్వులు పూయించేలా మార్చారు.

తమిళ బిగ్‌బాస్ హోస్ట్‌గా రమ్యకృష్ణ

గతంలో తెలుగు బిగ్‌బాస్‌లో హోస్ట్‌గా వ్యవహరించిన రమ్యకృష్ణ ఇప్పుడు తమిళ బిగ్‌బాస్ సీజన్-10 వ్యాఖ్యాత అయ్యారు. గత మూడు సీజన్లుగా హోస్ట్‌గా వ్యవహరిస్తున్న నటుడు విజయ్ సేతుపతి గొంతు సంబంధిత సమస్య వీకెండ్ ఎపిసోడ్‌లకు దూరంగా ఉన్నట్టు సమాచారం. దీంతో ఆయన స్థానంలో రమ్యకృష్ణ హోస్టింగ్ బాధ్యతలు చేపట్టారు. తన గంభీరమైన స్వరం, ప్రత్యేకమైన మాటతీరుతో ఆమె బిగ్‌బాస్ వేదికపై కనిపించడం ప్రేక్షకుల్లో ఆసక్తి పెంచింది. ఇంటి సభ్యులతో మాట్లాడే విధానం, వారి ఆటతీరుపై స్పందించిన తీరు షోకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అయితే రమ్యకృష్ణ కేవలం వీకెండ్ ఎపిసోడ్‌లకే పరిమితం అవుతారా? లేక మరికొన్ని వారాలు హోస్ట్‌గా కొనసాగుతారా? అన్నది ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. దీనిపై కార్యక్రమ నిర్వాహకుల నుంచి అధికారిక స్పష్టత రావాల్సి ఉంది. కాగా ఆమె ఒక్క ఎపిసోడ్‌కు సుమారు రూ. 15 లక్షలు తీసుకుంటున్నట్టు మీడియాలో ప్రచారం జరుగుతోంది.

హనుమంతుడే స్నేహితుడైతే...

ఎలాంటి అంచనాలు లేకుండా ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చి సరికొత్త రికార్డులు సృష్టించిన హిందీ చిత్రం'హనుమాన్ అంశ్'. ఈవిజయం అందించిన ఉత్సాహంతో ప్రముఖ బాలీవుడ్ నిర్మాణ సంస్థ 'మహవీర్ జైన్ ఫిల్మ్స్' మరో భక్తిరస చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఈసందర్భంగా ఇన్‌స్టాగ్రామ్‌లో చిత్రపోస్టర్‌ను విడుదల చేశారు. 'మేరా యార్ భజరంగీ' అనే ఆసక్తికరమైన టైటిల్‌తో రాబోతున్న ఈ సినిమాలో ప్రముఖ నటుడు రవికిషన్ ప్రధాన పాత్రలో కనిపించనున్నారు. అమిత్ ఆర్యన్ దర్శకత్వం వహిస్తున్నారు. పౌరాణిక చిత్రాల తరహాలో కాకుండా ఒక సామాన్యుడికి,దేవుడికి మధ్య ఉన్న స్నేహం నేపథ్యంలో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఒక వ్యక్తి స్వచ్ఛమైన స్నేహం కోసం ఎదురుచూస్తున్న తరుణంలో సాక్షాత్తు హనుమంతుడే అతనికి స్నేహి తుడైతే ఎలా ఉంటుందనే విభిన్నమైన కథాంశంతో ఈ సినిమాను తీర్చిదిద్దు తున్నట్లు చిత్ర యూనిట్ వెల్లడించింది. వచ్చే ఏడాది దీపావళి కానుకగా థియేటర్లలో విడుదల కానుంది.